12-08Pg1exHMNWJQE Final ONG_12-08Pg1exHMNWJQE Final.qxd 8/12/2025 12:29 AM Page 1

ఆదివారం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
ఒంగోలు
epaper.vaartha.com WWW.VAARTHA.COM
fb.com/vaartha Digital
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
12-8-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 192 పేజీలు: 12 వెల: 6.50

ప్రధాని ఎస్పీజిలో మహిళా అధికారి 9లో

కొత్త ఐటి బిల్లుకు లోక్‌సభ ఆమోదం

# వాట్సప్ ద్వారా 700 ప్రభుత్వ సేవలు

## 15 నుంచి అందుబాటులోకి..

### నియోజకవర్గాల సమస్యలపై శాస్త్రీయ విశ్లేషణ జరగాలి

### ఎరువుల వినియోగం తగ్గేలా టెక్నాలజీని వినియోగించాలి

### ఆర్టీజిఎస్‌పై సమీక్షలో సిఎం చంద్రబాబు



సోమవారం సచివాలయంలో ఆర్టీజిఎస్‌పై సమీక్ష నిర్వహిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ.ఆగస్టు 11,ప్రభాతవార్తప్రతినిధి:** మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఈ నెల 15వ తేదీ నుంచి 700 రకాల ప్రభుత్వ సేవలను పౌరులకు అందించనున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. సోమవారం సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజిఎస్) కేంద్రాన్ని సిఎం నారా చంద్రబాబు నాయుడు సందర్శించి, సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ వాట్సాప్ గవర్నెన్స్‌లో సేవలు పొందడంలో పౌరులకు ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా సంబంధిత శాఖలన్నీ చూసుకునేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలకు ప్రజలు వెళ్లాల్సిన అవసరం లేకుండా పౌరులు వాట్సాప్ ద్వారానే సేవలు పొందవచ్చని దీనిపై పౌరులకు మరింత అవగాహన కల్పించాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ వినియోగించుకునే వారి శాతం మరింత పెరగాలన్నారు. ఈ సందర్భంగా ఆర్టీజిఎస్‌లోని అవేర్ విభాగం రూపొందించిన అవేర్ 2.0 వెర్షన్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. రాష్ట్రంలో వర్షపాతాన్ని ముందుగానే ఈ విధానంద్వారా అంచనా వేయొచ్చు అన్నారు. నదుల్లోకి పరివాహక ప్రాంతాల నుంచి ఏ సమయంలో ఎంత మాత్రం వర్షపు నీరు వస్తుంది, కురిసిన >>2



సోమవారం సచివాలయంలో సినిమా నిర్మాతలతో సమావేశమైన మంత్రి కందుల దుర్గేష్

# త్వరలో కొత్త ఫిల్మ్ పాలసీ

### ఈ యేడాది నంది అవార్డులు ఇస్తాం

### నిర్మాతలతో భేటీలో మంత్రి దుర్గేష్ వెల్లడి

### వచ్చే నెల సిఎంతో సమావేశం

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, త్వరలోనే సమగ్రమైన నూతన ఫిల్మ్ పాలసీని తెస్తామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. సోమవారం వెలగపూడి సెక్రటేరియట్‌లోని రెండవ బ్లాక్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఈ మేరకు మంత్రి కందుల దుర్గేష్‌తో సినీ నిర్మాతలు భేటీ అయ్యారు. సినిమా పరిశ్రమకు సంబంధించిన సమస్యలతో రూపొందించిన డాక్యుమెంట్‌ని నిర్మాతలు మంత్రి కందుల దుర్గేష్‌కు అందించారు. సినిమా పరిశ్రమ సమస్యలు, 24 విభాగాల అభివృద్ధిపై సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌లతో సమావేశం ఏర్పాటు చేయాల్సిందిగా మంత్రి దుర్గేష్‌ను నిర్మాతలు అభ్యర్థించారు. ఈ సందర్భంగా సినిమా షూటింగ్‌లు, కొత్త సినిమా విడుదల, నూతన ఫిల్మ్ పాలసీ తదితర అంశాలపై చర్చించారు. అనంతరం సెప్టెంబర్ మొదటి లేదా రెండోవారంలో సిఎం, డిప్యూటీ సిఎంలతో సమావేశం ఏర్పాటు చేయిస్తానని హామీఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తర >>2



### ఢిల్లీలో విపక్ష ఎంపీల భారీ ర్యాలీ

# రాహుల్ అరెస్టు

### అఖిలేష్, ప్రియాంక సహా పలువురు నేతలను అదుపులోకి తీసుకొన్న పోలీసులు

### ఇసి అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నదని రాహుల్ ఆరోపణ

### పార్లమెంటు వద్ద తీవ్ర ఉద్రిక్తత

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** బీహార్‌లోప్రత్యేక ఓటర్ల సమగ్ర సవరణను వ్యతిరేకిస్తూ దేశ రాజధాని ఢిల్లీలో విపక్ష ఎంపిలు చేపట్టిన పార్లమెంట్ టు ఇసి ర్యాలీ ఉద్రిక్తంగా మారింది. ఈ ర్యాలీకి అనుమతి లేదంటూ పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీనితోప్రతిపక్ష ఎంపిలు బారికేడ్లు ఎక్కి నిరసన వ్యక్తంచేసారు. రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ సహా విపక్ష ఎంపీలందరినీ ఢిల్లీపోలీసులు అదుపులోకి తీసుకుని అక్కడినుంచి తరలించారు. బీహార్‌లో ఓట్ల సవరణకు నిరసనగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ నాయకత్వంలో ఇండియా కూటమి ఎంపిలు ఈర్యాలీచేపట్టారు. పార్లమెంట్ నుంచి కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయానికి బయలుదేరారు. గత లోక్‌సభ ఎన్నికల్లో ఓట్ల చోరీజరిగిందంటూ ఎంపిలు నినాదాలు చేసారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ,ఎన్సీపీ అధినేత శరద్ పవార్, సమాజ్‌వాదీ ఎంపి అఖిలేష్‌యాదవ్ సహా >>2

# మెగా డిఎస్సీ ఫలితాలు విడుదల

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మెగా డిఎస్సీ ఫలితాలు సోమవారం రాత్రి విడుదలయ్యాయి.ఈ ఫలికాలను అధికారిక మెగా డిఎస్సీ కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి ఒక ప్రకటన విడుదల చేసారు.అభ్యర్థులు తమ వ్యక్తిగత లాగిన్‌లోకి వెళ్లి స్కోరు కార్డు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.అభ్యర్థులు తొలుత క్యాండిడేట్ లాగిన్‌లోకి వెళ్లాలి. అక్కడ తమ హాల్ టికెట్ నంబర్,పాస్‌వర్డ్ ఎంటర్ చేస్తే సర్వీసెస్ అని వస్తుంది. అక్కడ ఎపి డిఎస్సీ ఫలితాలను ఎంపిక చేసుకోవాలి. స్కోరు కార్డు అందుబాటులోకి వస్తుంది. అందులో అభ్యర్థులు రాసిన పేపర్లు.సాధించిన మార్కులు,టెట్ మార్కులను పేర్కొంటూ క్వాలిఫైడ్/నాన్ క్వాలిఫైడ్ అనే వివరాలు ఉంటాయి.అభ్యర్థుల నుంచి వచ్చిన అభ్యంతరాలను లోతుగా పరిశీలించి సవరించిన తుది కీ ఆధారంగా నార్మలైజేషన్ ప్రక్రియ ద్వారా డిఎస్సీ తుది ఫలితాలను విడుదల చేసినట్లు డిఎస్సీ కన్వీనర్ కృష్ణారెడ్డి తెలిపారు.అభ్యర్థులు పాఠశాల విద్యాశాఖ అధికారిక వెబ్‌సైట్‌లో హాల్ టిక్కెట్ నంబరు ఎంటర్ చేయడం ద్వారా తమకు తామే టెట్ వివరాలు సరిచేసుకోవడానికి అవకాశం ఇచ్చామన్నారు.ఈ అవకాశం రెండు రోజులు అంటే ఆగస్టు 13 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని వివరించారు. >>2

# జిల్లాలు 32కు పెంపు!



### అమరావతి పేరుతో కొత్త జిల్లా

### కొన్ని జిల్లాల పరిధులు మారే అవకాశం

### అద్దంకి, కందుకూరు మళ్లీ ప్రకాశంలోకి?

### ప్రజలనుంచి సూచనలకు ఆహ్వానం

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజావసరాలకు అనుగుణంగా జిల్లాల సరిహద్దుల మార్పుకు సంబంధించి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. కొన్ని జిల్లాల సరిహద్దులు, పేర్లు, మండలాల మార్పులపై మంత్రివర్గ ఉప సంఘం కసరత్తు చేస్తుండగా, అవి స్వరూపం మార్చుకోనున్నాయి జిల్లాల సంఖ్య 26 నుంచి 32కి పెరిగే అవకాశం ఉంది.. కృష్ణా జిల్లా నుంచి పెనమలూరు.. గన్నవరం నియోజకవర్గాలను ఎన్టీఆర్ జిల్లాలోకి మార్చే ఆలోచనలో ప్రభుత్వం ఉంది.. అద్దంకి, కందుకూరు నియోజకవర్గాలు మళ్లీ ప్రకాశం జిల్లాలోకి మారనున్నట్లు సమాచారం. కొత్తగా మార్కాపురం జిల్లా ఏర్పాటుకు అవకాశం ఉండగా, అమరావతి, గూడూరు, ఆదోని, పలాస, మదనపల్లి జిల్లాలు వచ్చే అవకాశం ఉందంటున్నారు. జిల్లా కేంద్రాల దూరం తగ్గించడం.. పాలనా సౌలభ్యం సంబంధించి ప్రభుత్వం దృష్టి పెట్టింది. ప్రస్తుతం ఉన్న జిల్లాల నుంచి కొత్త జిల్లాలోకి పలు నియోజక వర్గాలు మారనున్నాయి. త్వరలో మంత్రి వర్గ ఉపసంఘం సమావేశమై.. తాజా పరిస్థితులకు అనుగుణంగా కొత్త జిల్లాలు.. సరిహద్దు మార్పులపై నిర్ణయం తీసుకునే అవకాశముంది. ప్రతిపాదిత

**జిల్లాలు ఏర్పడితే వాటి పరిధిలోకి వచ్చే అసెంబ్లీ నియోజకవర్గాలు**

పలాసజిల్లాలో ఇచ్ఛాపురం,పలాస, టెక్కలి, పాతపట్నం నియోజకవర్గాలు వస్తాయి శ్రీకాకుళం జిల్లాలో శ్రీకాకుళం, ఆముదాలవలస, నరసన్నపేట, ఎచ్చెర్ల, రాజాం. మన్యం పార్వతీపురం జిల్లాలో పార్వతీపురం, కురుపాం, సాలూరు, పాలకొండ. విజయనగరం జిల్లాలో విజయనగరం, చీపురుపల్లి, గజపతినగరం, నెల్లిమర్ల, శృంగవరపుకోట, బొబ్బిలి.. విశాఖపట్నం జిల్లాలో భీమిలి, విశాఖ ఈస్ట్, విశాఖ వెస్ట్, విశాఖ నార్త్, విశాఖ సౌత్, గాజువాక, పెందుర్తి. అల్లూరి సీతారామరాజు అరకు జిల్లాలో అరకు, పాడేరు, మాడుగుల అనకాపల్లి జిల్లాలో అనకాపల్లి, చోడవరం, నర్సీపట్నం, యలమంచిలి, పాయకరావుపేట, తుని.కాకినాడజిల్లాలో కాకినాడ సిటీ, కాకినాడ రూరల్, ప్రత్తిపాడు, పిఠాపురం, జగ్గంపేట, పెద్దాపురం, రామచంద్రాపురం. తూర్పు గోదావరి రాజమహేంద్రవరం జిల్లాలో రాజమండ్రి సిటీ, రాజమండ్రి రూరల్, కొవ్వూరు, నిడదవోలు, అనపర్తి, రాజానగరం, రంపచోడవరం. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అమలాపురం: అమలాపురం, ముమ్మిడివరం, గన్నవరం, రాజోలు, కొత్తపేట, మండపేట. పశ్చిమ గోదావరి నరసాపురం జిల్లాలో తణుకు, ఆచంట, పాలకొల్లు, నరసాపురం, భీమవరం, ఉండి, తాడేపల్లిగూడెం.ఏలూరు జిల్లాలో ఏలూరు, దెందులూరు, ఉంగుటూరు, గోపాలపురం, చింతలపూడి, పోలవరం. కృష్ణా మచిలీపట్నం జిల్లాలో కైకలూరు, గుడివాడ, పెడన, మచిలీపట్నం, అవనిగడ్డ, పామర్రు.. ఎన్టీఆర్ విజయవాడ జిల్లాలో విజయవాడ ఈస్ట్, విజయవాడ వెస్ట్, విజయవాడ సెంట్రల్, తిరువూరు, నూజివీడు, గన్నవరం, పెనమలూరు, మైలవరం. అమరావతి జిల్లాలో పెదకూర >>2

### విశాఖలో ఘోరం

# ప్లాట్‌ఫాంపైకి దూసుకెళ్లిన బస్సు

### మహిళ మృతి

**విశాఖ క్రైమ్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** విశాఖ నగరంలో ఘోర ప్రమాదం జరిగింది. ద్వారకా ఆర్టీసీ కాంప్లెక్స్‌లోకి బస్సు అదుపుతప్పి దూసుకెళ్లింది. ప్లాట్‌ఫామ్ మీదకు దూసుకెళ్లిన బస్సు.. అక్కడ బస్సు కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఎస్. కోటకు చెందిన గేదెల ముత్యాలమ్మ (45) చనిపోయింది. మరొకరికి గాయాలయ్యాయి. గాయపడిన వ్యక్తిని స్థానికులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. అయితే బ్రేకులు ఫెయిల్ కావటం >>2

### పోక్సో కేసులో

# నిందితునికి యావజ్జీవం

### రూ. 10వేల జరిమానా విధించిన కోర్టు

### సాక్ష్యాలు తారుమారు చేయడానికి ప్రయత్నించినందుకు మరో ఐదేళ్లు శిక్ష

**శ్రీ సత్యసాయి జిల్లా, ఆగస్టు 11, ప్రభాతవార్త ప్రతినిధి :** హిందూపురం రూరల్ పరిధిలోని తూముకుంట గ్రామంలో ఓ 8ఏళ్ల బాలికపై అత్యాచారం చేసి ఆపై హత్య చేసిన కేసులో ఒకరికి యావజ్జీవ కారాగార శిక్ష రూ.10000ల జరిమానా, బాలిక శవాన్ని పూడ్చి సాక్ష్యాన్ని తారుమారు చేసేందుకు ప్రయత్నించినందుకు మరో 5 సంవత్సరాలు >>2

# మువ్వన్నెల జెండా ఓ స్ఫూర్తి

### జాతీయ పతాక రూపకర్త తెలుగువారు కావడం గర్వకారణం

### భారత్‌ది డెడ్ ఎకానమీకాదు, గుడ్ ఎకానమీ

### ప్రతి ఇల్లు, ఆఫీసుపై జాతీయ జెండా ఎగరాలి

### 'హర్ ఘర్ తిరంగా'లో పాల్గొన్న సిఎం చంద్రబాబు




సోమవారం విజయవాడలో పింగళి వెంకయ్య జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సిఎం చంద్రబాబు, మంత్రులు కందుల దుర్గేష్, సత్యకుమార్ యాదవ్

**విజయవాడ, ఆగస్టు 11,ప్రభాతవార్తప్రతినిధి:** కుల, మత, ప్రాంత, భాషా భేదం లేకుండా దేశమంత ఒకటే అనే జాతీయ భావన పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాత్రి నిర్వహించిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరయ్యారు. ముందుగా జాతీయ పతాకం రూపకర్త పింగళి వెంకయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పింగళి వెంకయ్య జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..గతంలో ఈ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అనేక కార్యక్రమాలకు నేను హాజరయ్యానన్నారు. కానీ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో పాల్గొనడం ఆనందాన్నిస్తోందని అన్నారు. ఏ జెండా చూస్తే ప్రతి భారతీయ పౌరుడి మనసు పులకరిస్తుందో, ఏ జెండా చూస్తే దేశం యావత్తు గర్వంగా తలెత్తుకుంటుందో, ఏ జెండా చూస్తే ఉద్వేగం కలుగుతుందో అదే మువ్వన్నెల జెండా అని అన్నారు.

**పింగళి తెలుగువారు కావడం గర్వంగా ఉంది..**

ప్రపంచంలోనే అతి శక్తివంతమైన జాతీయ జెండాను మన తెలుగు వ్యక్తి పింగళి వెంకయ్య రూపొందించడం మనందరికీ గర్వకారణం. జెండా అంటే కేవలం ఒక వస్త్రంకాదు. మన దేశ గౌరవం. జాతీయ జెండా చూడగానే >>2



భారీ వర్షాలతో ప్రకాశం బ్యారేజ్ వద్ద వరద ఉధృతి దృశ్యం

# మరో 3 రోజులు భారీ వర్షసూచన

### పిడుగులు పడే ప్రమాదం

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** దక్షిణ కోస్తాంధ్రపై ప్రస్తుతం ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఈ కారణంగా సోమవారం, మంగళవారం, బుధవారం రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో పిడుగులతో పాటు తేలికపాటి నుండి మోస్తరు వర్షాలుపడే అవకాశం >>2

### జడ్పీటీసీ ఉప ఎన్నికలకు

# పోలింగ్ నేడే

### పులివెందుల, ఒంటిమిట్టలో హోరాహోరీ, 14న కౌంటింగ్

**కడప, ఆగస్టు 11, ప్రభాతవార్త బ్యూరో:** పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికలకు నేడు పోలింగ్ జరగనుంది. పోలింగ్ సజావుగా జరిగేందుకు 1400 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ ఉప ఎన్నికలకు తెలుగుదేశం, వైఎస్ఆర్ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఎన్నికలు రసవత్తరంగా మారాయి. పులివెందుల జడ్పిటిసి స్థానానికి టిడిపి తరఫున మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవి సతీమణి లతారెడ్డి పోటీచేయనుండగా, వైసిపి తరఫున తుమ్మకూరు హేమంత్‌రెడ్డిలు బరిలో దిగారు. మొత్తం 11మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అదేవిధంగా ఒంటిమిట్ట స్థానం నుండి టిడిపి అభ్యర్థిగా ముద్దు కృష్ణారెడ్డి, వైఎస్సార్సీ తరఫున మాజీ జడ్పీ వైస్‌చైర్మన్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డిలు పోటీపడుతున్నారు. పులివెందులలో 10500 ఓటర్లు ఉండగా, ఒంటిమిట్టలో 24600 ఓట్లు ఉన్నాయి. పోలింగ్ ఉదయం 7గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు జరగనుంది. పోలింగ్‌కు బ్యాలెట్ పేపరు వినియోగిస్తున్నారు. ఈ నెల 14న కౌంటింగ్ జరగనుంది. సమస్యాత్మక గ్రామాలపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం కావడంతో అందరి దృష్టి పులివెందులపైనే ఉంది. గతంలో ఎన్నడూ లేని విధంగా పార్టీలు డబ్బులు ఖర్చు చేస్తున్నాయి. పులివెందులలో ఓటుకు రూ.5వేలు పంపిణీ చేసినట్లు సమాచారం. ఎలాగైనా ఈఎన్నికల్లో గెలిచి పట్టు నిలుపుకోవాలని వైఎస్సార్సీ ప్రయత్నిస్తుండగా, ఏలాగైనా విజయం సాధించి తెలుగుదేశం జెండా ఎగురవేయాలని అధికార పార్టీ నేతలు ప్రయత్నిస్తున్నారు. తమ అభ్యర్థులను గెలుపించుకునేందుకు మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున ప్రచారంచేశారు. రాజంపేట పార్లమెంటు సభ్యులు ఒంటిమిట్టలో కూడా ఇరుపార్టీల అభ్యర్థులమధ్య పోరు నువ్వానేనా అన్నట్లుగా ఉంది. రాష్ట్ర రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. గత కొన్నేళ్లుగా కాంగ్రెస్, వైఎస్సార్సీపార్టీలకు పెట్టని కోటలా ఉన్న ఒంటిమిట్ట కోటను బద్దలుకొట్టాలని మంత్రి ప్రయత్నిస్తున్నారు. గత కొన్ని రోజులుగా ఇక్కడే మకాం పెట్టి రాత్రింబవల్లు ప్రచారం చేశారు. పార్టీలో నేతల మధ్య నెలకొన్న విబేధాలను పరిష్కరించి నేతలందరిని ఒకేతాటిపైకి తీసుకొచ్చారు. దీంతో ఆ పార్టీకి విజయావకాశాలు మెరుగుపడ్డాయని చెప్పుకోవచ్చు. మండిపల్లి మంత్రదండం ఫలిస్తే ఆశించిన ఫలితం అధికార పార్టీకి లభిస్తుంది. జడ్పిటిసి ఉప పోరులో ఏ పార్టీది పై చేయి అవుతుందో వేచి చూడాలి.

12-08pg2exHMNWJQE Final 2nd_12-08pg2exHMNWJQE Final.qxd 8/12/2025 12:31 AM Page 1





ఎంపీల కోసం న్యూఢిల్లీలో కొత్తగా నిర్మించిన కార్వర్టర్ వద్ద శ్రమ జీవులతో మాట్లాడుతున్న ప్రధాని మోడీ

# భారీ వర్షసూచన

>> ఉన్నట్లు అధికారులు తెలిపారు. చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు, పాత హోర్డింగ్స్, విద్యుత్ స్తంభాల దగ్గర ప్రజలెవ్వరూ నిలబడకూడదని ప్రజలకు సూచించారు. పిడుగులు పడే ప్రమాదం ఉన్న కారణంగా రైతులు పొలాల్లో పనులు చేసే సమయంలో, పశువులను మేపే వేళలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. తాజా వాతావరణ అంచనాల ప్రకారం .. బుధవారం నాటికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావంతో బుధ, గురువారాల్లో దక్షిణ కోస్తాంధ్రలో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు సూచించింది. అల్పపీడనం బలపడితే గాలుల వేగం పెరిగి, సముద్రం ఆందోళనకర స్థితిలోకి మారవచ్చని హెచ్చరిక జారీ చేసింది. ఈ నేపథ్యంలో తీరప్రాంత మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సలహా ఇచ్చింది. ఈ వర్షాల ప్రభావం ముఖ్యంగా నెల్లూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, బాపట్ల, తెనాలి, ఒంగోలు, విశాఖపట్టణం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది.



సోమవారం న్యూఢిల్లీలో ఇండియా కూటమి నేతలు నిరసన ప్రదర్శనలు జరిపిన దృశ్యం

# జిల్లాలు 32కు పెంపు!

>> పాడు, తాడికొండ, మంగళగిరి, జగ్గయ్యపేట, నందిగామ. గుంటూరు జిల్లాలో గుంటూరు ఈస్ట్, గుంటూరు వెస్ట్, తెనాలి, పొన్నూరు, ప్రత్తిపాడు. బాపట్ల జిల్లాలో బాపట్ల, వేమూరు, చీరాల, రేపల్లె, పర్చూరు. పల్నాడు నరసరావుపేట జిల్లాలో నరసరావుపేట, చిలకలూరిపేట, సత్తెనపల్లి, గురజాల, మాచర్ల, వినుకొండ. మార్కాపురం జిల్లాలో మార్కాపురం, ఎర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి, దర్శి. ఒంగోలు జిల్లాలో ఒంగోలు, అద్దంకి, సంతనూతల పాడు, కొండెపి, కందుకూరు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్, కావాలి, కోవూరు, ఉదయగిరి. గూడూరు జిల్లాలో గూడూరు, వెంకటగిరి, సర్వేపల్లి, సూళ్లూరుపేట. శ్రీ బాలాజీ తిరుపతి జిల్లాలో తిరుపతి, శ్రీకాళహస్తి, సత్యవేడు, నగరి, చంద్రగిరి. చిత్తూరు జిల్లాలో చిత్తూరు, పూతలపట్టు, గంగాధర నెల్లూరు, పలమనేరు, కుప్పం. మదనపల్లి జిల్లాలో మదనపల్లి, పీలేరు, పుంగనూరు, తంబళ్లపల్లి. శ్రీసత్యసాయి హిందూపురం జిల్లాలో హిందూపురం, కదిరి, ధర్మవరం, పుట్టపర్తి, పెనుగొండ, మడకశిర. అనంతపురం జిల్లాలో అనంతపురం, రాయదుర్గం, కళ్యాణదుర్గం, గుంతకల్లు, ఉరవకొండ, రాప్తాడు, శింగనమల, తాడిపర్తి. ఆదోని జిల్లాలో ఆదోని, పత్తికొండ, ఆలూరు, ఎమ్మిగనూరు, మంత్రాలయం. కర్నూలు జిల్లాలో కర్నూలు, డోన్, నందికొట్కూరు, కోడుమూరు నంద్యాల జిల్లాలో నంద్యాల, శ్రీశైలం, ఆళ్లగడ్డ, బనగానపల్లె, పాణ్యం.. వైఎస్సార్ కడప జిల్లాలో కడప, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, మైదుకూరు, కమలాపురం, పులివెందుల. అన్నమయ్య రాజంపేట జిల్లాలో రాజంపేట, రైల్వే కోడూరు, రాయచోటి, బద్వేలు నియోజకవర్గాలుంటాయి.

**జిల్లాల పేర్లు, సరిహద్దుల మార్పులపై ఈనెల 13వ తేదీన జిఒఎం భేటి**

జిల్లా, మండల, గ్రామాల పేర్లు, సరిహద్దులు మార్పులు చేసేందుకు తగిన సూచనలు చేసేందుకై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రుల బృందం మొదటి సారి ఈనెల 13వ తేదీన అంటే బుధవారం ఉదయం 11 గంటలకు జరుగుతుంది. ఈ సమావేశం వెలగపూడి సచివాలయంలోని రెండో బ్లాక్ మొదటి అంతస్తులో గల కాన్ఫరెన్స్ హాల్లో సమావేశమోతోందని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. గత వైఎస్సార్సీ ప్రభుత్వం జిల్లాల పున:వ్యవస్థీకరణ చేసినప్పుడు ఒక నియమం అంటూ పాటించకుండా అడ్డదిడ్డంగా చేసేశారు. దీంతో కొన్ని జిల్లాల్లో ప్రజలు జిల్లా కేంద్రంకు వెళ్లి పని చేయించుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. అలాగే కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాలకు పేర్లు పెట్టడంలోనూ వివాదాలు తలెత్తాయి. మొత్తంగా జిల్లా, మండల, గ్రామాల పేర్లను మార్చాలంటూ, వాటి సరిహద్దులు మార్చాలంటూ ప్రజలు, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వానికి పదే పదే విన్నవించుకున్నారు. ఈ నేపథ్యంలో కూటమిప్రభుత్వం ఈ అంశాలపై అధ్యయనం చేసి పరిష్కార మార్గాలను చూపేందుకు రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తోపాటు మరో ఆరు గురితో మంత్రుల బృందాన్ని(జీవోఎం) ఏర్పాటు చేసింది.

# ఫలితాలు విడుదల

>> ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం కొలువు తీరినతర్వాత.. 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ నియామకానికి మెగా డిఎస్సీ నిర్వహించింది. ఈపరీక్షకోసం మొత్తం 3,36,307 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ ఏడాది జూన్ 6 నుంచి జులై 2వ తేదీ వరకు.. అంటే 23రోజుల పాటు ఈ పరీక్షలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఆ రాష్ట్రానికి సరిహద్దులుగా ఉన్న తెలంగాణ, కర్నాటక, తమిళనాడు, ఒడిశాల్లో సైతం ఈ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు.

**రెండు రోజుల వరకే గడువు..**

ఇక ఈ ఫలితాలు విడుదల చేసిన అనంతరం మెగా డిఎస్సీ పరీక్ష కన్వీనర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. అభ్యర్థులు పాఠశాల విద్యాశాఖ అధికారిక వెబ్ సైట్ ద్వారా తుది ఫలితాలు, స్కోర్ కార్డులను పొంద వచ్చని సూచించారు. టెట్ వివరాలకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే అధికారిక వెబ్ సైట్‌లో హాల్ టికెట్ నెంబర్ ఎంటర్ చేయడం ద్వారా తమకు తామే టెట్ వివరాలు సరిచేసుకొనే అవకాశమిచ్చామన్నారు. ఈ అవకాశం ఆగస్ట్ 13వతేదీ వరకు అందు బాటులో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

# దూసుకెళ్లిన బస్సు

>> తోనే ఆర్టీసీ బస్సు అదుపు తప్పి ప్లాట్‌ఫామ్ మీదకు దూసుకెళ్లినట్లు భావిస్తున్నారు. ఈఘటనపై టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. బ్రేక్ ఫెయిల్ వలనే ప్రమాదం జరిగిందా? లేదా డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల ప్రమాదం జరిగిందా అనేదానిపై పోలీసులు విచారిస్తున్నారు. ఎస్.కోటకు చెందిన గేదెల ముత్యాలమ్మ (45) మనవడి బారసాలకోసం కూతురు ఇంటికి వచ్చింది. ఫంక్షన్ అయిపోవడంతో తిరిగి ఎస్.కోట వెళ్లడానికి ద్వారక ఆర్టీసి కాంప్లెక్స్‌లోని 25వ నెంబర్ ప్లాట్‌ఫారంవద్ద బస్ కోసం వేచి ఉండగా ఒక్కసారిగా బ్రేకులు ఫెయిలై విశాఖనుండి శ్రీకా కుళం వెళ్తున్న శ్రీకాకుళం డిపోకి చెందిన ఆర్టీసీ బస్సు దూసుకొచ్చింది. ఈ సంఘటనలో ముత్యాలమ్మ అక్కడికక్కడే మృతిచెందింది. సమాచారంఅందుకున్న స్థానిక పోలీసులు సంఘ టన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కెజిహెచ్ మార్చురీకి తరలించారు.

# త్వరలో కొత్త ఫిల్మ్ పాలసీ

>> పున ఏ సహకారం కావాలని కోరుకుంటున్నారు, చిత్ర పరిశ్రమ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర అధ్యయనం చేసి సరైన ప్రతిపాదనలతో రావాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ తెలుగు సినిమా పరిశ్రమ అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం అందిస్తున్న సహకారం, చేస్తున్న కృషిని సినీ నిర్మాతలు అభినందించిందని మంత్రి దుర్గేష్ తెలిపారు. రాష్ట్రంలో తెలుగు చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించామన్నారు. రాష్ట్రంలో స్టూడియోల నిర్మాణం, డబ్బింగ్ థియేటర్లు, రీ రికార్డింగ్ థియేటర్లు తదితర మౌలిక సదుపాయాల ఏర్పాటు అంశంలో ముందుకు వస్తే ప్రభుత్వ సహకారం అందిస్తామన్నారు. ఈ అంశంపై త్వరలోనే ఒక సమావేశం ఏర్పాటుచేసి నిర్ణయం తీసుకుంటామన్నారు. నిర్మాతలు సూచించిన సలహాలు, సూచనలు సిఎం, డిప్యూటీ సిఎంల దృష్టికి తీసుకెళ్లడానికి ఈ సమావేశం తొలి మెట్టుగా భావిస్తున్నామన్నారు. నంది అవార్డులు, నంది నాటకోత్సవాల విషయంలో సిఎం చంద్రబాబునాయుడు స్పష్టమైన నిర్ణయం తీసుకున్నారని, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ స్పష్టమైన సూచనలు చేశారని మంత్రి దుర్గేష్ తెలిపారు. ఈ ఏడాది నంది అవార్డులు తప్పకుండా ఇస్తామని స్పష్టం చేశారు. ఏ విధానంలో నంది అవార్డుల కార్యక్రమం నిర్వహిస్తే చిత్ర పరిశ్రమకు ఉపయోగపడుతుందో ఆ తరహా ఆలోచన చేసి నిర్ణయం తీసుకోవాలని నిర్మాతలకు సూచించారు. తదుపరి సమావేశంలో నంది అవార్డుల విషయంపై స్పష్టత వస్తుందన్నారు. ఇరు రాష్ట్రాలకు తెలుగు సినిమా ఒక్కటే అన్నారు. ఉత్తమ చిత్రం ఎక్కడైనా ఉత్తమంగానే నిలబడుతుందని అన్నారు. నంది అవార్డుల ఎంపిక ఇరు రాష్ట్రాలు కలసి చేయాలా, విడివిడిగా చేయాలనే అంశంపై నిర్మాతలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారని తెలిపారు. ఈ అంశాన్ని సిఎం, డిప్యూటీ సిఎం ల దృష్టికి తీసుకువెళ్తానన్నారు. సినిమా రూపకల్పన, విధి విధానాల విషయంలో బడ్జెట్ ను ప్రాతిపదికగా తీసుకొని ఏయే సినిమాలకు ప్రభుత్వం తరఫున ఏ రకమైన సాయం అందించాలనే అంశంపై చర్చించామన్నారు. త్వరలోనే ఈ అంశంపై తగు నిర్ణయం తీసుకుంటామని నిర్మాతలకు మంత్రి దుర్గేష్ స్పష్టమైన వివరణ ఇచ్చారు.

# ఆకట్టుకున్న రేగుళ్ల మల్లిఖార్జునరావు చిత్రం

## జెండా పట్టిన వెంకయ్య నేపథ్యంగా స్వాతంత్ర సంగ్రామం



పింగళి వెంకయ్య నేపథ్యంగా స్వాతంత్ర్య ఉద్యమాన్ని చిత్రీకరించి రేగుళ్ళ చిత్రం

**విజయవాడ, ఆగస్టు11, ప్రభాతవార్తప్రతినిధి:** చిత్రకారుడు సామాజిక స్పృహ, చారిత్రక అవగాహన కలిగి ఉంటే చారిత్రక నేపథ్యాన్ని సజీవంగా ప్రదర్శిస్తారు, జాతీయోద్యమంలో మువ్వెన్నల జెండా మహోజ్వల దేశభక్తి జ్వాలను రగిలించింది. ఆపతాక నిర్మాత పింగళి వెంకయ్య గత శతాబ్దంలో త్రివర్ణపతాకం చేపట్టి వందేమాతరం అంటూ మహాత్ముని బాటలో వేసిన మూకుమ్మడిగా వేసిన అడుగులు బ్రిటిష్ వారి సామ్రాజ్యాన్ని బీటలు చేసాయి. ఈ పోరును అంతటిని తన చిత్రంలో రూపొందించారు.

ప్రఖ్యాత చిత్రకారులు ఎపి భాషా సంస్కృతి, సృజనాత్మశాఖ కీలక బాధ్యులు రేగుళ్ల మల్లిఖార్జునరావు. ఆయన మన జెండా రూపశిల్పి పింగళి వెంకయ్యచేత పతాకం పట్టించి, నేపథ్యంగా నాటి సంగ్రామాన్ని ఎంతో ఆలోచింపచేసే రీతిలోచిత్రీకరించారు. ఈ చిత్రాన్ని ఆయన సోమవారం మహా ఘర్‌తిరంగ్ కార్యక్రమంలో సిఎం చంద్రబాబుకు అందజేసారు.

# 700 ప్రభుత్వ సేవలు

>> వర్షం భూమిలోకి ఎంతమేర ఇంకుతోంది, వర్షపు నీటిని సమర్థవంతంగా ఎలా వినియోగించుకోవాలనే దానిపైన రియల్ టైమ్ డేటా విశ్లేషణ చేసి సంబంధిత శాఖలను ఆర్టీజిఎస్ ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రస్తుత అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో గ్రామాల్లో చెరువుల పరిస్థితి కూడా ఎప్పటికప్పుడు తెలుసుకునే సదుపాయం ఉంది కాబట్టి నీటి కరవు లేకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వర్షపు నీటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. సిసి కెమెరాలను ఉపయోగించుకుని రియల్ టైమ్‌లో విశ్లేషించుకుని శాంతిభద్రతల పర్యవేక్షణకు సమర్థవంతంగా ఉపయోగించుకోవాలన్నారు. వీటిని కేవలం ట్రాఫిక్ ఉల్లంఘనలు, శాంతిభద్రతల పర్యవేక్షణకే కాకుండా వరదలు, తుపాన్ల వంటి సమయంలో రోడ్లపై ఎక్కడెక్కడ వర్షపు నీరు, వరద నీరు నిలిచిపోయింది తదితర అంశాలు పరిశీలించి ఎప్పటికప్పుడు ఆ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసేలా చూడాలన్నారు. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనకు పాల్పడిన పౌరులకు వాట్సాప్ ద్వారా వాళ్లు ఎలా ఉల్లంఘనకు పాల్పడింది వీడియోలు పంపి వారికి తెలియజేసి తదుపరి అలాంటి ఉల్లంఘనలకు పాల్పడకుండా చైతన్యవంతం చేయాలన్నారు.

డ్రోన్ యూస్ కేసెస్ పెరగాలి రాష్ట్రంలో డ్రోన్ సేవలు విస్తృతంగా అందేలా డ్రోన్ కార్పొరేషన్ పనిచేయాలని సిఎం అన్నారు. ప్రస్తుతం డ్రోన్ల ద్వారా 45 యూస్ కేసెస్ సిద్ధంగా ఉన్నాయని అధికారులు సిఎంకు వివరించారు. దీనిపైన సిఎం స్పందిస్తూ వ్యవసాయరంగంలో డ్రోన్ల వినియోగం పెరిగేలా చూడాలన్నారు. పురుగు మందుల వినియోగం గణనీయంగా తగ్గించడానికి రైతులు డ్రోన్లు ఉపయోగించుకునేలా చేయాలని చెప్పారు. అంటు వ్యాధుల నివారణకు, దోమల వ్యాప్తిని అరికట్టడానికి డ్రోన్లను విరివిగా వినియోగించుకోవాలన్నారు. డ్రోన్ సిటీ నిర్మాణ పనుల వేగవంతం చేయాలని కోరారు.

**డేటా లేక్‌తో సత్ఫలితాలు**

ఆర్టీజీఎస్ డేటా లేక్ పనులు నవంబరుకల్లా పూర్తి చేయాలన్నారు. ఈ డేటాను సమర్థవంతంగా వినియోగించుకోవడానికి ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సును ఎక్కువగా ఉపయోగించుకోవాలని చెప్పారు. మన వద్ద ఉన్న డేటాతో ఆయా శాఖలు ఏమేం కావాలని కోరుకుంటున్నాయో ఆయా శాఖల అధికారులు, కార్యదర్శులతో చర్చించి ఆ దిశగా యూస్ కేసెస్ రూపొందించేలా ఆర్టీజీఎస్ పనిచేయాలన్నారు. ఈక్రాప్ డేటాను, ఆయా ప్రాంతాల్లో భూసార డేటాను అనుసంధానించుకుని విశ్లేషించి, ఆయా ప్రాంతాల్లో రైతులు తక్కువగా ఎరువులు వినియోగించుకునేలా ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో 175 నియోజకవర్గాలున్నాయని, ఆయా నియోజకవర్గాల్లో చేపట్టాల్సిన పనుల గురించి కూడా ఒక శాస్త్రీయ విశ్లేషణ ఉండాలన్నారు. ఆర్టీజీఎస్ పనితీరు, ప్రగతి గురించి ఐటీ మరియు ఆర్టీజీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని వివరించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, ఆర్టీజీఎస్ సిఇఒ ప్రఖర్ జైన్, డిప్యూటీ సిఇఒ ఎం మాధురి తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీని కలిసిన టిడిపి కేంద్రమంత్రులు, ఎంపీలు

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** పార్లమెంటు సమావేశాలు సోమవారం ఉదయం వాయిదా పడిన అనంతరం కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఇతర ఎంపీలు పిఎం ఛాంబర్‌కు వెళ్లి ప్రధాని మోడీని కలిశారు. ఈ సందర్భంగా మోడీ విశాఖలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమానికి హాజరవడంతో అది విజయవంతమైందని గుర్తుచేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాష్ట్రానికి కేంద్రం అందిస్తున్న సహకారాన్ని కొనసాగించాలని, మరింత సహకారాన్ని అందివ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేసినందుకు ఎంపీలు అభినందనలు తెలిపారు. ట్రంప్ సుంకాల వల్ల రాష్ట్రంపై పడుతున్న తీవ్ర ప్రభావాన్ని ప్రధాని దృష్టికి తీసుకెళ్ళారు. ఈ వ్యవహారంలో అగ్రరాజ్యంతో కేంద్రం చేస్తున్న పోరుకు అండగా ఉంటామన్నారు. రాష్ట్రం నుంచి ఎక్కువగా ఎగుమతి అయ్యే అక్వా, మత్స్య ఉత్పత్తులు, మిర్చి, ఇతర ఆహార ఎగుమతులపై తీవ్ర ప్రభావం చూపుతాయని వివరించారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వంతో పాటు తాము ప్రత్యామ్నాయ మార్గాలపైనా దృష్టి సారించామని చెప్పారు. పలు మంత్రిత్వ శాఖల సంయుక్త కార్యదర్శులతో చేపట్టిన కార్యక్రమాలు, వాటి ఫలితాలు, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు సంబంధించి ఎంపీలంతా ఒక్కో నియోజక వర్గంలో ఎలా విజయవంతం చేశారో తెలియచేసే పుస్తకాలను టిడిపి ఎంపీ లావు కృష్ణదేవరాయలు ప్రధానికి అందించారు. అనంతరం కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు విజయనగరం ఎంపీ అప్పలనాయుడని ప్రధాని మోడీకి పరిచయం చేశారు. అప్పలనాయుడు కొత్తకొత్త విషయాలను అన్వేషిస్తారని, మంచి ఆసక్తి గల వ్యక్తి అని మోడీ కితాబిచ్చారు.

# మువ్వన్నెల జెండా ఓ స్ఫూర్తి

>> మనందరిలో ఉద్వేగం, దేశభక్తి కలుగుతుంది. ఎందరో మహానుభావులు తెలుగునేలపై జన్మించారు. వారి పోరాటపటిమతో మనలో జాతీయస్ఫూర్తిని రగిలించారు. 1857లో ప్రథమ స్వాతంత్ర్య పోరాటం జరగ్గా అంతకముందే బ్రిటీష్ వారిపై తెలుగు వారు పోరాటం చేశారు. బ్రిటీష్ వారిని గడగడలాడించిన అల్లూరి సీతారామరాజు, తుపాకీగుళ్లకు గుండెచూపించిన టంగుటూరి, గొట్టిపాటి బ్రహ్మయ్య, సర్దార్ గౌతులచ్చన్న, దుగ్గిరాల గోపాలకృష్ణయ్య వంటి స్వాతంత్ర్య సమరయోధులు తెలుగు గడ్డపైపుట్టడం మన అదృష్టం అన్నారు.

**భారత్‌ది గుడ్ ఎకానమీ..**

ప్రధాని మోడీ రూపంలో మన దేశానికి సమర్థవంతమైన నాయకత్వం లభించింది. ఒకప్పుడు మనది పేద దేశం అనేవాళ్లు. 11 ఏళ్ల మోడీ పాలనలో 11వ స్థానంలో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థ 4వ స్థానానికి వచ్చింది. 2028కి 3వ స్థానానికి చేరుతుంది. 2047లో వందేళ్ల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకునే నాటికి ప్రపంచంలోనే శక్తివంతంగా మనదేశం నిలుస్తుంది 2047 నాటికి దేశంలో ఎపి నంబర్ వన్ రాష్ట్రం కావాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మనది డెడ్ ఎకానమీ అన్నారు. ఎవరిది డెడ్ ఎకానమీనో భవిష్యత్ నిర్ణయిస్తుంది. మనది గుడ్ ఎకానమీ అని సిఎం చంద్రబాబు అన్నారు. ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ బాధ్యత కల్గిన మనం భావితరాలకు తెలిసేలా మూడు రంగుల జెండాను ప్రాముఖ్యతను మన పిల్లలకు తెలియజేసేలా అందించాలన్నారు. 140 కోట్ల ప్రజల ఆత్మ గౌరం మువ్వన్నెల జెండా రూప శిల్పి మన ప్రాంతానికి చెందిన వ్యక్తి కావడం మనందరికీ గర్వకారణమన్నారు.

ఎపి సృజనాత్మక, సంస్కృతి సమితి చైర్ పర్సన్ తేజస్వి పొడపాటి మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటినికి పురిటిగడ్డ మన విజయవాడ అని అన్నారు. మూడు రంగుల జెండా మన ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా ప్రపంచానికి మన సత్తాను తెలియజేశామన్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ కొన్ని దశాబ్దాల పోరాటాల ఫలితమే భారత దేశ స్వాతంత్రం అని అన్నారు.. తరతరాల పోరాటాల ఫలితమే ఆగస్టు 15న మువ్వన్నెల జాతీయ జెండాను ఎగరువేస్తున్నామన్నారు. త్యాగధనుల కలలను సాకారం చేసే దిశగా భారత్ నిర్మాణం జరుగుతుందన్నారు. 100 సంవత్సరాల స్వాతంత్ర్యానికి చేరువ అవుతున్న వేళ వికసిత్ భారత్ లక్ష్యానికి చేరువ కావాలని అదేవిధంగా స్వర్ణాంధ్ర 2047 సాకారం కావాలన్నారు. పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 ద్వారా రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామి చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. పరాయి పాలనలో మగ్గుతున్న దేశ స్వాతంత్ర్య కోసం ప్రయత్నించిన ఎంతో మంది మహానుభావులను గౌరవించే బృహత్తర కార్యక్రమం హర్ ఘర్ తిరంగా కార్యక్రమం అన్నారు. భారత దేశంలో జాతీయ భావాన్ని మన గుండెల్లో నెలకొల్పేలా చేసింది మన మువ్వన్నెల జెండా అని కొనియాడారు. జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య మన ప్రాంతానికి చెందిన వ్యక్తి కావడం మనందరికీ గర్వకారణం అన్నారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులకు చెందిన గద్దె సత్యన్నారాయణ సతీమణి గద్దె సుశీల, రామపిళ్ల నరసాయమ్మ కుమార్డు జయప్రకాష్, సదరుబోయిన నాగరాజు సతీమణి మంగాదేవి లను ముఖ్యమంత్రి శాలువాతో సత్కరించి, మెమొంటో అందించారు.

మువ్వన్నెల జెండా కథ పుస్తకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. అనంతరం ముఖ్యమంత్రి కి భాషా సాంస్కృతిక శాఖ సిఇఒ వేగుళ్ల మల్లిఖార్జునరావు గీసిన జాతీయ జెండా రూప శిల్పి పింగళి వెంకయ్య చిత్ర పటాన్ని ముఖ్యమంత్రి కి బహుకరించారు.. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాల కృష్ణ, కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం, జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశ, తదితరలు పాల్గొన్నారు.

# వారం - వర్జ్యం

12-08-2025,మంగళవారం(సంకట చతుర్థి)
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, కృష్ణపక్షం
తదియ ఉ.8.41
పూర్వాభాద్ర ఉ.11.52
వర్జ్యం : సా.5.11 - 7.06
దు.ఉ.8.25-9.16, రా.11.41-12.32
శుభసమయం:ఉ.6.30-7.15, సా.6.45-7.25
రాహుకాలం - మ.3.00-4.30

# వార్తాఫలం

**మేషం** : ఆర్థిక లావాదేవీలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఆస్తి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు.

**వృషభం** : నూతన వ్యాపారాలు పురోభివృద్ధి ఉంటాయి. పరిశ్రమలలో ఏర్పడిన అవరోధాలు తొలుగుతాయి.

**మిథునం**: ఆప్తుల సలహాలతో నూతన కార్యక్రమాలను చేపడతారు. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

**కర్కాటకం**: పోటీపరీక్షలు, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. సోదరుల నుండి ధనలాభం పొందుతారు.

**సింహం**: నూతన పెట్టుబడులకు అనుకూలంగా ఉంటుంది. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**కన్య** : సోదరులతో ఏర్పడిన ఆస్తి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు. ప్రయాణాలు.

**తుల** : ఉద్యోగాలలో ఆకస్మికమైన మార్పులు చోటుచేసుకుంటాయి. సన్నిహితుల నుండి శుభవార్తలు.

**వృశ్చికం**: ముఖ్యమైన కార్యక్రమాలలో విజయం సాధిస్తారు. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**ధనుస్సు**: విలువైన వస్తువులు, వస్త్రాలు కొనుగోలుచేస్తారు. సంఘంలో ప్రత్యేక గౌరవం లభిస్తుంది.

**మకరం**: అరుదైన అవకాశం వెతుక్కుంటూ రాగలదు. వాటిని సద్వినియోగం చేసుకొంటారు.

**కుంభం**: దూరప్రాంతాల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. నూతన కాంట్రాక్టులు లభిస్తాయి.

**మీనం** : దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు. ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా వుంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# వీరయ్య చౌదరి హత్య కేసు..

## ప్రధాన నిందితునికి సుప్రీంలో ఎదురుదెబ్బ

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** ఒంగోలులో టిడిపి నేత వీరయ్య చౌదరి హత్య కేసు నిందితునికి ముందస్తు బెయిలు మంజూరు చేసేందుకు సుప్రీం కోర్టు నిరాకరించింది. ప్రధాన నిందితుడు సురేష్‌బాబు దాఖలు చేసిన పిటీషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ రాజేష్ బిందాల్, జస్టిస్ మన్మోహన్ ధర్మాసనం ఈ మేరకు స్పష్టం చేసింది. ఈ కేసులో ఇప్పటికే 9 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. సురేష్‌బాబు పరారీలో ఉన్నట్లు గతంలో పోలీసులు వెల్లడించారు. ఈనేపథ్యంలో ముందస్తు బెయిలుకు అతడికి అర్హత లేదని సర్వోన్నత న్యాయస్థానం వెల్లడించింది. కేసులో డబ్బులు చేతులు మారడం, ఫోన్ కాల్స్ సహా తగినన్న ఆధారాలు ఉన్నాయని ధర్మాసనం స్పష్టం చేసింది. మిగిలిన నిందితులకు రెగ్యులర్ బెయిల్ వచ్చిందని పిటీషనర్ తరపు న్యాయవాది చెప్పగా...కింది కోర్టులో తెచ్చుకోవాలని ధర్మాసనం సూచించింది.

# రాహుల్ అరెస్టు

>> సుమారు 300 మంది లోక్‌సభ రాజ్యసభ విపక్ష ఎంపిలు పాల్గొన్నారు. ఈ ర్యాలీకి ఎలాటి ముందస్తు అనుమతి తీసుకోకపోవడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. సంసద్ మార్గ్‌లో భారీగా పోలీసులు మొహరించారు. ఈ రహదారిని బ్లాక్‌చేసి బారికేడ్లుపెట్టారు. దీనితోపరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అఖిలేష్‌యాదవ్ సహా కొంతమంది ఎంపీలు బారికేడ్లు దూకేందుకు యత్నించారు. వాటిపైకి ఎక్కి నిరసన తెలిపారు. పోలీసులు వారిని నిలువరించడంతో ఎంపిలుఅక్కడే బైఠాయించి నిరసనలు తెలిపారు. దీనితో పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని బస్సుల్లో అక్కడినుంచి తరలించారు. బీహార్ సమగ్రసవరణ బీహార్‌సర్ సర్వే సహా పలు అంశాలపై మాట్లాడేందుకు సమయం ఇవ్వాలని కాంగ్రెస్‌నేత జైరామ్‌రమేష్ ఈసీకి లేఖరాసారు. ఇందుకు అనుమతించిన కేంద్ర ఎన్నికల సంఘం విపక్షాలతో భేటీకి అంగీకరించింది. అయితే 30 మంది విపక్ష ఎంపిలు మాత్రమే సమావేశానికి రావాలని చెపుతూ సోమవారం మధ్యాహ్నం అపాయింట్‌మెంట్ ఇచ్చింది. దీనితోనే విపక్ష ఎంపిలందరూ ఎన్నికల సంఘానికి ర్యాలీ తీయడంతో అనుమతులు లేవని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# నిందితునికి యావజ్జీవం

>> జైలు శిక్ష రూ.10,000ల జరిమానా విధిస్తూ అనంతపురం ఫోక్సో కేసుల స్పెషల్ కోర్టు జడ్జి చినబాబు తీర్పు వెలువరించినట్లు జిల్లా ఎస్పీ వి.రత్న తెలియజేశారు. ఎస్పీ అందించిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి, శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం రూరల్ పరిధిలోని అప్ గ్రేడ్ పోలీసు స్టేషన్లో క్రైమ్ నంబర్: 172/2024 అండర్ సెక్షన్ 103,238,65 (2) 66 బిఎన్ఎస్ యాక్ట్ క్రింద, సెక్షన్ 5 ఆర్/డబ్ల్యూ 6 యాక్ట్ ఆఫ్ హిందూపురం రూరల్ పిఎస్ వైట్ సెక్షన్ నెంబర్ 92/2024 గల ఈకేసులో చిన్నారి తల్లి ఫిర్యాదు మేరకు అప్ గ్రేడ్ సిఐ శ్రీనివాసులు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అప్పటి డిఎస్పి ఇన్వెస్టిగేషన్ అధికారి అయిన, కన్జక్షన్, ప్రస్తుత డి.ఎస్.పి కెవి మహేష్, సిఐ ఆంజనేయులు దర్యాప్తు చేపట్టి ఈ కేసులో చార్జ్ షీట్ దాఖలు చేశారన్నారు. 17 మంది సాక్షులను ప్రవేశపెట్టిగా, అన్ని కోణాల్లో ఈ కేసును సమగ్రంగా విచారించిన అనంతపురం పోక్సో కోర్టు జడ్జి, చినబాబు, నిందితుడి గంగాధర్ కి సోమవారం యావజ్జీవ కారాగార శిక్ష, 10,000 జరిమానాతో పాటు సాక్ష్యాన్నితారుమారు చేసే ప్రయత్నం చేసినందుకు ఐదు సంవత్సరాలు జైలు శిక్ష 10,000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారన్నారు. పక్కాగా దరాప్తు చేసిన డీఎస్పీలు కంజక్షన్, కెవి మహేష్, సి ఐ శ్రీనివాసులు, అప్ గ్రేడ్ సిఐ ఆంజనేయులు, ప్రాసిక్యూషన్ తరుపున వాదించిన స్పెషల్ ఎపిపి ఈశ్వరమ్మ, సుజన, లక్ష్మీనారాయణ , కోర్టు కానిస్టేబుల్ మల్లికార్జున, కానిస్టేబుల్ పవన్ కుమార్, కోర్టు లిఐసన్ ఆఫీసర్ ఏఎస్ఐ శ్రీనివాసులను జిల్లా ఎస్పీ అభినందించారు. జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఈ సంఘటన చోటుచేసుకున్న కొద్ది రోజులలోనే జిల్లా ఎస్పీ కేసును సీరియస్‌గా తీసుకోవడంతో పాటు, కొత్త బి.ఎన్.ఎస్ చట్టాల ప్రకారం, నేరస్తుడికి శిక్షపడేందుకు ఎంతో చొరవ తీసుకున్నారు. దీంతో నేరస్తుడికి సోమవారం యావజ్జీవకారాగార శిక్ష తీర్పు వెలువరించడంతో, రాష్ట్ర ఉన్నతస్థాయి పోలీస్ అధికారులు జిల్లా ఎస్పీని ప్రశంసించారు.

# కార్మికుల భద్రత, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న మంత్రి వాసంశెట్టి సుభాష్

- పరిశ్రమల్లో భద్రతకు పెద్దపీట వేస్తున్నాం
- కార్మికుల ఆరోగ్య భద్రతపై దృష్టి పెట్టాం
- ఇఎస్ఐ వైద్యశాలల్లో 500 ఖాళీల భర్తీకి అనుమతి: మంత్రి సుభాష్

**విజయవాడ, ఆగస్టు 11, ప్రభాతవార్త ప్రతినిధి**:కార్మికుల భద్రత, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, కార్మికుల ఆరోగ్య రక్షణకు కృషి చేస్తున్నామని రాష్ట్ర కార్మిక, కర్మాగార, బాయిలర్స్ అండ్ వైద్య భీమా సేవల శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఈఎస్ఐ వైద్యశాల ప్రాంగణంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో సీఎస్ఆర్ ఫండ్స్ తో ఏర్పాటు చేసిన 2 అంబులెన్స్ లను మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ ఈఎస్ఐ వైద్యశాలల్లో 500 ఖాళీలను త్వరలో భర్తీ చేయనున్నామని మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. అలాగే వైద్యశాలల్లో వైద్య పరికరాల కొనుగోలుకు అనుమతులు వచ్చాయన్నారు.ప్యాక్టరీల్లో జీరో ప్రమాదాల నివారణకు కూటమి ప్రభుత్వం శాయశక్తుల కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వ తప్పిదాల వల్లే గతేడాది కర్మాగారాల్లో ప్రమాదాలు చోటు చేసు కున్నాయని, వాటి నివారణకు పలు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్మికుల ఆరోగ్య భద్రపై దృష్టి సారించామని వారికి అవసరమైన సేవలను 24 గంటలు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. సేవలను మరింత విస్తృత పరచడంలో భాగంగా ఎస్ బి ఐ సహకారంతో సీఎస్ఆర్ ఫండ్స్ తో ఏర్పాటు చేసిన అంబులెన్స్ లను అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. కొద్ద రోజుల క్రితం యూనియన్ బ్యాంక్ సహకారంతో రూ. 43 లక్షల విలువైన అంబులెన్స్ ను ఈఎస్ఐ వైద్యశాలకు అందించడం జరిగిందన్నారు. ఈ అంబులెన్స్ ల్లో వెంటిలేటర్, ఈసీజీ తదితర రోగికి అత్యవసర పరికరాలు ఏర్పాటు చేయడమైనదన్నారు. కార్మికుల కోసం వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడంలో భాగంగా రాష్ట్రంలో వైద్యశాలలు, 96 డిస్పెన్సరీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రమాదకరమైన రసాయన కర్మాగారాల్లో రికార్డుల మూల్యాంకనం చేయడానికి పరిశ్రమల్లో విద్యార్థులకు ఇంటర్న్ షిప్ లు కల్పించడానికి, ప్యాక్టరీల్లో భద్రకు సంబంధించి విశ్వవిద్యాలయాల నుంచి సాంకేతిక సహకారం తీసుకునేందుకు జెఎన్టీయూ కాకినాడ యూనివర్సిటీతో మంత్రి వాసంశెట్టి సుభాష్ ఎంఓయూ చేసుకోవడం జరిగింది.

ఈ నెల 4 న శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ, జేఎన్టీయూఅనంతపురం, ఏపీ ప్రొడక్టవిటీ కౌన్సిల్ తో కూడా ఒప్పందాలు చేసుకున్నామని మంత్రి వాసంశెట్టి సుభాష్ వివరించారు.

ఈ ఒప్పందాల్లో భాగంగా పరిశ్రమల్లో విద్యార్థులకు ఇంటర్నషిప్‌కు అవకాశం కల్పిస్తామన్నారు.

## వైద్య కళాశాలల్లో ర్యాగింగ్ మాటే వినపడకూడదు

### - మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** వైద్య కళాశాలల్లో ర్యాగింగ్ మాటే వినపడకూడదని ఏపీ వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ కీలకాదేశాలు జారీ చేసారు.అవగాహనా కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో చైతన్యం తేవాలన్నారు.ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీలో రాష్ట్రంలోని వివిధ మెడికల్ కాలేజీల్లో ర్యాంగింగ్ అంశంపై జరిగిన సమావేశంలో ర్యాంగింగ్ అంశంపై మంత్రి అధికారులతో పలు అంశాలపై చర్చించి ఆదేశాలు జారీ చేసారు.వైద్య కళాశాలల్లో యాంటీ ర్యాగింగ్ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో చైతన్యాన్ని తీసుకురావాలన్నారు.. కొత్తగా జాయినైన విద్యార్థులతో సత్ప్రవర్తనతో మెలిగే వాతావరణాన్ని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలల్లో తీసుకు రావాలన్నారు. విద్యార్థులకు సద్భావన, ఆహ్లాదపూర్వకమైన వాతావరణం కలిగించే బాధ్యత సీనియర్ విద్యార్థులు తీసుకోవాలన్నారు.విద్యార్థులతో అభ్యంతరకరంగా, అసభ్యకరంగా, అనైతికంగా వ్యవహరించినట్లయితే అది ర్యాగింగ్ కిందకు వస్తుందన్నారు,సహచరులతో అమానుషంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు వెనుకాడమన్నారు.జాతీయ వైద్య కమిషన్ తాజాగా జారీచేసిన మార్గదర్శకాల ప్రకారం మంగళవారం నుంచి ఈ నెల 18 వరకు యాంటీ ర్యాగింగ్ పై అవగాహనా కార్యక్రమాల్ని నిర్వహించాలి.

# తిరుమల సమాచారం

## టిటిడి ట్రస్ట్‌లకు రూ.20లక్షలు విరాళం




**తిరుమల,ఆగస్ట్ 11ప్రభాత వార్తప్రతి నిధి:** తిరుమల తిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు ట్రస్ట్‌లు, పథకాలకు భక్తులైన దాతలు తమవంతుగా విరాళా లందించి అవసరమైన వారికి సేవలందించేందుకు ముందుకు వస్తున్నారు. ఇందులో భాగంగా తిరుమలకు వచ్చిన భక్తులకు ఆకలి అనేది తెలియకుండా నిరంతరాయంగా రుచిగా శుచిగా అందిస్తున్న ఉచిత అన్నప్రసాదం ట్రస్ట్‌కు బెంగుళూరుకు చెందిన చిల్డ్రన్స్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు ఎస్ఎన్‌వివిఎల్ నరసింహరాజు దాత ఎస్వీ అన్నప్రసాదంకు 10లక్షలు,ఎస్వీ ప్రాణదానట్రస్ట్‌కు 10లక్షలు రూపాయలు విరాళం ఇచ్చాడు. 20లక్షలు రూపాయలు విరాళాల చెక్కులను సోమవారం ఉదయం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి తిరుమలలో అందజేశారు.

## 16న కృష్ణాష్టమి - 17న ఉట్లోత్సవం

**తిరుమల,ఆగస్ట్ 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో శ్రీకృష్ణాష్టమి జన్మదిన వేడుకలను టిటిడి ఘనంగా నిర్వహిస్తుంది. ప్రతి ఏడాది శ్రావణమాసంలో అష్టమితిథిన ఈ పర్వదినం జరుగుతుంది. సాక్షాత్తు ద్వాపరయుగంలో శ్రీకృష్ణపరమ్మాతుడే కలియుగంలో శ్రీవేంకటేశ్వరస్వామిగా ఆవిర్భవించారని పురాణాల కథనం. ఈ నేపథ్యంలో కృష్ణాష్టమిని అత్యంత వేడుకగా జరిపిస్తారు. ఈనెల 16వతేదీ శనివారం ఉదయం కృష్ణాష్టమి ఆస్థానం జరుగుతుంది. బంగారువాకిలిలోని ముఖమండపంలో రాత్రి 8గంటల నుండి గోకులాష్టమి ఆస్థానం నిర్వహిస్తారు. సర్వభూపాల వాహనంపై శ్రీకృష్ణస్వామిని, ఉగ్రశ్రీనివాసమూర్తికి, శ్రీదేవిభూదేవి అమ్మవార్లకు కృష్ణస్వామికి ఏకాంత తిరుమంజనం జరిపిస్తారు,. ఆ తరువాత 17వతేదీ ఆదివారం ఉదయం గోగర్భమ్‌డ్యామ్ ఉద్యానవనంలో కాళీయ మర్ధనుడికి ఉద్యానవనవిభాగం ఆధ్వర్యంలో విశేష అభిషేకాలు, పూజలు చేస్తారు. ప్రసాద నివేదిన జరుగుతుంది. స్థానిక యువకులు ఉట్టి కొట్టడం పరిపాటి. తిరుమల స్థానికులు అన్నదానం చేస్తారు.

ఆ తరువాత శ్రీదేవి భూదేవి సమేతుడై మలయప్పస్వామి ఆలయం ముందుకు వచ్చి అక్కడ ఏర్పాటుచేసిన ఉట్లోత్సవంలో పాల్గొంటారు. అనంతరం ఆలయ మాఢవీధుల్లో ఉట్లను యువత ఉత్సాహంగా కొట్టడాన్ని స్వామివారు స్వయంగా పర్యవేక్షిస్తారు. ఈ సందర్భంగా 17వతేదీ ఆలయంలో జరిగే పలు సేవలు రద్దయ్యాయి.

## జోరువానలతో మాల్వాడిగుండం జలాశయం పరవశం



**తిరుమల,ఆగస్ట్ 11ప్రభాతవార్తప్రతినిధి:** అల్పపీడనం ప్రభావంతో గత ఐదురోజులుగా తిరుమల,తిరుపతిలో కురుస్తున్న బలమైన వర్షాలకు తిరుమల కొండల్లోంచి జల పాతాల హోయలు ప్రవాహం మారాయి. శేషాచలంఅడవిలోని సప్తగిరులపైనుండి ఎన్నో రకాల ఔషధమూలికలతో కూడిన వాననీరు కొండపై నుండి అవ్వాచారికోన, మాల్వాడి గుండం,కపిలతీర్థం జలాశయం దుముకుతున్నాయి. సోమవారం ఉదయం నుండి జలపాతాలు ప్రవహిస్తున్నాయి. ఈ తెల్లటిపాలనీటిపొంగు భక్తులను పరవశుల్ని చేస్తున్నాయి. తిరుమల నుండి దిగే మొదటిఘాట్‌లో చివరమలుపు దాటాక మల్వాడిగుండం ప్రవాహం వస్తోంది. దీన్ని చూడటానికి భక్తులు ఆసక్తిచూపుతున్నారు. అంతేగాక కొందరు వాహనదారులు సెల్ఫీలుతీసుకునేందుకు ఉత్సాహం చూపుతున్నారు. అక్కడ ఎలాంటి ప్రమాదం చోటుచేసుకోకుండా భద్రత సిబ్బంది ఉన్నారు.

## వైసిపి రవీంద్రనాథ్‌రెడ్డి పై కేసు నమోదు

**తిరుమల,ఆగస్ట్ 11ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్య క్షేత్రం తిరుమలలో రాజకీయవ్యాఖ్యలు చేయ రాదని నిషేధం ఉన్నా, నిబంధనలు ఉల్లంఘించి రాజకీయవ్యాఖ్యలు చేసిన మాజీ సిఎం వైఎస్ జగన్ మేనమామ కడప జిల్లా వైసిపి అధ్యక్షుడు రవీంద్రనాథ్‌రెడ్డిపై టిటిడి విజిలెన్స్ అధికారులు సోమవారం కేసు నమోదు చేశారు. ఆలయం ముందు ఆదివారం ఉదయం ఆయన కూటమి ప్రభుత్వంపై రాజకీయంగా విమర్శలు చేయడం దుమారం రేపింది. విజిలెన్స్ అధికారుల ఫిర్యాదుపై తిరుమల పోలీసులు న్యాయాధికారుల అభిప్రాయం మేరకు కేసు నమోదు చేయడం సంచలనంగా మారింది.



## ప్రధానమంత్రి నరేంద్రమోడీని కలిసిన ఎంపి వేమిరెడ్డి

**నెల్లూరు రూరల్, ఆగస్టు 11, ప్రభాతవార్త** దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం ఢిల్లీలో ప్రధానమంత్రి కార్యాలయానికి ఇతర ఎంపీలతో కలిసి ఎంపీ వేమిరెడ్డి వెళ్ళారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డిని ప్రధాని నరేంద్ర మోడీ ఆప్యాయంగా పలకరించారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఆపరేషన్ సింధూర్ ద్వారా మన దేశ సైనిక పరాక్రమాలను ప్రదర్శించారని ప్రధానమంత్రిని కొనియాడారు. నరేంద్ర మోడీ సారథ్యంలో దేశం మరింత పురోగమిస్తుందని ఎంపీ వేమిరెడ్డి పేర్కొన్నారు.

# శ్రీవారి దర్శనంలో 'శ్రీవాణి'కి డిమాండ్



అదనంగా మరో 400 టిక్కెట్లు ఆఫ్‌లైన్‌లో జారీకి యోచన!

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** రోజుకు సుమారుగా లక్షమంది వరకు భక్తులు ...30వేలమంది వరకు ఎటువంటి దర్శన టిక్కెట్లు, టోకెన్లు లేకుండా సాధారణ సర్వదర్శనంలో ప్రవేశం...20వేల మంది వరకు ఆఫ్‌లైన్‌లో సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు...మరో 25వేల వరకు ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ఎస్ఇడి టిక్కెట్లు....మరో ఐదారువేల వరకు ఆర్జితసేవలటిక్కెట్ కలిగిన భక్తులు, విఐపి బ్రేక్ దర్శనాలు ఇలా పలు రకాలుగా తిరుమలకు వస్తున్నారు. అయినా ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని ఆనందనిలయంలో బంగారువాకిలిలో కులశేఖరపడివద్ద నిలబడి వీక్షించే అవకాశం ఉన్న "శ్రీవాణి బ్రేక్"(10,500 రూపాయలు టిక్కెట్)దర్శనాలకోసం విపరీతమైన డిమాండ్ భక్తుల నుండి కనిపిస్తోంది. రోజువారీగా ఆన్‌లైన్‌లో మూడునెలల ముందే వెయ్యిటిక్కెట్లు లెక్కన జారీచేసేశారు. అదేగాక ఆఫ్‌లైన్‌లో తిరుమలలోని అన్నమయ్యభవనం సమీపంలో ప్రత్యేక కౌంటర్‌లో 800 టిక్కెట్లు, రేణిగుంట విమానాశ్రయంలో 200 టిక్కెట్లు ఉదయం వేళ జారీఅవుతున్నాయి. తిరుమలలో ఉదయం 10గంటలకు జారీచేసే ఈ టిక్కెట్ల కోసం ఉదయం 6గంటలనుండే భక్తులు బారులుతీరి నిలబడుతున్నారు. ఎటువంటి సిఫార్సులు లేకుండా..ఎవరీ ప్రమేయం అవసరం లేకుండా నేరుగా క్యూలైన్‌కు చేరుకుంటే ముందు వచ్చినవారికి ముందు అన్న విధంగా టిక్కెట్లు జారీ చేస్తారు. 800 శ్రీవాణి బ్రేక్ దర్శనాల టిక్కెట్ల [illegible] వెయ్యిమంది [illegible] 1200మంది భక్తులు వరకు బారులుతీరి ఉంటున్నారు. అంత డిమాండ్ ఉండటంతో ప్రస్తుతం శ్రీవాణి టిక్కెట్లు మరో 400 వరకు ఆఫ్‌లైన్‌లో జారీ చేసేందుకు టిటిడి అధికారులు ఆలోచన చేస్తున్నారు. ఈ టిక్కెట్లు పొందిన భక్తులకు ఏరోజుకారోజు సాయంత్రం 4.30గంటలకు వైకుంఠమ్ 1 క్యూ కాంప్లెక్స్ ద్వారా శ్రీవారి దర్శనం చేయిస్తున్నారు. ఇలా వెయ్యిమంది భక్తులు దర్శనానికి సుమారుగా రెండుగంటల సమయం కేటాయిస్తున్నారు. ఈ దర్శనం లిస్ట్ -1 ఆలయంలోపల స్వామివారి దగ్గరగా వెళ్ళి మరీ వివిఐపిల్లా ఆశీస్సులందుకునే భాగ్యం కలుగుతుంది. దీనికోసం సామాన్యభక్తులు ,ధనవంతులు భక్తులు శ్రీవాణిదర్శనాలకు సుముఖత చూపుతున్నారు. కలియుగప్రత్యక్ష దైవం వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామిని ఆలయంలోపల మరింత దగ్గరగా దర్శనం చేసుకునే సదుపాయం ఉన్న శ్రీవాణి దర్శనాల టిక్కెట్ కోసం భక్తులు భారీగా డిమాండ్ ఉంది. దీంతో టిక్కెట్లు జారీని మరింత సౌలభ్యం చేయడానికి వీలుగా భక్తులకు ముందుగానే టోకెన్ విధానం అమలుచేస్తున్నారు. ఉదయం 7గంటలకు క్యూలైన్‌లో నిలబడిన భక్తులకు టోకెన్ అందులో భక్తుని పేరు, వరుస సంఖ్య, చరవాణి నంబర్ వేస్తున్నారు. ఈ టోకెన్లు తీసుకున్న భక్తులు మధ్యాహ్నం 1గంట లోపు కౌంటర్‌వద్దకు చేరుకుని టిక్కెట్ పొందవచ్చు. దీనివల్ల ఎన్ని టిక్కెట్లు జారీ అయ్యాయి,ఎన్ని ఉన్నాయి అనే సమాచారం ముందుగానే భక్తులు తెలుసుకునే వీలుకలిగింది. ఉదయం నుండి గంటల తరబడి క్యూలో నిలబడే అవకాశం ఉండదు. ఈ క్యూలైన్ నిర్వహణ, టిక్కెట్ల జారీ విషయాన్ని స్వయంగా టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి పర్యవేక్షిస్తున్నారు. టోకెన్ జారీ వల్ల ముందువచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన టిక్కెట్లు అందుకునే వెసలుబాటు కలిగింది. ఇంకా రానున్న రోజుల్లో ఈ శ్రీవాణి దర్శనాల భక్తులకు వారివారి చరవాణిలకు (మొబైల్‌నంబర్లకు)టిక్కెట్ మెసేజ్ పంపితే టిక్కెట్లు పొందే సులభవిధానం అమలుచేసే దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నారు. రానున్న రోజుల్లో సామాన్యభక్తులు కూడా దేవదేవుడిని మరింత దగ్గరగా ప్రశాంతంగా దర్శనం చేసుకునే వీలుకల్పిస్తున్నారు.

## శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే మృతి

**శ్రీకాళహస్తి,ఆగస్టు 11 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యుడు తాటిపర్తి చెంచురెడ్డి (93) సోమవారం చికిత్స పొందుతూ మృతి చెందారు. శ్రీకాళహస్తినియోజకవర్గంలో అలుపెరగని రాజకీయ నాయకుడుగా ప్రజల గుండెల్లో నిలిచిన ఆయన చివరి దశలో వైకాపా మద్దతుదారుడుగా నిలిచారు. 1970 నుంచి న్యాయ వృత్తిలో రాణించిన ఆయన 1976-77లో జనతా పార్టీలో చేరటంతో రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు.ఐదు సార్లు శాసనసభ్యుడుగా పోటీ చేసిన ఆయన 1988లో ఉప ఎన్నికల్లో సుమారు 4500 ఓట్లుతో గెలిచారు. నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడ్డారు. తాను,తనను నమ్ముకున్న వారికి న్యాయం చేయటంలో రెండవ అభిప్రాయం లేకుండా పని చేసే ఆయన కాంగ్రెస్ పార్టీలో రాణించారు. 1988 ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచారు. ఆ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి తరఫున సాక్షాత్తు ఎన్‌టిరామారావు మూడు రోజుల పాటు నియోజకవర్గంలోని గ్రామ గ్రామాల్లో ప్రచారం చేసినా ప్రయోజనం లేక పోయింది. 2019 తరువాత ఆయన వైకాపా పార్టీకి మద్దతుదారుడుగా నిలిచారు.

## రొయ్యల సాగుకు సాంకేతిక రుణ సౌకర్యం

### - నాబార్డ్, ఎపిజిబి, ఆక్వా ఎక్స్ఛేంజ్ ఒప్పందం


నాబార్డ్ ఏపీజీబీ ఆక్వా ఎక్స్చేంజ్ అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహించిన కార్యక్రమంలో రూ.1.25కోట్లు రుణ మంజూరు పత్రాలను రొయ్యి సాగుదారులకు అందిస్తున్న దృశ్యం

**విజయవాడ.ఆగస్టు 11,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఆక్వాకల్చర్ రంగంలో సాంకేతిక ఆధారిత రుణ సౌకర్యాలకు నాంది పలుకుతూ, నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్.,రూరల్ డెవలప్‌మెంట్ (నాబార్డ్).ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ (ఏపీజీబీ)లు ఆక్వా ఎక్స్ఛేంజ్ అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. సోమవారం విజయవాడలో జరిగిన ఈ ఒప్పందం కింద రొయ్యల సాగుదారులకు ఐఓటీ పరికరాల వినియోగంతో కూడిన ప్రత్యేక రుణ మోడల్‌ను పైలట్ ప్రాజెక్టుగా అమలు చేయనున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాబార్డ్ ఉప మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏ.కె. సూద్ హాజరయ్యారు. నాబార్డ్ ఆంధ్రప్రదేశ్‌ప్రాంతీయ కార్యాలయచీఫ్ జనరల్ మేనేజర్(సీజీఎం) ఎం.ఆర్. గోపాల్, ప్రధాన కార్యాలయ సీజీఎంలు మణికుమార్, డాక్టర్ ఏ.వి. భవానీ శంకర్, ఏపీజీబీ ఛైర్మన్ శ్రీ ప్రమోద్‌కుమార్ రెడ్డి, శ్రీమతి రేణు నాయర్, జనరల్ మేనేజర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాఅలాగే ఆక్వా ఎక్స్చేంజ్ సీఈఓ పవన్ కృష్ణ కొసరాజుపాల్గొన్నారు.

ఈ భాగస్వామ్యం ద్వారా రొయ్యల సాగుదారులను తక్కువ వడ్డీ రేట్లతో అధికారిక రుణ వ్యవస్థలోకి తీసుకువస్తూ, అనధికార రుణాలపై ఆధారాన్ని తగ్గించనున్నారు. ఐఓటీ పరికరాల వాడకంతో నీటి నాణ్యత, ఆహార వినియోగం, వ్యాధి నియంత్రణ వంటి అంశాలను తక్షణమే పర్యవేక్షించవచ్చు. ఇది ఉత్పాదకతను పెంచి, ప్రమాదాలను తగ్గించి, సాంకేతిక ఆధారిత స్థిరమైన ఆక్వాకల్చర్‌కు సహకరిస్తుంది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, భారత రొయ్యల ఎగుమతుల్లో కీలక స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ఆక్వాకల్చర్ రంగ సామర్థ్యాన్ని మరింతగా విస్తరించేందుకు సాంకేతికతను, సంస్థాగత మద్దతును సమన్వయంతో వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పైలట్ ప్రాజెక్ట్ విజయవంతమైతే, రాష్ట్రవ్యాప్తంగా స్థిరమైన ఆక్వాకల్చర్ ఫైనాన్సింగ్ నమూనాగా విస్తరించే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూ.1.25 కోట్లు విలువైన రుణ మంజూరు పత్రాలను ఐదుగురు రొయ్యల సాగుదారులకు అందజేయగా, ఐఓటీ పరికరాలను కూడా పంపిణీ చేశారు గ్రామీణాభివృద్ధికి తన అచంచల నిబద్ధతను ప్రతిబింబిస్తూ, నాబార్డ్ ఎలూరు జిల్లాలోని బుట్టాయగూడెం, పోలవరం మండలాల 10 గ్రామాల్లో గిరిజన అభివృద్ధి ప్రాజెక్టు కోసం 346.27 లక్షల గ్రాంట్ మంజూరు చేసింది.

## పులివెందుల ఎన్నికల్లో జోక్యానికి హైకోర్టు తిరస్కృతి

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో పోలింగ్ బూత్‌ల మార్పులో జోక్యాన్ని ఏపీ హైకోర్టు నిరాకరించింది. మరికొన్ని గంటల్లో పులివెందుల జడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. అలాంటి వేళ ఈ ఎన్నికల్లో పోలింగ్ బూత్‌ల మార్పుపై జోక్యం చేసుకోవాలంటూ వైసీపీ నేత, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం ఏపీ హైకోర్టు విచారణకు స్వీకరించింది. ఈ జడ్పీటీసీ ఎన్నికల్లో ఆరు పోలింగ్ బూత్‌లు మార్చాలంటూ లేళ్ల అప్పిరెడ్డి తన పిటిషన్‌లో స్పష్టం చేశారు. అయితే మరికొన్ని గంటల్లో పోలింగ్ జరుగుతుందని హైకోర్టుకు ఎన్నికల సంఘం తరపున న్యాయవాదులు స్పష్టం చేశారు. అంతేకాదు.. ఎన్నికల ప్రక్రియ సైతం ప్రారంభమైందని కోర్టుకు వారు వివరించారు. ఈ నేపథ్యంలో ఏపీ హైకోర్టు పై విధంగా కీలక నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి వైఎస్ఆర్ కడప జిల్లాలోని పులివెందుల్లో జరగనున్న జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తి చేసినట్లు జిల్లా ఉన్నతాధికారులు వెల్లడించారు. సోమవారం పులివెందుల్లో ఉన్నతాధికారులు మాట్లాడుతూ.. మండల కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్సులు,

బ్యాలెట్ పేపర్లుతోపాటు ఇతర పోలింగ్ సామాగ్రి చేరుకున్నాయని వివరించారు. మంగళవారం పులివెందుల జడ్పీటీసీ పరిధిలోని ఆరు గ్రామ పంచాయతీల పరిధిలోని 15 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ జరగనుంది. మొత్తం 10,601 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.

ఈ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు మొత్తం 100 మంది ఎన్నికల అధికారులు, సిబ్బందిని వినియోగించనున్నారు.

## అదుపు తప్పి బోల్తాకొట్టిన కారు.. ఒకరి మృతి

### - పలువురికి గాయాలు

**దగదరి (నెల్లూరు), ఆగస్టు 11, ప్రభాతవార్త :** దగదర్తి మండల ప్రాంతమైన సున్నబట్టి జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. బంధువులు ఇచ్చిన సమాచారం మేరకు.. బెంగుళూరులోని యలహంక నందు నివాసముంటున్న పినపాటి రత్నరాజు(83) తన కుటుంబ సభ్యులతో కలిసి బెంగుళూరు నుంచి తెనాలికి కారులో వెళ్తూ ఉండగా సోమవారం ఉదయం సుమారు 6.30గంటల ప్రాంతంలో నెల్లూరు జిల్లా దగదర్తి మండలంలోని జాతీయ రహదారి 16పై నెల్లూరు నుంచి కావలికి వెళ్ళె రోడ్డు నందు సున్నబట్టికి సుమారు 2 కిలోమీటర్ల ముందు రత్నరాజు ప్రయాణిస్తున్న కారుని నడుపుతున్న రత్నరాజు అల్లుడు వంశీ సదరు కారుని అతి వేగంగా అజాగ్రత్తగా నడపటం వలన కారు అదుపు తప్పి

రోడ్డు పక్కన తిరగబడగా.. అందులో ప్రయాణిస్తున్న రత్నరాజు అక్కడికక్కడే మృతి చెందగా రత్నరాజు భార్య విజయకుమారికి ఎడమ చెయ్యికి గాయం అయింది.

## పోలవరం పూర్తయితే రాష్ట్రం సస్యశ్యామలం

### - మామిడి రైతుకు ప్రత్యామ్నాయ వెసులుబాటు - రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవ్

**చిత్తూరు, ఆగస్టు 11 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే రాష్ట్రం సస్యశ్యామలం అవుతుందని రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు మాధవ్ పేర్కొన్నారు. చిత్తూరు పర్యటన నిమిత్తం వచ్చిన రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవ్ సోమవారం చిత్తూరు చాయ్ పే చర్చ, తిరంగా ర్యాలీ, కార్యకర్తలతో సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవ్ విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ జీవనాడి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 15 వేల కోట్ల రూపాయలు మంజూరు చేసిందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే సాగు, తాగు నీటితో రాష్ట్రం సస్యశ్యామలం అవుతుందన్నారు. అలాగే హంద్రీ-నీవా, గాలేరు-నగరి ప్రాజెక్టులు పూర్తి అయితే జిల్లాలో సుమారు 3 లక్షల ఎకరాల ఆయుకట్టుకు సాగు నీరు అందుతుందని ఈ మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాయలసీమలో నీటి సమస్యలను పరిష్కరించడానికి భారతీయ జనతా పార్టీ ప్రత్యేక కృషి చేస్తోందన్నారు. 118 బచావత్ ట్రిబ్యూనల్, కృష్ణా బేసిన్ స్థిరీకరణ చేస్తే రాష్ట్రానికి అదనంగా 120 టిఎంసిల నీరు రావాల్సి వుంటుందన్నారు. రాయలసీమ అభివృద్ధి చెందాలంటే ఇక్కడికి పెద్ద ఎత్తున పరిశ్రమలు రావాల్సి వుంటుందన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి అనువైన వాతావరణంను కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా వుందన్నారు. ఇప్పటికే అనంతపురంలో కియా పరిశ్రమ ఏర్పాటు అయ్యిందని, దీనికి తోటు రాయలసీమ జిల్లాల్లో ఎక్కువ పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి అవసరమైన నీటిని తీసుకురావడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా వుందన్నారు. చిత్తూరు జిల్లాలో ఈ మామిడి సీజన్‌లో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. మామిడి పల్ప్ ఇతర దేశాలకు ఎగుమతి చేయడంలో ఆంక్షలు నెలకొనడంతో దేశం నుండి మామిడి పల్ప్ విదేశాలకు తరలించడానికి వీలు లేకపోవడంతో మామిడి రైతులు ఈ సీజన్‌లో తీవ్ర నష్టాలను ఎదుర్కొన్నారన్నారు. భవిష్యత్తులో మామిడి రైతులు నష్టపోకుండా భారతీయ జనతా పార్టీ పకడ్బందీ చర్యలు తీసుకోవడానికి కృషి చేస్తోందన్నారు. మామిడి రైతులు మామిడిని వారే ప్రాసెసింగ్ చేసుకునే విధంగా భారతీయ జనతా పార్టీ కృషి చేస్తోందన్నారు. అలాగే మామిడి రైతులు అధిక దిగుబడులు సాధించడంతో పాటు వారికి పంట గిట్టుబాటు ధర అధికంగా వుండేలా తాము ప్రయత్నిస్తున్నామన్నారు. అలాగే దేశంలోనే చిత్తూరు జిల్లా పాడి పరిశ్రమకు పెట్టింది పేరుగా నిలిచిందని, పాలకు సరైన రేటు కల్పించడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుం దన్నారు. ఈ సమావేశంలో జిల్లా బిజెపి అధ్యక్షులు జగదీశ్వర్‌నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు, జిల్లా బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మచిలీపట్టణం సాహితీ మిత్రుల సంస్థ నిర్వహించిన రాష్ట్ర స్థాయి కవితల పోటీలలో విజేత డి నాగజ్యోతి శేఖం

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** డా. వి.వి. శోభ స్మారక రాష్ట్ర స్థాయి కవితల పోటీ ఫలితాలును మచిలీపట్నం సాహితీ మిత్రుల సంస్థ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ, ప్రోగ్రామ్ కమిటీ ఛైర్మన్ వారణాసి సూర్యకుమారి, భావ తరంగణి భవిష్య సోమవారం మచిలీపట్నంలో విడుదల చేశారు. ప్రపంచ శాంతి గురించి లేదా దేశభక్తి గురించి "మచిలీపట్నం సాహితీ మిత్రులు" సంస్థ కవితల పోటీ రాష్ట్రవ్యాప్త ఆన్లైన్ పోటీలను నిర్వహించింది. పోటీకి మొత్తం 64 మంది కవులు వచన కవితలు, పద్యాలు, గేయాలు, మినీ కవితలు పంపారు. ఈ పోటీలలో విజేతలుగా శ్రీమతి డి నాగజ్యోతి శేఖర్ "శిథిల స్వప్నాలు" (వచన కవిత) కాకినాడ... ప్రథమ బహుమతి. రూ.2500 డా. సూర్యదేవర రవికుమార్ "ప్రపంచ శాంతి" (పద్యాలు) గుంటూరుకు ద్వితీయ బహుమతి. రూ. 1500 ఎన్ లహరి (వచన కవిత) "శాంతి సౌరభం" హైదరాబాద్‌కు తృతీయ బహుమతిగా రూ. 1000 కోరాడ అప్పలరాజు (వచన కవిత) "అమరత్వం" అనకాపల్లికి ప్రత్యేక బహుమతి. 500 రూ.గండికోట సుధీర్ కుమార్ (వచన కవిత) "ఆనందాల విరి" నెల్లూరుకు ప్రత్యేక బహుమతి.

**ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY**
Lenin Center, Governorpet, Vijayawada - 520 002 (A.P.)

NIT No. 18/MAU61-USI0HB(OTH)/321/2025-CETT Dt : 11.08.2025

**E PROCUREMENT TENDER NOTICE**

**NAME OF WORK:** "Providing of Housekeeping, Sanitation, Pest Control Services, Technical Services and for supply of house keeping material for sanitation etc., for the building of AP High Court i.e., High Court Main Building, Annexe building, Six Temporary Court Halls Building, High Court Digitization Center building & External area at Nelapadu for a period of One year"– **Estimate Cost Rs.360.00 Lakhs.** The bid can be downloaded on AP e-procurement portal from **14.08.2025 to 29.08.2025 up to 14.00 Hrs.** Due date for submission of Bid **29.08.2025 up to 15.00 Hrs,** Technical bid opening **29.08.2025 @ 16.00 Hrs.** For further details Please refer to **www.apeprocurement.gov.in** and **www.crda.ap.gov.in.**

**E PROCUREMENT SHORT TENDER NOTICE**

NIT No.71/MAU61-ADMN0IS(APSW)/17/2025-IS Dt. 08.08.2025

**NAME OF WORK:** APCRDA-"RFP for Selection of Solution Provider to Configure, Customize, Integrate, Implement and Maintain ICT Platform for Construction Management for APCRDA and ADCL for the period of 2 years". The bid can be downloaded on AP e-procurement portal from **12.08.2025 to 20.08.2025 up to 14.00 Hrs.** Due date for submission of Bid is **20.08.2025 up to 15.00 Hrs,** Technical bid opening **20.08.2025 @ 16.00 Hrs.** For further details Please refer to **www.apeprocurement.gov.in** and **www.crda.ap.gov.in.**

Sd/- Commissioner, APCRDA, Vijayawada

ఘర్షణల వల్ల శక్తి వృథా అవుతుంది. హెచ్చుతగ్గులు వస్తాయి. ఆందోళనలు చెలరేగుతాయి. అశాంతి కలుగుతుంది.

- ఐ.జాన్సన్

# 'సర్' కొత్త సవాళ్లు!

దేశంలో 'ఓట్ల చోరీ' జరుగుతోందన్న సరికొత్త ఆరోపణలతో 'కాంగ్రెస్' పార్టీ ఎన్నికల సంఘంతో ఓ చిన్న సైజు యుద్ధమే ప్రకటించింది. బీహార్ ప్రత్యేక ఓటర్ల రివిజన్ కార్యక్రమం మొదలెట్టక ముందు, తర్వాత జరుగుతున్న తతంగాన్ని విపక్షాలు ఏ విధంగానూ అంగీకరించలేకపోతున్నాయి. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ 'ఓట్ల దొంగతనం' విషయమై తీవ్ర ఆరోపణలకు కొనసాగింపుగా ఇప్పుడు 'ఓటు చోరీ' వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. ఓటర్ల డిజిటల్ జాబితాలు బయటపెట్టాలని డిమాండ్ చేసిన నేపథ్యంలోనే ఈ వెబ్‌సైట్ రూపకల్పన జరిగింది. 'ఓటు చోరీ' వ్యవహారాన్ని బట్టబయలు చేయడం చాలా కీలకమంటూ రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా వీడియోను సమస్త ప్రజానీకానికి అందేలా విడుదల చేశారు. గత పదేళ్ల ఎలక్ట్రానిక్ ఓటర్ల జాబితాను, వాటికి సంబంధించిన వీడియో రికార్డింగ్‌లను అందించాలని కోరుతూ ఆగస్టు 8న బెంగుళూరు ఫ్రీడమ్ హాల్‌లో జరిగిన బహిరంగ సభలో రాహుల్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం బిజెపి కలిసి ఓటు అక్రమాలకు పాల్పడ్డాయని ఢంకా భజాయించి చెప్పారు. అంతకు ముందే కర్ణాటక రాష్ట్రంలోని మహదేవపురం అసెంబ్లీ సెగ్మెంట్ లెక్కలనా సరాగా చేసుకొని రాహుల్ ఢిల్లీలో పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ఇచ్చారు. తాజాగా కర్ణాటక ఎన్నికల కమిషన్ రాహుల్ గాంధీ ఆరోపణలకు సంబంధించి ఆధారాలను కోరారు. ఈ అంశంపై కాంగ్రెస్ ఢిల్లీలో పార్లమెంటు నుంచి ఇసి కార్యాలయానికి ర్యాలీ ప్రారంభించింది. రాజధాని నగరం విపక్షాల నినాదాలు, వాగ్వాదాలతో దద్దరిల్లింది. ఇండియా కూటమిలోని 25 పార్టీల ఎంపిలూ ఇందులో పాల్గొన్నారు. బిజెపి ఎలక్టోరల్ మోసాలకు పాల్పడి గెలుస్తోందన్న విషయంలో నిజనిర్ధారణ చేసే దిశగా కాంగ్రెస్ ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో డిజిటల్ ఓటరు జాబితా కోసం ఎన్నికల సంఘానికి ఎక్కడికక్కడ విజ్ఞప్తుల ద్వారా జాబితాలను పరిశీలించే కార్యక్రమాన్ని రూపొందించింది. అన్ని రాష్ట్రాలు ఇదే కార్యాచరణలోకి మళ్లాయి. ఎన్నికల సంఘంతో భేటీకి అనుమతి ఉంది. కానీ ఎంపీలు ర్యాలీగా వెళ్లేందుకు పోలీసుల సమ్మతి లేదు. దాంతో రాహుల్ గాంధీతోసహా మల్లిఖార్జున ఖార్గే, ప్రియాంక గాంధీ ప్రధాన ప్రతిపక్ష ఎంపీలు, విపక్ష భాగస్వామ్య పార్టీల ఎంపీలను అదుపులోకి తీసుకున్నారు. 'ఓటు చోరీ' అంశానికి కాంగ్రెస్ అనుకున్నంత ప్రచారానికి ఎన్నికల సంఘమే అవకాశమిస్తోంది. ఎన్నికలు దేశం గుండె చప్పుడని, అలాంటి పరిస్థితుల్లో ఒక్క ఓటు దొంగి లించబడినా అది ప్రజాస్వామ్యం గొంతు నొక్కడమేనని రాహుల్ స్పష్టంగానే విమర్శించారు. దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యానికి నష్టంవాటిల్లుతోంటే కూటమి ఎంపీలు ఊరుకోబోమని చెప్పారు. రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందంటూ ప్రజల్ని చైతన్యపరిచే బాధ్యతను రాహుల్ గాంధీ తీసుకున్నారు. డిజిటల్ ఓటర్ల జాబితాను ఎందుకు తొక్కి పడుతున్నారు? నకిలీ ఓట్ల నమోదు సాకుతో అసలు సిసలైన ఓటర్ల ఓట్లను ఎందుకు తొలగించే ప్రయత్నం చేస్తున్నారు.ఇవీ రాహుల్ ప్రశ్నలు. దశాబ్దం కిందట బ్యాలెట్ పత్రాలతో ఎన్నికలు జరిగినప్పుడు మంది బలంతో రిగ్గింగ్, పోలింగ్ బూత్‌లు ఆక్రమించడం వంటి ఆరోపణలు ఉండేవి. వాటిలో ఏ మాత్రం లోపం జరిగిందని భావించినా ఎన్నికల అధికా రులు రీపోలింగ్‌కు ఆదేశించి, ఎన్నికలు సజావుగా జరిపించామని అనిపిస్తుంటారు. ఎప్పుడైతే ఎలక్ట్రానిక్ ఓటింగ్ సిస్టం వచ్చిందో అప్పటి నుంచి ఎన్నికలపై ఎన్నో సందేహాలు ఉన్నాయి. వాటిని సందేహించడంలో ఎవరూ తక్కువ వారు కాదు. వారెవరికీ మినహాయింపులు లేవు. గెలిచిన వారు ప్రజాస్వామ్యం గెలిచిందని సంబరపడితే, ఓడిన వారు ఇవిఎంలలో లోపమని ఆరోపణలు చేయడం సర్వసాధారణమే. ఎప్పుడో ఒకప్పుడు ఏదో ఒక సంద ర్భంలో అన్ని పార్టీల వారూ ఇలాంటి మీమాంసలకు అర్థం తెలుసుకోవాలనుకుంటుంటారు. బీహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ కార్యక్రమం (ఎస్ఐ ఆర్) ప్రక్రియపై సుప్రీం కోర్టు జోక్యం చేసుకుని ఎన్నికల కమిషన్‌ను సున్నితంగా మందలించింది. దాదాపు 65 లక్షల ఓటర్లు అక్కడ లేరని వారి కార్డులు తీసేయడాన్ని ఇప్పటికీ విపక్షాలు దుయ్యబడుతున్నాయి. బెంగళూరులో నోరెత్తగానే ఎన్నికల సంఘం రాహుల్ గాంధీ ఆరోపణల్లో నిజాయితీ ఉంటే తాను చేసే వాదనలను ధృవీకరించే అధికార ప్రకటనపై రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్ట్రానిక్ రూల్స్ 20(బి)ప్రకారం ప్రమాణ పత్రాలపై సంతకం చేయాలని రాహుల్‌కు సవాల్ విసరారు. ఇలాంటి ఆరోపణలపై ఈసి ఈ విధంగా స్పందించడం ఇదే మొదటిసారి కాకపోవ చ్చు. కాని మహదేవ్‌పూర్‌లో నకిలీ ఓట్ల, నకిలీ చిరునామాలు, ఒకే చిరునామాపై వందలకొద్దీ ఓటర్ల నమోదు వంటి అంశాలపై రాహుల్ గాంధీ పూర్తి ఆధారాలతో ఎన్నికల సంఘానికి వివరాలిచ్చినా సింపుల్‌గా కాదంటూ చాలా పెద్ద మొత్తంలో దొంగ ఓటర్లను తేల్చి చెప్పారు. వీటన్నిటినీ తగు ఆధారాలతో చూపెట్టినా ఎన్నికల సంఘం పెద్దగా పట్టించు కోవడం లేదు. ఇంతేగాక ఇసి విచిత్రమైన వాదనలు చేస్తోంది. గల్లంతైన ఓటర్ల జాబితా ప్రచురించాలనే నిబంధన ఏదీ లేదని ఎన్నికల సంఘం వాదిస్తోంది. తమ ఓట్ల తొలగింపు జరిగినా ఓటరుకు ఎలాంటి హక్కు లు ఉండవన్న రీతిలో ఎన్నికల సంఘం అడ్డగోలుగా వాదిస్తోంది. ఏది సహేతుకమో, ఏది అహేతుకమో తేల్చా ల్సింది సుప్రీంకోర్టులోనే. ఆందోళనలు ఓ హెచ్చరిక మాత్రమే.

జీవితం ఒక పాఠశాల వంటిది. ఇక్కడ ప్రతి బాధ, ప్రతి హృదయ విదారకత మనకు అమూల్యమైన పాఠాన్ని నేర్పుతుంది.



స్వామి వివేకానంద

చదువులో ఆనందాన్ని పొందితే, జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకుంటావు.



మహాత్మ గాంధీ

## ప్రజావాక్కు



### నియమావళి అతిక్రమిస్తే శిక్షే

భారత ప్రధానమంత్రి మన జాతీయ జెండాకు ప్రాధాన్యత కల్పించటానికి 'హర్‌ఘర్ తిరంగా' నినాదంతో పౌరులను చైతన్య పరచటానికి 2022వ సంవత్సరంలో జాతీయ పతాక నియమావళి నిబంధనలను సరళీకృతం చేసి పౌరులందరూ ఎల్లవేళలా తమ తమ ఇళ్లపై జెండా ఎగరేసుకోవటానికి అవకాశం కల్పించారు. అనేకమంది పతాక నియమావళిని అతిక్రమిస్తున్నారు. నేడు చాలా మందిఇళ్లపై పీలికలు అయిపోయిన,వెలిసిపోయిన, మాసిపోయిన, మట్టికొట్టుకుపోయిన జెండాలు దర్శనం ఇస్తున్నాయి.పౌరులు జాతీయ పతాకానికి ఇవ్వవలసిన గౌరవంఇవ్వక బాధ్యతమరచి ప్రవర్తిస్తున్నారు.జాతీయ పతాక నియమావళి అతిక్రమిస్తే అపరాధ రుసుముతోపాటు మూడేళ్ల కారగార శిక్ష విధించే అవకాశం ఉంది.

- కప్పగంతు వెంకట రమణమూర్తి, సికింద్రాబాద్

### తారు రోడ్లు వేయాలి

**భారత** ప్రభుత్వం ప్రతి వీధికి, ప్రతి నగరానికి ముఖ్యంగా ప్రతి మారుమూల గ్రామానికి తారు రోడ్లు వేయాలి. ప్రస్తుతం మారుమూల గ్రామాలకు రోడ్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు లేక డోలిలో ఎంతో చెమటోడ్చి పట్టణాలకు వెళ్లే పరిస్థితి ఉంది. ప్రస్తుతం ప్రభుత్వ నగర వీధుల్లో , గ్రామాల్లో సిమెంట్ రోడ్లు వేస్తున్నారు. కానీ సిమెంటు రోడ్లను మంచినీరు కనెక్షన్‌కోసం పైప్‌లైన్ కోసం సిమెంట్ రోడ్లు తొవ్వుతున్నారు. పైగా సిమెంట్ రోడ్ వేయడానికి ఖర్చు అవుతుంది. కొత్తగా తారు రోడ్ వేయాలి.

- డి చాంద్ బాషా, కర్నూలు

### ముందస్తు హెచ్చరిక వ్యవస్థ లేకపోవడం..

ప్రతి సంవత్సరం వర్షాకాలంలో భారత్‌లోపలు రాష్ట్రాలు భారీ వరదలకు గురవుతున్నాయి. ఇటీవలి ఉత్తరాఖండ్ రాష్ట్రంలోసంభవించిన ఘోరమైన వరదలు ప్రజల ప్రాణాలు, ఆస్తులకు తీవ్ర నష్టం కలిగించాయి. వరదల తీవ్రత, తరచుగా సంభవించే విపత్తులు పెరుగుతున్న నేపథ్యంలో, దేశానికి సమగ్రం, కఠినం,శాస్త్రీయ వరద నిర్వహణ వ్యవస్థ అత్యవసరమైంది. ఇప్పుడు పట్టణప్రాంతాలలో అనియంత్రిత నిర్మాణాలు,నదుల సహజప్రవాహానికి అవరోధాలు, వంటి కారణాలతో వరదలు మరింత విధ్వంసకరంగా మారుతున్నాయి.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### రాహుల్ గాంధీ ఆరోపణలు ఆలోచించాల్సిందే?

**లోక్‌సభలో** ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గురువారం నాటి మీడియా సమావేశంలో, దేశంలో భారీగా ఓటింగ్ మోసం జరుగుతోందని, ఎన్నికలను తప్పుదారి పట్టించడానికి ఎన్నికల సంఘం (ఈసీ)బీజేపీతో చేతులు కలిపిందని సంచలన ఆరోపణలు చేశారు. 'డెమొక్రసీ డిస్ట్రాయ్డ్' అనే శీర్షికతో రాహుల్ గాంధీ ఇచ్చిన ప్రెజెంటేషన్‌లో బూత్ స్థాయిలో ఎన్నికల ఫ్రాడ్ ఎలా జరిగిందో వివరించారు. రాహుల్ వెల్లడించిన వివరాలను పరిశీలిస్తే కర్ణాటకరాష్ట్రం బెంగుళూరులోని 'మహదేవ్ పుర' నియోజకవర్గంలో జరిగిన వ్యవహారాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి ఓటర్ల జాబితాలో 40,900 బూటకపు చిరునామాలు ఉన్నాయని రాహుల్ రుజువులతో సహా నిరూపించారు. నెలలు తరబడి డేటా అనలైజ్ చేసిన తర్వాతే తాము ఈ ఆధారాలు చూపిస్తున్నామన్నారు.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### అసెస్మెంట్ బుక్స్ వల్ల ఇబ్బందులున్నాయి

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు తమ పరీక్షలను అసెస్మెంట్‌బుక్స్‌లో నిర్వహించాలని నిర్ణయించి పుస్తకాలను సిద్ధం చేసి పాఠశాలలకు చేర్చింది. సంవత్సరం పాటు జరిగే పరీక్షలు అన్నీ ఆ పుస్తకాల్లోనే రాయవలసి ఉంటుంది. అయితే అస్సెస్మెంట్ బుక్స్‌లోరాస్తే అనేక సమస్యలు తలెత్తుతున్నాయని ఉపాధ్యాయులు చెబుతున్నారు. 2025-2026 విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఈ నెల 11వ తేదీ నుండి నిర్వహించే ఫార్మేటివ్ అసెస్మెంట్ 1, తదుపరి పరీక్షలకు సంబంధించి నూతనంగా విద్యాశాఖ ప్రవేశపెట్టిన అస్సెస్మెంట్ బుక్స్‌లోరాయాల్సి ఉంటుంది. ఒకే బుక్‌లో ఎఫ్.ఏ 1, ఎఫ్.ఏ 2 పరీక్షల ప్రశ్నలకు సంబంధించిన జవాబులుంటాయి. ఇవే ప్రశ్నలు తిరిగి ఎస్.ఏ 1 కి వస్తాయి.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

### ప్రపంచీకరణలో పలుచబడుతున్న ట్రంప్

**అమెరికా** అధ్యక్షుడు ఒక చపల చిత్తుడు క్షణానికి ఒక మాట మాట్లాడతాడు. విచిత్ర ప్రవర్తన,ఎప్పుడ ఏం మాట్లాడుతాడో ఆయనకే తెలియదు.ఆయన ఆకారం, చేష్టలు చూస్తుంటే వానరమే నయమనిపిస్తుంటుంది. పటిష్టమైన భారత ఆర్థిక వ్యవస్థను చూసి,అరగంటలోపే ఆపరేషన్‌సిందూర్ పేరుతో పాకిస్థాన్ ఉగ్రమూకలను మట్టి కరిపించిన భారత రక్షణశక్తినిచూసి, సర్పం' లా తయారౌతాడు ట్రంపు.

-డా.దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

మనవి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# జీవ ఇంధన విప్లవంతో దేశానికి కొత్త దిశ!

***జీవ ఇంధనాల రంగంలో భారత దేశం సాధించిన పురోగతి ఆశాజనకంగా ఉంది. పర్యావరణ పరిరక్షణ, ఇంధన భద్రత, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలం చేకూర్చడంలో జీవ ఇంధనాలు ఒక ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ప్రభుత్వ దృఢమైన విధానాలు, ఇథనాల్ మిశ్రమాన్ని పెంచాలనే లక్ష్యం, వ్యవసాయ వ్యర్థాల వినియోగంపై దృష్టి పెట్టడంవంటి చర్యలు భారతదేశాన్ని ఒక జీవఇంధన కేంద్రంగా మారుస్తున్నాయి. సవాళ్లను అధిగమించడానికి నిరంతర సాంకేతిక ఆవిష్కరణలు, ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యాలు, దీర్ఘకాలిక వ్యూహాలు అవసరం.జీవ ఇంధనా లను కేవలం ఒక ప్రత్యామ్నాయ ఇంధన వనరుగాకాకుండా భారతదేశ స్థిరమైన, పర్యావరణ అనుకూల భవిష్యత్తుకు పునాదిగా భావించవచ్చు. ఈ విధానాల కొనసాగింపుతో భారతదేశం తన జీవ ఇంధన విప్లవం ద్వారా ప్రపంచానికి ఒక మార్గదర్శిగా నిలబడుతుందనడంలో సందేహం లేదు.***

డి. జె. మోహన రావు

ప్రపంచం ప్రస్తుతం రెండు ప్రధాన సవాళ్లను ఎదుర్కొంటోంది. అవి వాతావరణ మార్పు, ఇంధన భద్రత. శిలాజ ఇంధనాల వినియోగం వల్ల పెరిగే కర్బన ఉద్గారాలు పర్యావరణానికి తీవ్ర నష్టాన్ని కలిగిస్తుండగా అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరల అస్థిరత ఆర్థిక వ్యవస్థలకు సవాలుగా నిలుస్తోంది. ఈ నేపథ్యంలో, భారతదేశం జీవ ఇంధనాల వినియోగాన్ని ఒక వ్యూహాత్మక పరిష్కారంగా చూస్తోంది. జీవ ఇంధనాల ద్వారా స్వయం సమృద్ధిని సాధించడం, పర్యావరణాన్ని పరిరక్షించడం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వంటి బహుళ లక్ష్యాలను సాధించాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుంది. భారతదేశం తన ఇంధన అవసరాల కోసం దాదాపు 85 ముడి చమురును దిగుమతి చేసుకుంటుంది. ఇది దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర భారాన్ని మోపడంతో పాటు, అంతర్జాతీయ రాజకీయ ఉద్రిక్తతలు, ముడి చమురు ధరల హెచ్చుతగ్గులకు భారత దేశాన్ని ప్రభావితం చేస్తుంది. జీవ ఇంధనాల వినియోగాన్ని పెంచడం ద్వారా శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించడం సాధ్యమవుతుంది. ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వాన్ని ఇవ్వడమే కాకుండా ఇంధన రంగంలో స్వయం సమృద్ధిని సాధించడానికి దోహదపడుతుంది. ఇది భారతదేశ జాతీయ భద్రతకు కూడా చాలా కీలకం. ఎందుకంటేఇంధన సరఫరాలో విఘాతం కలిగినప్పుడు తలెత్తే సంక్షోభాలను సమర్థవంతంగా ఎదుర్కోగలుగుతుంది. భారత ప్రభుత్వం జీవ ఇంధన రంగ అభివృద్ధికి ఒక స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను రూపొందించింది. 2018లో విడుదల చేసిన జాతీయ జీవ ఇంధన విధానం ఈ రంగంలో ఒక ముఖ్యమైన మలుపు. ఈ విధానం ప్రధాన లక్ష్యాలను చూస్తే పెట్రోల్‌లో ఇథనాల్ మిశ్రమం చేసే కార్యక్రమాన్ని 2025 నాటికి 20కి పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. గతంలో 2030గా ఉన్న ఈ లక్ష్యాన్ని జీవ ఇంధనాల ప్రాముఖ్యతను గుర్తించి,ప్రభుత్వం ముందుకు జరిపింది. 2014 నాటికి కేవలం 1.5 ఉన్న ఇథనాల్ మిశ్రమం ప్రస్తుతం 12కు పైగా చేరుకుంది. జీవ ఇంధనాల ఉత్పత్తికి ఆహారేతర పంటలు, పాడైపోయిన ఆహార ధాన్యాలు, మిగులు ధాన్యం, చెరకు పిప్పి, ఉపయోగించిన వంట నూనె వంటి వాటిని ఉపయోగించడానికి ఈ విధానం అనుమతినిచ్చింది. ఈ విధానం ఆహార భద్రతకు భంగం కలగకుండా చూస్తుంది. వ్యవసాయ వ్యర్థాలైన వరి గడ్డి, గోధుమ గడ్డి, చెరకు పిప్పి వంటి వాటి నుండి రెండో తరం ఇథనాల్ ఉత్పత్తిని ప్రోత్సహించడానికి భారీ పెట్టుబడులు, ఆర్థిక ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందిస్తోంది. ఇది రైతుల ఆదాయాన్ని పెంచడంతో పాటువ్యవసాయ వ్యర్థాల కాల్చివేత వల్ల కలిగే వాయు కాలుష్యాన్ని కూడా నివారిస్తుంది. ఉపయోగించిన వంట నూనె నుండి బయో డీజిల్ ఉత్పత్తిని ప్రోత్సహించడానికి ఎస్ఎటిఎటి (సరసమైన రవాణా వైపు స్థిరమైన ప్రత్యామ్నాయం) పథకాన్ని ప్రవేశ



పెట్టింది. దీని ద్వారా ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు బయో డీజిల్‌ను సేకరించి రవాణా రంగంలో వినియోగిస్తున్నాయి. భారతదేశం జీవ ఇంధన రంగంలో గణనీయమైన ప్రగతిని సాధించింది. ఇథనాల్ ఉత్పత్తి సామర్థ్యం గణనీయంగా పెరిగింది. ఈ పురోగతి అనేక సానుకూల ఫలితాలను ఇస్తోంది. పర్యావరణ ప్రయోజనాలను చూస్తే పెట్రోల్‌లో ఇథనాల్ మిశ్రమం చేయడం ద్వారా కార్బన్ మోనాక్సైడ్, హైడ్రోకార్బన్ వంటి కాలుష్య కారకాల ఉద్గారాలు తగ్గుతాయి. ఇది వాయు కాలుష్యాన్ని తగ్గించి ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇంకా రైతులకు కొత్త మార్కెట్లు సృష్టించాయి. ఎలా అంటే ఇథనాల్ ఉత్పత్తి కోసం మిగులు చెరకు, మొక్కజొన్న, పాడైపోయిన ధాన్యాలను ఉపయోగించడం వల్ల రైతులకు అదనపు ఆదాయం లభిస్తుంది. ఇది వ్యవసాయ రంగానికి కొత్త ఉపాధి అవకాశాలను కల్పిస్తుంది. అంతేకాక విదేశీ మారక ద్రవ్యం ఆదా అవుతుంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఇథనాల్ మిశ్రమం ద్వారా సుమారు రూ. 22,600 కోట్ల విదేశీ మారక ద్రవ్యం ఆదా అయింది. ఇథనాల్ మిశ్రమం పెరిగే కొద్దీ ఈ ఆదా మరింత పెరుగుతుంది. వ్యర్థాల నుంచి సంపద సృష్టి కూడా సాధ్యం అవుతుంది. వ్యవసాయ వ్యర్థాలు, పురపాలక వ్యర్థాలు, పశువుల పేడ నుండి జీవ ఇంధనాలను ఉత్పత్తి చేయడం ద్వారా వ్యర్థాల నిర్వహణ సమస్యకు ఒక సమర్థవంతమైన పరిష్కారం లభిస్తుంది. జీవ ఇంధన రంగంలో గణనీయమైన పురోగతి ఉన్నప్పటికీ కొన్ని సవాళ్లు ఉన్నాయి. వాటిని అధిగమించడం భవిష్యత్తు వృద్ధికి కీలకం. ఇథనాల్ ఉత్పత్తికి అవసరమైన ముడిపదార్థాల సరఫరాను స్థిరంగా కొనసాగించడం ఒక సవాలు. ఆహార పంటలకు, ఇంధన పంటలకు మధ్య సమతుల్యతను పాటించడం అవసరం. దీనికి పరిష్కారంగా రెండవ, మూడవ తరం జీవ ఇంధనాల ఉత్పత్తిని పెంచడంపై దృష్టి పెట్టాలి. ఈ జీవ ఇంధనాల ఉత్పత్తికి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధన అభివృద్ధికి భారీ పెట్టుబడులు అవసరం. ప్రభుత్వంతో పాటు ప్రైవేటు రంగం నుంచి కూడా పెట్టుబడులను ఆకర్షించాల్సిన అవసరం ఉంది. జీవ ఇంధన పంటలైన చెరకు, మొక్కజొన్న సాగుకు అధిక నీటి వనరులు అవసరం. దేశంలో ఇప్పటికే ఉన్న నీటికొరత సమస్యను దృష్టిలో ఉంచుకొని నీటి వినియోగం తక్కువగా ఉండే పంటలపై దృష్టి సారించాలి. జీవ ఇంధనాల రంగంలో భారత దేశం సాధించిన పురోగతి ఆశాజనకంగా ఉంది. పర్యావరణ పరిరక్షణ, ఇంధన భద్రత, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలం చేకూర్చడంలో జీవ ఇంధనాలు ఒక ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ప్రభుత్వ దృఢమైన విధానాలు, ఇథనాల్ మిశ్రమాన్ని పెంచాలనే లక్ష్యం, వ్యవసాయ వ్యర్థాల వినియోగంపై దృష్టి పెట్టడంవంటి చర్యలు భారతదేశాన్ని ఒక జీవఇంధన కేంద్రంగా మారుస్తున్నాయి. సవాళ్లను అధిగమించడానికి నిరంతర సాంకేతిక ఆవిష్కరణలు, ప్రభుత్వప్రైవేటు భాగస్వామ్యాలు, దీర్ఘకాలిక వ్యూహాలు అవసరం.జీవ ఇంధనాలను కేవలం ఒక ప్రత్యామ్నాయ ఇంధన వనరుగాకాకుండా భారతదేశ స్థిరమైన, పర్యావరణ అనుకూల భవిష్యత్తుకు పునాదిగా భావించవచ్చు.ఈ విధానాల కొనసాగింపుతో భారతదేశం తన జీవ ఇంధన విప్లవం ద్వారా ప్రపంచానికి ఒక మార్గదర్శిగా నిలబడుతుందనడంలో సందేహం లేదు. •

# పార్టీ ఫిరాయింపులు ప్రజాస్వామ్యానికి తలవంపులు

జి. అజయ్ కుమార్

పదవులు కోసం సిద్ధాంతాలను తాకట్టు పెట్టి ప్రజల విశ్వాసాన్ని వంచించే రాజకీయ సంస్కృతి, ప్రజాస్వామ్యంలో కేవలం ఎన్నికల్లో గెలుపు మాత్రమే కాదు గెలిపించిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం కూడా చాలా ముఖ్యం. ప్రజాస్వామ్యం అనేది ప్రజల నమ్మకం మీద నిలిచే వ్యవస్థ. ఒక అభ్యర్థి ఏ పార్టీకి చెందినవాడో చూసి, అతని సిద్ధాంతాలను విశ్వసించి ఓటు వేస్తారు. కానీ ఎన్నికల తర్వాత ఆ ఎమ్మెల్యే లేదా ఎంపీ ఒక్కసారిగా మరో పార్టీకి మారిపోతే ఆ ఓటరు విశ్వాసం సన్నగిల్లుతుంది. ఇటీవల తెలంగాణలో ఈ ఫిరాయింపుల పర్వం పతకా స్థాయికి చేరింది. పార్టీ పిరాయింపులు కొత్తవి ఏమి కావు, త్రేతాయుగంలో విభీషణుడు రావణుని విడిచి శ్రీరాముని వద్దకు చేరాడు. ద్వాపరయుగంలో కర్ణుడిని శ్రీకృష్ణుడు పక్షం మార్చమని కోరినా, కర్ణుడు స్నేహబంధం కోసం తిరస్కరించాడు. అలా పురాతన కాలం నుంచే ఈ ఫిరాయింపుల పర్వం కొనసాగుతుంది. ఆధునిక కాలంలో 1967లో హర్యానాలో గయాలాల్ అనే రాజకీయ నాయకుడు ఒకే ఏడాదిలో మూడు సార్లు పార్టీ మార్చడంతో "ఆయా రామ్, గయా రామ్" అనే పదం పుట్టింది. ఇలాంటివి అడ్డుకోవడానికి 1985లో రాజీవ్ గాంధీ ప్రభుత్వం పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం తీసుకువచ్చింది. ఒక ఎమ్మెల్యే లేదా ఎంపీ తన పార్టీని విడిచిపెట్టి మరో పార్టీలో చేరితే అనర్హత వేటు తప్పదు. కానీ 2/3 వంతు గుంపుగా మారితే చట్టరీత్యా సరైనదే అనే విషయాన్ని ఈ చట్టం చెబుతుంది.ఇదే కొన్ని రాజకీయ పార్టీలకు బ్రహ్మాస్త్రంగా మారింది. ఈ నిబంధన వలన గుంపుగా ఫిరాయింపులు పెరిగిపోయాయి. ప్రభుత్వాలు అస్థిత్వాన్ని కోల్పోయే పరిస్థితులు కూడా కొన్ని సార్లు ఏర్పడ్డాయి. అసోసియేషన్



ఆఫ్ డెమొక్రాటిక్ రిఫార్మ్స్ నివేదిక ప్రకారం 2016 నుంచి 2021 సంవత్సరాల మధ్య కాలంలోసుమారు 443 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారారు. వీరిలో అధిక శాతం అధికార పార్టీలలో చేరారు. కర్ణాటక, మధ్యప్రదేశ్,మహారాష్ట్ర, గోవా, మణిపూర్‌లలో ప్రభుత్వాలు కూలిపోయాయి. ఈగణాంకాలు ప్రజాస్వామ్యాన్ని, ఓటరును అపహాస్యం చేసేలా ఉన్నాయి. ఇది ప్రజాస్వామ్య ఉనికిని ప్రశ్నార్థకం చేసేలా వుంది. ఇటీవల బిఆర్ఎస్ పార్టీ నేతలు పార్టీ మారారు. ఈ సందర్భంలో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవాయ్ ఫిరాయింపులను నిలువరించలేకపోతే ప్రజాస్వామ్యానికి నష్టం కలుగుతుందని వ్యాఖ్యానించారు. అలాగే స్పీకర్‌ను 3 నెలల్లో నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. ఓటర్ల విశ్వాసం దెబ్బతింటుంది. ఎన్నికల్లో ఇచ్చిన తీర్పు వక్రీకరించబడుతుంది. ప్రజాస్వామ్యం వ్యక్తిగత ప్రయోజనాలకు బానిసఅవుతుంది. అభివృద్ధి మరుగున పడుతుంది. చట్టాన్ని కఠినతరం చేయాలి. పార్టీ మారిన వారిని వెంటనే అనర్హులను చేయాలి. అలాగే తప్పనిసరిగా ఉపఎన్నికలు నిర్వహించి ఫిరాయించిన నేత మళ్లీ ప్రజల తీర్పు పొందేలాచేయాలి. ఓటర్లు ఇలాంటి నేతలకు బలమైన గుణపాఠం చెప్పాలి.వ్యక్తుల కన్నా సిద్ధాంతాలకు విలువ ఇవ్వాలి. అలా అయితే ప్రజాస్వామ్యం బలపడుతుంది మంచి పరిపాలన అందించబడుతుంది. ప్రజాస్వామ్యానికి నిజమైన బలం ఓటు పవిత్రలో ఉంది. ఫిరాయింపులు ఈపవిత్రతను కలుషితం చేస్తున్నాయి. ఓటరును అపహాస్యం చేస్తున్నాయి. అలాంటి వాటిని చట్టపరమైన చర్యలతో పాటు విచక్షణతో కూడిన ఓటరు తీర్పు మాత్రమే ఆపగలదు. స్వార్థంకోసం పార్టీలు మారే రాజకీయ నాయకులను భవిష్యత్‌లో ఎన్నికల్లో పోటీకి అనర్హుడిగా ప్రకటిస్తేనే ఇలాంటి వాటికి శాశ్వత పరిష్కారం దొరుకుతుంది. నమ్మకంతో ఓటు వేసిన ప్రజలను వంచించడం ప్రజాస్వామ్యానికే పెనుప్రమాదం. •

# బ్లూ ఎకానమీతో దేశ సుస్థిరాభివృద్ధి!

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

రెండువేల ముప్పై నాటికి భారత భవ్య వెలుగులకు ముఖ్యమైన 6వ అంశంగా బ్లూ ఎకానమీ (నీలి ఆర్థిక వ్యవస్థ) దోహదపడాలని భారత ప్రభుత్వ సైన్స్, టెక్నాలజీ, ఎర్త్ సైన్సెస్ మంత్రిత్వశాఖ లక్ష్యంగా నిర్ణయించుకోవడం ముదావహం. 2010లో గుంటర్ పౌలీ రచించిన ది బ్లూ ఎకానమీ 10 ఇయర్స్, 100 ఇన్నోవేషన్స్, 100 మిలియన్ జాబ్స్ అనే పుస్తకం ద్వారా బ్లూ ఎకానమీ గూర్చి ప్రస్తావన చేశారు. ప్రపంచవ్యాప్తంగా సముద్ర జలాలు సాలీనా 5 ట్రిలియన్ల అమెరికన్ డాలర్ల వ్యాపారం చేయడం జరుగుతున్నదని, 2032 నాటికి 10 ట్రిలియన్లకు చేరుతుందని అంచనా వేస్తున్నారు. విశ్వవ్యాప్తంగా 350 మిలియన్ల ప్రజలు మత్స్య పరిశ్రమతో జీవనోపాధి పొందుతున్నారు. 2025 నాటికి 34 శాతం ముడి చమురు తీర ప్రాంతాల ద్వారా లభిస్తుంతుందని అంచనా. ఆక్వాకల్చర్ పరిశ్రమ ద్వారా 50శాతం సముద్ర ఆహారం దొరుకుతున్నదని విశ్లేషిస్తున్నారు. మత్స్య పరిశ్రమ ఉత్పత్తులు పెంచడానికి చేస్తున్న ప్రయత్నాలను 'నీలి విప్లవం లేదా బ్లూ రెవల్యూషన్'గా పిలుస్తారు. దేశ ఆర్థికాభివృద్ధి పెరుగుదల, జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, ఉద్యోగ ఉపాధుల కల్పన, ఆరోగ్యకర సముద్ర జీవ వ్యవస్థలు వంటి లక్ష్యాలను అధిగమించడానికి సముద్ర వనరులను సుస్థిరాభివృద్ధికి వినియోగించడాన్నినీలి ఆర్థిక వ్యవస్థ లేదా బ్లూ ఎకానమీ అని నిర్వచిస్తారు. సముద్రాల ఆరోగ్యాన్ని రక్షించుకుంటూనే మహా సాగరాల వనరులను మానవాళి సుస్థిరాభివృద్ధికి, ఉత్పత్తులను పెంచకపోవడానికి బ్లూ ఎకానమీ దోహదపడుతుంది. సమాజాభివృద్ధికి సుస్థిర సముద్ర శక్తిని వినియోగించడం, మత్స్యపరిశ్రమ ఉత్పత్తులను పెంచుకోవడం, సముద్ర ఉపరితల రవాణాను సమర్థవంతంగా వాడుకోవడం, సముద్ర తీరాలను పర్యాటక పరిశ్రమలుగా వాడుకోవడం, కార్బన్ ఉద్గారాలను సముద్ర జలాలు శోషణం చేసుకోవడం, వ్యర్థ జలాల నిర్వహణ లాంటి అంశాలు బ్లూ ఎకానమీ పరిధిలోకి వస్తాయి. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు కలిగేలా సముద్రాలను, తీరప్రాంతాలను సమర్థవంతంగా, నవ్య ఆవిష్కరణలతో పర్యావరణ హితంగా వినియోగించుకోవడమే బ్లూ ఎకానమీ అని అర్థం చేసుకోవాలి. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో 14వ అంశంగా 'సుస్థిరాభివృద్ధిలో సముద్ర వనరులు అనబడే విషయాన్ని తీసుకున్నారు. భూగోళ ఉపరితలంలో 75 శాతం జలాలతో ఆక్రమించబడి, 97 శాతం జలం సముద్రాల రూపంలోనే ఉండడం మనకు తెలుసు. ప్రపంచవ్యాప్తంగా విడుదల అవుతున్న కార్బన్ డై ఆక్సైడ్‌లో 30 శాతం వరకు సముద్రాలు శోషణం చేసుకుంటూ జీవ వ్యవస్థను కాపాడుతూ భూతాపాన్ని తగ్గిస్తున్నాయి. ప్రపంచ జిడిపిలో 35 శాతం సముద్ర వనరుల నుంచే రావడం జరుగుతున్నది. ఆదాయ వనరులుగా, ఉద్యోగ ఉపాధులను కల్పిస్తూ మానవాళి జీవన ప్రమాణాలు పెరగడానికి సముద్రాలు సహకరిస్తున్నాయి. ఆహార భద్రతకు, తరగని శక్తి ఉత్పత్తులకు, నూతన ఔషధాల తయారీకి, ప్రోటీన్ ఆహారం అందించడానికి, సముద్ర గర్భం లోంచి ఖనిజ లవణాలను పొందడానికి, దేశ భద్రతకు సముద్ర వనరులు ఉపకరిస్తున్నాయి. రాబోయే రోజుల్లో సముద్రాలను సన్‌రైజ్ సెక్టార్‌గా కూడా పరిగణించడం జరుగుతుందని ఆశిస్తున్నారు. చమురు అక్రమ రవాణా, ప్రమాదకర ఆయుధాల రవాణా, సముద్రాలు ఉగ్రవాద



కేంద్రాలుగా మారడం, మానవ అక్రమ రవాణా, స్మగ్లింగ్ లాంటి అంశాలు సముద్ర జలాలతో ముడిపడి ఉంటాయి. ప్రతి ఏటా సునామీలు, తుఫాన్లు, హరికేన్లు, టైకూన్స్ లాంటి ప్రకృతి విపత్తులతో లక్షలాది మంది మానవాళి ఉపాధిని కోల్పోతున్నారు. మానవ ప్రేరేపిత చమురు లీకేజ్, వాతావరణ మార్పులతో సముద్ర ఆరోగ్యం దెబ్బతింటున్నది. వాతావరణ ప్రతికూల మార్పులతో సముద్ర ఉష్ణోగ్రతలు, ఆమ్ల గుణం, జల ప్రాణుల మనుగడ సమస్యలు లాంటివి పెరగడం నిరంతరం జరుగుతూనే ఉందని మరువరాదు. మురికి నీరు, వ్యవసాయ వ్యర్థాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్ర జలాలతో కలిసి తీవ్ర కాలుష్యానికి కారణం అవుతున్నాయి. సముద్ర వనరులను స్వార్థ ప్రయోజనాలకు దుర్వినియోగం చేయడంతో మహా సముద్రాల సహజ ఆరోగ్యం ప్రశ్నార్థకంగా మారుతున్నట్లు గమనిస్తున్నాం. భారత ప్రభుత్వం నీలి విప్లవం లేదా బ్లూ రెవల్యూషన్ పేరుతో సముద్ర ఆహారం, ఆక్వాకల్చర్ పరిశ్రమలను పెంచడానికి నీలి కాంతి మిషన్‌ను 7వ పంచవర్ష ప్రణాళికలో (1985-90) ప్రవేశ పట్టడం జరిగింది. మత్స్య పరిశ్రమను ప్రోత్సహిస్తూ మత్స్యకార వర్గాన్ని కాపాడే ప్రయత్నాన్ని నీలి విప్లవం పేరుతో తీసుకోవడం జరిగింది. ఇండియాలో ఆక్వాకల్చర్ పరిశ్రమ ప్రతి ఏటా గణనీయంగా పెరగడం గమనించబడుతున్నది. పర్యావరణ పరిరక్షణ, జీవ వ్యవస్థ భద్రత, సుస్థిరాభివృద్ధి దిశగా నీలి విప్లవ అడుగులు పడడం హర్షదాయకం. నీలి విప్లవ ఫలితంగా మత్స్య, ఆక్వాకల్చర్ పరిశ్రమలు విస్తరించడం జరుగుతూ పేదరిక నిర్మూలనకు దారులు పడుతున్నాయి. నేడు ఇండియాలో 4.7మిలియన్ టన్నుల చేపల ఉత్పత్తి జరుగుతూ, ప్రతి ఏటా 14.8 శాతం వృద్ధిని రికార్డు చేస్తున్నది. ప్రపంచ దేశాల్లో మత్స్య పరిశ్రమలో ఇండియా 2వ స్థానంలో నిలుస్తూ 47,000కోట్ల రూపాయల ఎగుమతులను నమోదు చేస్తున్నది. సముద్రవనరులు భారత జిడిపీలో 4 శాతం వాటాను కలిగి ఉన్నాయి. భారత ఉప ఖండానికి 9 రాష్ట్రాల్లో 7,516 కిమీ సముద్ర తీరప్రాంతం ఉండగా, 12 భారీ పోర్టులు, 200లకు పైగా మైనర్ పోర్టులు ఉన్నాయి.భారత దేశానికి 80శాతం చమురు సముద్రఉపరితల రవాణాద్వారా మాత్రమే జరగడం గమనార్హం. సాగర వనరుల వినియోగ వ్యాపారంలో పెట్టిన పెట్టుబడిలో 5రెట్ల లాభాలు వస్తాయని పరిశోధన ఫలితాలు వివరిస్తున్నాయి. లైఫ్ బిలో వాటర్ అనే 14వ అంశాన్ని ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యంగా తీసుకోవడం జరిగింది. సముద్రతీరాల్లో పవన శక్తిఉత్పత్తి, అలల శక్తి ఉత్పత్తి లాంటి పునరుత్పత్తి చేయగల శక్తి కేంద్రాలుగా మహా సముద్రాలు మానవాళికి సహజంగానే అందుబాటులో ఉన్నాయి.భారతంలో సముద్ర జలవనరులతో లక్షల కుటుంబాలు జీవనోపాధి పొందుతూ జీవన ప్రమాణాలను పెంచుకుంటున్నారు.పేదరిక నిర్మూలనలో సముద్రవనరులుప్రధాన భూమికను నిర్వహిస్తున్నాయి. డీప్ సీమిషన్‌ద్వారా సముద్ర వనరుల సులభ వినియోగానికి నూతన టెక్నాలజీలను రూపొందించడం జరుగుతున్నది. 2020 నుంచి నార్వేతో కలిసిన భారతం సుస్థిర బ్లూ ఎకానమీకి బాటలు వేస్తున్నది. సాగర్మలా ప్రాజెక్ట్ 2015 వేదికగా పోర్టుల టెక్నా లజీలో ఆధునిక మార్పులను చేయడం జరుగుతున్నది. సముద్ర వనరుల వినియోగానికి ఓ స్మార్ట్అనే పథకాన్ని ప్రవేశపెట్టారు. సముద్ర తీర జనాభా జీవన ప్రమాణాలు పెంచడానికి తీర ప్రాంతాలతో పాటు సముద్రాలను ఇంటిగ్రే టెడ్ కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ స్థాపించడం జరిగింది. బ్లూగ్రోత్ ఇనిషియేట్వ్‌లో భాగంగానేషనల్ ఫిషరీస్ పాలసీ తేవడం తెలుసు.2025నాటికి భారతంలో 10 మిలియన్ల ఉద్యోగాల కల్పన జరుగుతుందని అంచనా వేస్తూ వడివడిగా అడుగులు పడుతున్నాయి. పర్యావరణ పరిరక్షణకు లోబడి సముద్రాలను, తీరప్రాంతాలను మానవాళి సంక్షేమానికి వాడుకోవడం, సముద్ర వనరుల వినియోగంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలను వాడడం, దేశ భద్రతకు సముద్రాలను వాడుకోవడం, దేశ ఆర్థికాభివృద్ధిలో సముద్ర వనరులను భాగం చేయడం,ఉపరితల రవాణా రంగాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు సముద్రజలాల కాలుష్యాన్ని కట్టడి చేయడం భవిష్యత్తులో వేగంగా జరగాలి. •

Main tab page 111_Main tab page 111.qxd 8/11/2025 11:56 PM Page 1



## ఎంపీ ప్లాట్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎంపీ మాగుంట

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఢిల్లీలోని బాబా ఖరక్ సింగ్ మార్గ్‌లో నూతనంగా పార్లమెంట్ సభ్యుల కోసం నిర్మిస్తున్న ఎంపీ ప్లాట్స్ ప్రారంభోత్సవ సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీతో కలిసి పాల్గొన్న లోక్ సభ్ స్పీకర్ ఓంబిర్లా, కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు, గృహ, పట్టణ వ్యవహారాల కమిటీ చైర్మన్, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి.

## మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో చాగంటి పరశురాములు వర్ధంతి

### - అనాధలకు అన్నదానం

**ఒంగోలు, ప్రభాతవార్త**



పేదలి ఆకలితీరుస్తున్న శివం శరణాలయంకి దాతలు సహకారం అందించాలి. మానవతా సేవా సంస్థ చైర్మన్ మారెళ్ళ సుబ్బారావు ఒంగోలు సంతపేటలోని శివం శరణాలయం నందు చాగంటి పరశురాములు 22వ వర్ధంతి సందర్భంగా ఆయన అల్లుడు మానవతా సేవా సంస్థ చైర్మన్ మారెళ్ళ సుబ్బారావు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ శివం ఫౌండేషన్ గత నాలుగు సంవత్సరాల నుండి ప్రతి రోజు అనాధలకు పేదలకు ఒంగోలు నగరంలో శివం సంచార వాహనం ద్వారా అన్నం పెట్టి కడుపు నింపుతుందని వారికి దాతలు ఆర్ధికంగా అండగా ఉండాలని తెలిపారు. శివం ఫౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి మాట్లాడుతూ ఒంగోలు నగరంలో 300 మంది పేదలకు అన్నం పెట్టి కడుపు నింపి మానవత్వం చాటారని తెలిపారు. ఆయనకు శివం ఫౌండేషన్ తరుపున నివాళులర్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవతా సేవా సంస్థ డైరక్టర్లు తన్నీరు సురేష్, మోటుపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని పరశురాములుకి ఘనంగా నివాళులర్పించారు.

## షటిల్ విన్నర్‌ను అభినందించిన రోటరీ క్లబ్ ఆఫ్ చీమకుర్తి

**చీమకుర్తి, ప్రభాతవార్త**




విశాఖపట్నంలోని వికాస్ నగర్ ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్ అసోషియేషన్ శాప్ ఆధ్వర్యంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న అండర్ 19 బాలబాలికల రాష్ట్రస్థాయి షటిల్ బ్యాట్ మెంటైన్ పోటీలలో చీమకుర్తికి చెందిన మహమ్మద్ కారమత్ ఉల్‌హాక్ మిక్సిడ్ డబుల్స్ విన్నర్స్ గా నిలిచాడు. చీమకుర్తి ఖ్యాతిని అలానే ప్రకాశం జిల్లా ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో నిలిపినందుకు గాను రోటరీ క్లబ్ ఆఫ్ చీమకుర్తి వారు విజయం సాధించిన మహమ్మద్ కారమత్ ఉల్ హాక్‌ను అభినందించి పూలమాల, శాలువాతో అభినందించి భవిష్యత్ లో జాతీయ, అంతర్జాతీయ లెవెల్లో రాణించాలని కొనియాడారు. మహమ్మద్ కారమత్ ఉల్ హాక్‌ను తర్ఫీజ్ ఇప్పించి మంచి క్రీడాకారుని గా తీర్చి దిద్దినందుకు వారి తండ్రి కరీముల్లాని కూడా అభినందించారు. భవిష్యత్‌లో క్రీడాకారులకు సహాయ సహకారాలు, ప్రభుత్వం నుండి కాని సంస్థల నుండి గాని ఇస్తే మంచి భవిష్యత్ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంతో రోటరీ వ్యవస్థాపక అధ్యక్షుడు చెరుకూరి రఘుకిరణ్, అధ్యక్షుడు తొగటి శ్రీను, సెక్రటరీ పారెళ్ళ శ్రీనివాసరావు మరియు సభ్యులు పరాంకుశం శ్రీనివాసమూర్తి, గొల్లపూడి వెంకటరావు, మన్నం నాగరాజు, ఎం.శ్రీనివాసరాజు తదితరులు పాల్గొని ఆ క్రీడాకారుడిని అభినందించారు. భవిష్యత్‌లో అవసరమై సహాయ సహకారములు అందచేస్తామన్నారు.

## మంత్రిని కలిసిన కొండపి సొసైటీ చైర్మన్ రావెళ్ల రఘునాధ బాబు

**కొండపి, ప్రభాతవార్త**



కొండపి రైతు సహకార సంఘం చైర్మన్‌గా నియమితుల కానున్న కట్ట వారిపాలెం చెందిన టిడిపి నాయకుల రాబిళ్ళ రఘునాధబాబు సోమవారం మంత్రివర్యులు శ్రీ బాల వీరాంజనేయ స్వామిని మర్యాదపూర్వకంగా కలిశారు తనకు సొసైటీ చైర్మన్గా పదవిలో నిర్మించినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా మాత్రం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య, సీనియర్ నాయకులు ఓం చంద్రావుని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు అప్పగించిన ఈ పదవి ద్వారా రైతులకు సేవలు అందిస్తానని తెలియజేశారు, మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో టిడిపి నాయకులు వెంకట్రావు రాంబాబు పలువురు నాయకులు ఉన్నారు.

## పంచాయతీని అభివృద్ధి పథంలోకి తీసుకురండి - మంత్రి స్వామి

**కొండపి, ప్రభాతవార్త**



చిరకాలంగా కొండకు పంచాయతీకి సర్పంచ్ లేక అనేక సమస్యలతో పంచాయితీ కోణారీలు తోందని ఆయా సమస్య లను గుర్తించి పంచా యతీని అభివృద్ధిలోకి తీసుకురావాలని రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి సూచించారు. కొండపి పంచాయతీ ఇటీవల జరిగిన ఎన్నికల్లో సర్పంచ్, ఉప సర్పంచ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఎన్నిక అనంతరం తొలిసారి గా ఉప సర్పంచ్ కునంనేని వాసంతి శంకర్ టిడిపి నాయకులతో సోమవారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆయన కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొండపి పంచాయతీలో అభివృద్ధి పనుల గురించి చర్చించి వాటిపై దృష్టి సారించాలని అన్నారు. మంత్రి కలిసిన వారిలో గ్రామ టీడీపీ నాయకులు ఎన్. సుబ్బరామయ్య, రావెళ్ల రఘునాథబాబు, అద్దెపల్లి శ్రీను, ఆరికట్ల వెంకటరావు, కాశయ్య, సుదాకర్, కొండపి పంచాయితీలోని నాయకులు, మహిళలు ఉన్నారు.

## బైక్ పై నుండి పడి యువకునికి తీవ్ర గాయాలు

**బల్లికురవ, ఆగష్టు 11, ప్రభాతవార్త**



బల్లికురవ, అద్దంకి రహదారిలో సోమవారం రాత్రి మండలంలోని వల్లాపల్లి, గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అద్దంకి ఇందిరా నగర్ పోలేరమ్మ గుడి ప్రాంతానికి చెందిన వల్లెపు వేణు తీవ్ర గాయాలు పాలయ్యాడు. వ్యక్తిగత పనుల నిమిత్తం వల్లాపల్లి వచ్చి తిరిగి వెళ్లే సమయంలో ఈ ప్రమాదానికి గురయ్యాడు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది క్షతగాత్రుడిని అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## రైతు సంబర సభ కార్యక్రమం విజయవంతం చేయండి

### - టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి

**హనుమంతునిపాడు, ఆగష్టు 11, ప్రభాతవార్త**



అన్నదాతకు అండగా కూటమి ప్రభుత్వం నిలిచినందుకు నేడు అనగా మంగళవారం ఉదయం 9గంటలకు కనిగిరి పట్టణంలోని స్థానిక అమరావతి గ్రౌండ్స్ నందు రైతు సంబర సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొంటారని టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం అమరావతి గ్రౌండ్ నుంచి పామూరు బస్టాండ్ మీదుగా ఒంగోలు బస్టాండ్ ఏఎంసీ వరకు ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, కావున హనుమంతునిపాడు మండల రైతులు, కూటమి శ్రేణులు, వైట్ షర్ట్ ధరించి ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ప్రకాశం

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## ప్రధాని మోడీని కలిసిన ఎంపీ మాగుంట


**ఒంగోలు, ప్రభాతవార్త**



ఢిల్లీలోని పార్లమెంట్ హౌస్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ఆయన కార్యాలయంలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఇతర పార్లమెంట్ సభ్యులతో కలిసి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీని ఎంపీ మాగుంట దుశ్శాలువాతో సన్మానించారు.

# ప్రజాప్రతినిధులకు పట్టని పీ4

### - బంగారు కుటుంబాల దత్తతకు ఒక్కరు ముందుకు రాని వైనం
### - జిల్లాలో గుర్తించిన బంగారు కుటుంబాలు 74వేలు




**ఒంగోలు, ప్రభాతవార్త**

పేదరిక నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కార్యక్రమమే పీ-4 పేదలకు సంపన్నుల చేయూత అందించడమే ఈ పథకం ఉద్దేశం. పేదలు ఆత్మన్యుతకు గురి కాకూడనే ఆలోచనతో వీరికి బంగారు కుటుంబాలు అనే పేరు పెట్టారు చంద్రబాబు మదిలో మెదిలిన ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా సారథ్యంలో అధికార యంత్రాంగం సవాల్‌గా స్వీకరించింది. బంగారు కుటుంబాలకు చేదోడుగా నిలిచే మార్గదర్శుల కోసం గట్టి ప్రయత్నమే జరిగింది. ఇప్పటికి జిల్లాలో గుర్తించిన బంగారు కుటుంబాలు సుమారు 74వేలు కుటుంబాలు. కొందరు అధికారులు, పారిశ్రామిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థల వ్యక్తులు ఎందరో ముందుకు వచ్చినా విచిత్రంగా ఒక్క ఎమ్మెల్యే కూడా మార్గదర్శిగా బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటానని ప్రకటించలేదు. ఇది వరకే ప్రభుత్వం వద్ద ఉన్న సమాచారంతో పాటు వివిధ సర్వేల ద్వారా జిల్లాలోని నిరుపేద కుటుంబాలను గుర్తించారు. ఈ జాబితాను వేర్వేరు బృందాలతో పరిశీలించి నిర్ధారించుకున్నారు. వీరి సామాజిక ఆర్థిక స్థితిగతులు కుటుంబ అవసరాలు, ఆరోగ్య సమస్యలు పిల్లల చదువు వంటి వివరాలు నమోదు చేసుకున్నారు. దత్తత ద్వారా వీరికి అండగా నిలవకలిగితే ఈ కుటుంబాలు నిలదొక్కుకుంటాయని అంచనా వేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కార్యక్రమం కావడంతో కలెక్టర్ సైతం దీని అమలును సవాల్‌గా తీసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా పర్యటిస్తూ పారిశ్రామిక వేత్తలు, వ్యాపారవేత్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ధనవంతులతో వర్గాల వారీగా ప్రాంతాల వారీగా సమావేశాలు నిర్వహించారు. ఇంత వరకు చాలా మంది పలు గ్రామాలను దత్తత తీసుకుని ముందు అంగీకరించినట్లు సమాచారం. అయితే ఎమ్మెల్యేలు మాత్రం అసలు ఒక గ్రామానైనా దత్తత తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదు. జిల్లాలో పీ4 పథకం అమలు తీరు ఈ విధంగా ఉంది. పేదరికం లేని సమాజమే లక్ష్యంగా ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో చేపట్టిన పీ4 సర్వేలో పట్టణాలు పర్వాలేదు అనిపించాయి. పట్టణాల వరకు చూస్తే జిల్లా కేంద్రమైన ఒంగోలు కార్పొరేషన్ ప్రథమ స్థానంలో, కనిగిరి రెండో స్థానంలో ఉంది. కాగా పొదిలి మున్సిపాలిటీ 50 శాతం కూడా పూర్తి చేయకపోవడంతో ఆఖరి స్థానంలో నిలిచింది. స్వర్ణాంధ్రలో భాగంగా ప్రజాప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పేదరికంలో దిగువున ఉన్న 20 శాతం కుటుంబాలను గుర్తించి వారికి ఆర్థిక ప్రమాణాలను పెంచాలని నిర్దేశించింది. అందులో భాగంగా పీ4 సర్వే చేసింది. పేదరికంలో దిగువున ఉన్న వారి స్థితిగతులను తెలుసుకుని వారికి అండగా నిలిచేందుకు కొందరిని మార్గదర్శులుగా నియమించి ఆర్థిక అసమానతలు తొలగించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. రానున్న ఐదేళ్లలో పేదరికం లేని సమాజ స్థాపన చేయాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ పథకాన్ని అందుబాటులోకి తీసుకొస్తున్నారు.

**పీ4 సర్వేలో గుర్తించిన గృహాలుః**

ఒంగోలు నగరంలో 9537(99.45శాతం), చీమకుర్తి నగర పంచాయతీలో 1527(85.16శాతం), దర్శి నగర పంచాయతీ 1398(90.31శాతం), గిద్దలూరు 715(49.97శాతం), కనిగిరి నగర పంచాయతీ 2445(99.15శాతం), మార్కాపురం 2857(90.84శాతం), పొదిలి 1284(49.96శాతం) కాగా ప్రజాప్రతినిధులు దీనిలో భాగస్వాములు అయితే ఎంతో మంది పారిశ్రామిక వేత్తలు ముందుకు వచ్చే అవకాశం ఉంది.

## హర్ ఘర్ తిరంగా ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్





**ఒంగోలు, ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరిలో స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని పెంపొందించేందుకు హర్ ఘర్ తిరంగా ర్యాలీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. ఒంగోలులో సోమవారం నిర్వహించిన హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీని ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రారంభమైన ఈ బైక్ ర్యాలీ నెల్లూరు బస్టాండ్, రిమ్స్ మీదుగా మినీ స్టేడియం వరకు సాగింది. అనంతరం అక్కడ తిరంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా విలేకర్లతో మాట్లాడుతూ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 3వ తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరిలో స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా ర్యాలీల ప్రధాన ఉద్దేశమన్నారు. ప్రతి ఒక్కరూ ఈ ర్యాలీల్లో పాల్గొనాలని ఆమె కోరారు. ఈ ర్యాలీలో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వరకుమార్, ఒంగోలు ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న, డీటీసీ సుశీల, జిల్లా విద్యాశాఖాధికారి కిరణ్ కుమార్, ఒంగోలు మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావు, డీఎస్‌డీఓ రాజేశ్వరి, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, పోలీసులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలి: జేసి

**ఒంగోలు, ప్రభాతవార్త**



పీజీఆర్ఎస్‌లో ప్రజలు అందజేసిన సమస్యల అర్జీలు పెండింగ్ లేకుండా పరిష్కరించేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్‌లోని మీ కోసం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన్న ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకుమార్, శ్రీదర్ రెడ్డి, జాన్సన్, కుమార్‌లతో కలిసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో ఎలాంటి అలసత్వం ఉండరాదని, అలాగే సంబంధిత శాఖలకు వచ్చిన అర్జీలను నిర్ణిత సమయంలో అర్జీలకు పరిష్కారం చూపించాలన్నారు. అర్జీదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారులు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్ లేకుండా నిర్ణీత గడువులోగా అర్జీలకు పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి అర్జీని సంబంధిత ప్రధాన అధికారులు వ్యక్తిగతంగా పరిశీలించి అర్జీదారులు సంతృప్తిచెందేలా ఎండార్స్మెంట్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో అతిధి గృహం నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించిన రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు పద్మావతి దంపతులు

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**

ప్రముఖ జ్యోతిర్లింగ క్షేత్రం శ్రీశైలంలో సోమవారం ఉదయం జరిగిన కార్యక్రమంలో శ్రీశైలం దేవస్థానం ఆలయ అర్చకులు, అధికారులు శిద్దా రాఘవరావు దంపతులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామి వారి,అమ్మవారి విశేష దర్శనం అనంతరం శ్రీశైల దేవస్థానం అనుమతి తో మాజీ మంత్రి వర్యులు శిద్దా రాఘవరావు నిర్మించనున్న అతిధి గృహం శంకుస్థాపన వైభవంగా జరిగింది. ఆలయ ఆగమ పండితులు పర్యవేక్షణలో చీమకుర్తికి చెందిన ప్రముఖ వేద పండితులు నేలబోట్ల రామకృష్ణశాస్త్రి వేద పండితుల శంకుస్థాపన కార్యక్రమం శాస్త్రోత్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జ్యోతి గ్రానైట్ సి.ఓ.ఓ మావూలేటి శివ రామ్, సంకా కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.అనంతరం ఆలయ అర్చకులు, ఆలయ పర్యవేక్షణ అధికారులు శిద్దా రాఘవరావు దంపతులకు స్వామి వారి అమ్మవారి తీర్థ ప్రసాదాలు శేష వస్త్రాలు, చిత్ర పఠంతో పాటుగా వేద ఆశీస్సులు అందచేశారు.





## డాలర్లపంటపై సుంకాల మోత

**ఒంగోలు, ప్రభాతవార్త**

డాలర్ సేద్యంగా పేరొందిన ఆక్వా సాగు గత కొన్నేళ్లుగా ప్రతికూల పరిస్థితులు ఎదురవుతున్నాయి. పెరుగుతున్న లీజులు, చేయి దాటుతున్న పెట్టుబడులు, దిగజారుతున్న ధరలు, ఆకాశాన్నంటుతున్న దాణా, మందుల ధరలు, చుట్టుముడుతున్న వ్యాధులు రైతులపై మూకుమ్మడిగా దాడి చేస్తున్నాయి. 15ఏళ్ల కిందట వరకు రొయ్యల సాగులో యాజమాన్య పద్దతులు పాటించే వారు. ఎకరా చెరువులో 30, 40 వేల మధ్య పిల్లలు వేసేవారు. ఏరియేటర్లకు డీజిల్, ఇంజన్లు వినియోగించే వారు. మేత ధరలు



టన్ను రూ.30, రూ.40వేల మధ్య ఉండేది. లీజులు ఎకరాకు రూ.20వేల నుంచి రూ.40వేల మధ్య ఉండేది. వ్యాధుల బెడద తక్కువగా ఉండేది. దీంతో సులభంగా 30 నుంచి 40 కౌంట్ వచ్చేవి. అప్పట్లో 40 కౌంట్ ధరలు 400ల వరకు ఉండటంతో లాభాలు భాగా వచ్చాయి. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధించిన 50శాతం సుంక ఆక్వా రంగానికి పెనుగండంగా మారింది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో సుమారు లక్ష ఎకరాల్లో రొయ్యల సాగు చేసేవారు. ఏటా సుమారు వేల కోట్ల విలువైన పంట ఉత్పత్తి చేస్తున్నారు. ట్రంప్ నిర్ణయాలు రొయ్యల ధరపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. ఉమ్మడి ప్రకాశం జిల్లాల పరిధిలో మే, జూన్ నెలలో అత్యధిక స్థాయిలో రొయ్యల దిగుబడి ఉంటుంది. ఆ సమయంలో ఎగుమతి దారులు భారీ స్థాయిలో సరుకు కొనుగోలు చేసి శీతలగిడ్డంగులలో భద్రపరిచారు. వర్షాకాలం ప్రారంభం అయ్యాక చెరువులో రొయ్యలకు తెల్లమచ్చ, ఇతర వ్యాధులు సోకి మృత్యువాత పడుతున్నాయి. దీంతో తగినంత సరుకు లేక ఎగుమతి దారులు ఇటీవల వరకు వంద కౌంటర్ల రొయ్యలకు కిలో గరిష్టంగా రూ.250లు చొప్పున చెల్లించారు. ఇప్పుడు ట్రంప్ సుంకాల ప్రభావంతో కిలో రూ.50ల ధరలో కోత విధించారు. సుంకాల ప్రభావం తొలగక పోతే ఈ ధర మరింత తగ్గే అవకాశం ఉందని వ్యాపారులు చెప్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏటా 10 లక్షల టన్నుల రొయ్యల ఉత్పత్తి అవుతుండగా సింహభాగం అమెరికాకు ఎగుమతి అవుతున్నాయి. దీనిలో ప్రకాశం జిల్లా వాటా కూడా ఎక్కువగానే ఉంది. అమెరికా సుంకాలు ధరల తగ్గుదల ప్రభావం తాత్కాలికమేనని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి పెట్టాయని ఆక్వా రంగ నిపుణులు చెప్తున్నారు.

# జగన్మాత ఈశ్వరి దేవి అమ్మవారి

## పూజ మందిర పునః నిర్మాణం కొరకు విరాళాలు



**అద్దంకి ,ఆగష్టు 11, ప్రభాతవార్త**

బ్రహ్మంగారిమఠంలో ఉన్న జగన్మాత ఈశ్వరి దేవి అమ్మవారి పూజ మందిర పున: నిర్మాణం కొరకు రాష్ట్ర ప్రభుత్వం మూడు కోట్లు మంజూరు చేశారు. అదే విధంగా భక్తుల నుండి 60 లక్షల రూపాయలు విరాళాలు జమ చేయవలసి ఉన్నందున పూజ మఠాధిపతులు శ్రీశ్రీ వీర శివకుమార్ స్వామి వారి ఆశీస్సులతో ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చెన్ను పల్లి శ్రీనివాసాచారి, ప్రధాన కార్యదర్శి కుందుర్తి సీతారామాంజనేయులు, సీతారామాంజనేయులు, అధికార ప్రతినిధి పులుకూరు నాగేశ్వరరావు, కమిటీ ఆధ్వర్యంలో దాతల ద్వారా సేకరించిన 2 లక్షల 30 వేల రూపాయలను స్వామివారికి అందించగా, అందులో అద్దంకివాసి బాపట్ల జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు కొండముది రమేష్ బాబు దంపతులు రు. 5116లు ఈశ్వరి దేవి మఠం పీఠాధిపతులు పూజ్య శ్రీ శ్రీ వీర శివకుమార్ స్వామి విజయవాడ వెళుతూ, అద్దంకి విచ్చేసిన సందర్భంగా వారి చేతుల మీదుగా రసీదు అందుకొని వారి ఆశీస్సులు పొందారు.ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు చెన్నుపల్లి శ్రీనివాసచారి,ప్రధాన కార్యదర్శి కుందుర్తిసీతారామాంజనేయులు, బాపట్ల జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధానకార్యదర్శి ఆళ్లగడ్డ వీర సుందరాచారి, బాపట్ల జిల్లా కార్యదర్శి గుండె మెడ వెంకటేశ్వర్లు, ముత్తలూరు హరిబాబు, పాల్గొన్నారు. బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి సుందర చారి తెలిపారు.

## వైరల్ జ్వరాలుపై ఆర్.ఎం.పిలకు అవగాహన సదస్సు


**జె. పంగులూరు , ఆగష్టు 11, ప్రభాతవార్త**



మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కె.సుమంత్, తాసిల్దార్ పి సింగారావు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆఫీసర్ కె. శివ చెన్నయ్య ఆధ్వర్యంలో గ్రామాలలో వైరల్ జ్వరాలు ప్రబలుతున్న దృశ్య ఆర్ఎంపీలకు సమన్వయ సమావేశంసోమవారం నిర్వహించారు . ఈ సమావేశంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ కె.శివ చెన్నయ్య మాట్లాడుతూ గ్రామాలలోవైరల్ జ్వరాలు ప్రబలుతున్న కారణంగా అనుమానిత కేసులను ఉన్న ప్రభుత్వ వైద్యశాలకు సూచించాలని ,స్టెరాయిడ్స్ వినియోగించరాదని అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల తహసిల్దార్ ఆర్.ఎం.పీ. లు చేస్తున్న సేవలను ప్రశంసిస్తూ ఆర్.ఎం.పి లకు, ఏ.ఎన్.ఎంలకు తగుసూచనలు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కె.సుమంత్,తహసీల్దార్ పి.సింగారావు, అంగన్వాడీలు బాల రాజేశ్వరి, జయప్రద, ఏ .ఎన్ .ఎం లు. ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# నల్లటి మబ్బులు - వర్షపు జల్లులు

### - మారిన వాతావరణం



**సంతమాగులూరు, ఆగష్టు 11, ప్రభాతవార్త**

గత రెండు రోజుల నుంచి వాతావరణంలో మార్పులు రావడంతో రైతులు హర్షణ వ్యక్తం చేస్తున్నారు.వ్యవసాయ సీజన్ ప్రారంభం అవ్వడంతో వర్షం కోసం ఎదురుచూసిన రైతులకు వానదేవుడు ఆశీర్వదించడంతో గత రెండు రోజులు వర్షాలు పడటం రైతులు వర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కొన్ని చోట్ల మిరపతోటలో మొక్కజొన్న పంటలు వేయటం జరిగింది. పగటిపూట మద్యాహ్నం 3 గంటల వరకు మాత్రం ఎండ తీవ్రంగా కాచిన సాయంత్రం సమయానికి వర్షం రావడంతో మొక్కలకు ఎటువంటి ఇబ్బందులేదని రైతులు చెబుతున్నారు. మరో రెండు రోజులు పాటు ఈ వర్షాలు ఉండే అవకాశాలు ఉన్నాయని వాతావరణశాఖ తెలిపింది. ఒక నెలలో పూర్తిస్థాయిలో మిరప పంట వేసేందుకు అవకాశాలు ఉన్నాయని రైతులు చెబుతున్నారు

## మక్కెనవారిపాలెం లంబాడి డొంక పనులుకి శ్రీకారం

### - నెరవేరునున్న రైతుల ఆశ



**సంతమాగులూరు ఆగస్టు 11, ప్రభాతవార్త**

సంతమగులురు మండలం మక్కెనవారి పాలెం గ్రామ రైతులు దశాబ్దాల కాలంగా ఉన్న లంబాడి డొంక సమస్యకు ఎట్టకేలకు పరిష్కారానికి శ్రీకారం చుట్టారు. ఈ పనులు మొదలు కావడంతో ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్న రైతుల ఆశ నెరవేరునుంది. మక్కెనవారిపాలెం గ్రామంలో లంబాడి డొంక పనుల కు స్థానిక నాయకులు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ లంబాడి డొంక గ్రావెల్ రహదారికి ఏర్పాటుకు గాను ఇటీవల రు. 25 లక్షల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయి. ఈ రహదారి 2.5 కిలోమీటర్లు మేర ఏర్పాటు చేయనున్నారు. వర్షాకాలంలో ఈ రహదారి కి వెళ్లాలంటే ఎంతో ఇబ్బంది పడే రైతులకు రోడ్డు పనులు ప్రారంభించడంతో స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.త్వరలో నే రోడ్డు పనులు పూర్తి చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో మక్కెన శ్రీనివాసరావు (మేడకల్)మక్కెన అంజయ్య, గొట్టిపాటి అంజయ్య, దండ పున్నయ గరిమిడి మల్లికార్జునరావు, మక్కెన అంజయ, దుళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యంపై శ్రద్ధ వహించండి

**బల్లికురవ, ఆగష్టు 11, ప్రభాతవార్త**



వాయుగుండాలు తుఫానులు కారణంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలంతా పారిశుధ్యంపై తగిన శ్రద్ధ చూపాలని ఎంపీడీఓ పాండురంగ స్వామి అన్నారు. మండలంలోని వైదన గ్రామంలో సోమవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక సచివాలయంలో స్వామిత్ర గ్రామ సభ నిర్వహించారు. తమ నివాస గృహాలతో పాటు తమ వీధులను, తమ గ్రామాన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా సీజనల్ వ్యాధులను తరిమికొట్టవచ్చు అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ పారిశుధ్యంపై అవగాహన కల్పించారు. ఆయన వెంట స్థానిక సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

# ఫోక్సో కేసుపై డీఎస్పీ విచారణ

**బల్లికురవ, ఆగష్టు 11, ప్రభాతవార్త**



మండలంలోని జమ్మలమడక గ్రామంలో మైనర్ బాలికను గర్భవతిని చేసిన ఘటనలో ఈనెల 9న ఒంగోలు వైద్యశాల నుండి వచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసు స్టేషన్లో ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు.దీని విచారణలో భాగంగా సోమవారం బాపట్ల డీఎస్పీ గోగినేని రామాంజనేయులు జమ్మమడక గ్రామం వచ్చారు. బాలిక కుటుంబ సభ్యుల నుండి వివరాలను ఆరా తీశారు. అదే విధంగా గ్రామస్తుల నుండి కూడా నిర్దిష్ట సమాచారం సేకరించారు. సందర్భంగా ఆయన వెంట ఎస్సై నాగరాజు, సిబ్బంది ఉన్నారు.

## విద్యార్థులు అసెస్మెంట్ తయారీపై అవగాహన పెంచుకోవాలి

### - ఎంఈఓ మొయినుద్దీన్



**రాచర్ల, ఆగస్టు 11 ,ప్రభాతవార్త**

విద్యార్థులు కొత్తగా ప్రవేశపెట్టిన అసెస్మెంట్ బుక్ తయారీపై అవగాహన పెంచుకోవాలని మండల విద్యాశాఖ అధికారి -1 షేక్ మొయినుద్దీన్ అన్నారు. మండల కేంద్రమైన రాచర్లలోని ఆదర్శ పాఠశాల కళాశాలను సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలోని 9,10వ తరగతుల విద్యార్థులు ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన అసెస్మెంట్ బుక్ ఎలా తయారు చేయాలో ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలన్నారు. అర్థం కానియెడల ఒకటికి రెండు సార్లు అడిగి తెలుసుకుని అసెస్మెంట్ను తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

### - సెలూన్ దుకాణాలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇవ్వటంపై హర్షం వ్యక్తం చేసిన నాయిబ్రాహ్మణులు

### - ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు

**గిద్దలూరు, ఆగస్టు 11, ప్రభాతవార్త**



రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. గిద్దలూరు పట్టణంలోని స్థానిక తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్రెడ్డిని నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసిశాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నాయిబ్రాహ్మణ సోదరుల దుకాణాలకు 200యూనిట్లు ఉచిత విద్యుత్ అమలు చేస్తామని చెప్పిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 200యూనిట్లు ఉచిత విద్యుత్ అమలు చేయడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్కు, ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలు గమనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు తొండమళ్ళ బ్రహ్మయ్య, రావిపాటి నాగరాజు, బోగోలు నారాయణ, పసుపుల శివరాంప్రసాద్, కాకర్ల రమేశ్వరరావు, రాచర్ల శ్రీనివాసులు, నిట్టూరి వెంకటరావు, రాచర్ల కాసులు, తొండమళ్ళ శ్రీను, జనార్ధన్, చాకరిజాముల బ్రహ్మయ్య, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు గ్రీవెన్స్ సెల్ను సద్వినియోగం చేసుకోవాలి

**రాచర్ల, ఆగస్టు 11 ,ప్రభాతవార్త**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే గ్రీవెన్స్ సెల్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల తహశిల్దార్ ఎల్ వెంకటేశ్వర్లు అన్నారు. మండల తహశిల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ సెల్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రీవెన్స్ సెల్ కార్యక్రమంలో కాల్వపల్లి గ్రామం నుండి ఇంటి స్థలం కొరకు ఒక అర్జీవచ్చినట్లు ఆయన తెలిపారు. దానిపై విచారించి వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, రెవెన్యూ సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే విచారణ జరిపి పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### ఒంగోలులో జరిగే సీపీఐ మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ

## కొనకనమిట్లలో ప్రచార కళాజాత


**కొనకనమిట్ల, ఆగష్టు 11, ప్రభాతవార్త**



ఒంగోలు నగరంలో ఈ నెల 20 నుంచి 25వ తేదీ వరకు జరిగే సీపీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ప్రజానాట్య మండలి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆర్.రామకృష్ణ ఆధ్వర్యంలో కళాకారులతో సోమవారం కొనకనమిట్ల, పేరారెడ్డిపల్లె, నాగంపల్లె, మంగాపురం గ్రామాలలో ప్రచార కళా జాత నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా నాట్య మండలి ఆర్గనైజింగ్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో ప్రథమంగా రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని, ముఖ్యంగా 23న జరిగే బహిరంగ సభకు ప్రతి సభ్యుడు కుటుంబ సమేతంగా తరలి రావాలని కోరారు. 20 నుంచి 25వ తేదీ వరకు రాష్ట్ర మహాసభలు జరుగుతాయన్నారు. ఆయా గ్రామాల్లో కోలాటం, గేయా నృత్యాల ప్రదర్శన ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సీపీఐ కే.కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి పీవీ కొండయ్య, నాయకులు ఎస్.వెంకటేశ్వర్లు, సీహెచ్ సిద్దయ్య, కళాకారులు అనంతలక్ష్మీ, డప్పు శ్రీను, లక్ష్మీ, సాయి కృష్ణ, పలువురు కళాకారులు, గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంధన శాఖ మంత్రి నియోజకవర్గంలో అన్నదాతలకు మహర్ధశ

**బల్లికురవ, ఆగష్టు 11, ప్రభాతవార్త**



రాష్ట్ర ఇంధనశాఖ మంత్రిగా గొట్టిపాటి రవికుమార్ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి అద్దంకి నియోజకవర్గంలో దశాబ్దాల తరబడి పేరుకుపోయిన మొండి సమస్యలకు కూడా 100 రోజుల్లోపు పరిష్కారం చూపుతుండటంతో అన్నదాతల ఆనందానికి అవధులు లేవు. రవికుమార్ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం నియోజకవర్గ స్థాయి విద్యుత్ శాఖ అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో తనదైన శైలిలో అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆయన ఆదేశాలను అందుకున్న అధికార యంత్రాంగం ఆయన ఆలోచనలకు అనుగుణంగా నియోజకవర్గంలో అన్నదాతల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నారు. ఒక రకంగా చెప్పాలంటే అద్దంకి నియోజకవర్గంలో రైతన్నలకు మహర్ధశ పట్టిందని చెప్పక తప్పదు. మండలంలోని వైదన గ్రామంలో సోమవారం అద్దంకి ఈఈ మస్తాన్రావు, డీఈ సురేంద్రబాబు, ఏఈ శ్రీనివాసరావులు 46 వ్యవసాయ బోర్లకు గల 100 ఎకరాలకు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ద్వారా నీటి సౌకర్యం అందించడం జరిగింది. ఆయా రైతులు దరఖాస్తు నమోదు చేసిన వెంటనే శాఖ పరంగా ఏ విధమైన సమస్యలకు తావు లేకుండా అన్నదాతలకు విద్యుత్ సౌకర్యం కల్పించారు. కేవలం ఒక నెల రోజుల వ్యవధిలోనే 9 ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసి రైతులకు సులభతరంగా వ్యవసాయ బోర్లకు విద్యుత్ను అందించడంతో వైదన గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైదన టీడీపీ నేత పోగుల చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవతో రైతులకు ఇబ్బంది లేకుండా త్వరితగతిన వ్యవసాయ బోర్లకు విద్యుత్ సౌకర్యం కలుగజేసినందుకు వైదన గ్రామ పంచాయతీ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసరెడ్డి ఎన్నిక

**హనుమంతునిపాడు, ఆగష్టు 11, ప్రభాతవార్త**




ఆగష్టు 9,10వ తేదీల్లో గిద్దలూరులో జరిగిన జనవిజ్ఞాన వేదిక ప్రకాశం జిల్లా 18వ మహాసభల్లో హనుమంతునిపాడు మండలం వాలిచర్ల గ్రామానికి చెందిన గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డిని జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది. నాపై నమ్మకంతో జిల్లా కార్యదర్శిగా ఎన్నుకున్న నాయకులకు, కార్యకర్తలకు, సభ్యులకు ఆయన అభినందనలు తెలియజేశారు. శాస్త్రీయ సమాజ స్థాపన కోసం, జనవిజ్ఞాన వేదిక ఆశయాల కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

## శ్రీరామాలయంలో హనుమాన్ చాలీసా పారాయణం



**మార్టూరు, ఆగష్టు 11, ప్రభాతవార్త**

మండల పరిధిలోని కోలలపూడి శ్రీరామాలయం 13వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం హనుమాన్చాలీసా పారాయణం చేశారు. స్వాములు వారి విగ్రహాలను ప్రత్యేక అలంకరించారు. ఉదయాన్నే భక్తులు భక్తి శ్రద్ధలతో దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ట్రస్టు చైర్మన్ సూరగని గంగారావు, పూజారి శ్రీనివాసరావు, భక్తులు పాల్గొన్నారు.

# కొత్తూరులో పోలేరమ్మ అంకమ్మ ఉత్సవాలు

**బల్లికురవ, ఆగష్టు 11, ప్రభాతవార్త**



మండలంలోని కొత్తూరు గ్రామంలో గత రెండు రోజులుగా పోలేరమ్మ తల్లి, అంకమ్మ తల్లి పోతురాజు స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలుకొనసాగుతున్నాయి.వేద పండితులు కృష్ణశర్మ ఆధ్వర్యంలో 14వ తేదీన ప్రతిష్ఠాపన మహోత్సవం నిర్వహించేందుకు గ్రామస్తులు ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ సందర్భంగా సోమవారం ప్రత్యేక ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# పండ్ల పంపిణీ




**మద్దిపాడు, ఆగష్టు 11, ప్రభాతవార్త**

స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన మద్దిపాడు మండలం ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రెసిడెంట్ కాకుమాను యలమంద వర్ధంతి సందర్భంగా తమ్ముడు కాకుమాను రంగారావు ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలలో రోగులకు పండ్లు, బ్రెడ్డి, స్కెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రావణ్ కుమార్, సూపర్వైజర్ బాలకోటయ్య, మద్దిపాడు మాజీ సర్పంచ్ జజ్జర శరత్బాబు, యంద్రపాటి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డవరం సొసైటీ అధ్యక్షులుగా మార్నేని వెంకట సుబ్బారావు

**మద్దిపాడు, ఆగష్టు 11, ప్రభాతవార్త**



మండల పరిధిలోని మల్లవరం గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు మార్నేని సుబ్బారావు దొడ్డవరం సొసైటీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలుగుదేశం పార్టీని గ్రామ స్థాయి నుంచి అభివృద్ధి పరుచుటలో కీలకమైన పాత్ర పోషించారు. గ్రామ స్థాయి నుంచే కాకుండా జిల్లా, మండల స్థాయి వివిధ టీడీపీ కార్యక్రమాల్లో పాల్గొని పార్టీకి అండగా నిలిచారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగడుతూ పార్టీకి అండదండగా నిలిచినటువంటి వ్యక్తి మార్నేని సుబ్బారావు అని పలువురు టీడీపీ నాయకులు ప్రశంసించారు.

## ఎస్సీసెల్ విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలి

### - మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు



**సీఎస్పురం, ఆగష్టు 11, ప్రభాతవార్త**

ఈనెల 13వ తేదీన విశాఖపట్నంలో జరిగే వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా స్థాయి విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని వైఎస్సార్సీపీ పార్లమెంటు పరిశీలకులు మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు అన్నారు. విశాఖపట్నం వైసీపీజిల్లా పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్లు, వైసీపీ ముఖ్య నాయకులతో సోమవారం కదిరి బాబురావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కదిరి బాబురావు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో జరిగే వైసీపీ ఎస్సీ సెల్ సమావేశానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు టీజే సుధాకర్బాబు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో వైసీపీ జిల్లా ఎస్సీ సెల్ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్ధేశం చేయడం జరుగుతుందని అన్నారు. కావున ఈ సమావేశాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా నలుమూలల నుండి ఎస్సీ సెల్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో వచ్చేలా చూడాలని నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు కేకే రాజు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# భూసార పరీక్షలు చేయించుకోవాలి

**వెలిగండ్ల, ఆగష్టు 11, ప్రభాతవార్త**



వెలిగండ్ల మండలంలోని వెలిగండ్ల రైతుసేవా కేంద్రంపరిధిలో సోమవారం ఒంగోలు ఆత్మ వారి సౌజన్యంతో భూసారం పెంపొందించడంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయాధికారి టి.శిల్ప మాట్లాడుతూ రైతులు తమకు ఉన్న భూమిలో తప్పనిసరిగా భూసార పరీక్షలను చేయించుకోవాలని తెలిపారు. మనిషికి ఆరోగ్య పరీక్షలు ఎంత అవసరమో భూమికి భూసార పరీక్షలు కూడా అంతే అవసరం అని తెలియజేశారు. ప్రతి ఒక్క రైతు తమ పొలానికి సంబంధించి ప్రతి మూడు సంవత్సరాలకు ఒక సారి భూసార పరీక్ష చేయించడం మంచిదని సూచించారు. ప్రభుత్వం ద్వారా భూసార పరీక్షలు చేయించిన రైతుకు తన పొలం భూసారం తెలియపరిచే పత్రాలను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ పరీక్ష ఫలితాలను అనుసరించి పంటలను సాగు చేయడం వలన పెట్టుబడిని తగ్గించి అధిక దిగుబడులను పొందవచ్చని అవగాహన కల్పించారు.ఈ పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వినియోగించడం వలన మనం భూమికి కావాల్సిన వాటిని మాత్రమే అవసరం మేరకు వాడుకోవచ్చని వివరించారు. అదే విధంగా సూక్ష్మ పోషకాలు లోపాలు, వాటిని ఎంత మోతాదులో వేసుకోవాలి దాని వలన అధిక దిగుబడులను ఎలా సాధిస్తాము అనే వాటి గురించి భూసార పరీక్ష పత్రంలో వివరంగా రైతులకు అర్థమయ్యే విధంగా ఉంటుందని తెలిపారు. పచ్చిరొట్ట పైర్లు, దిబ్బ ఎరువులు వినియోగం పెంచి రసాయన ఎరువుల వాడకం తగ్గించి సాగు చేయడం వలన కలిగే లాభాలను రైతులకు వివరించారు. రైతులు ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం ద్వారా రైతులు తాము సాగు చేసే పైరులకి ప్రీమియం చెల్లించుకోవాలని దానికి ఈనెల 14వ తేదీ వరకు గడువు ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జాతీయ ఆహార భద్రతా మిషన్ పథకం కింద రైతులకు సబ్సిడీపై కింది విత్తనాలను అందజేశారు. విత్తన శుద్ధి చేసుకుని విత్తుకోవడం వలన కలిగే ప్రయోజనాలు వివరించారు. కార్యక్రమంలో భాగంగా డీసీఎంఎస్ చైర్మన్ అయిన శ్యామల కాశిరెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యవసాయశాఖ అధికారులు ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉండి వారికి తగినసలహాలు,సూచనలు ఇస్తూ మెరుగైనసేవలు అందిస్తారని, రైతులు అందరూ కూడా వ్యవసాయశాఖ ద్వారా అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామవ్యవసాయ సహాయకులు టి.సాయి శిరీష, అజారుద్దిన్, ఎంపీటీసీ చిలకల వెంకటేశ్వరరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపిన కుందురు నారాయణరెడ్డి

**హనుమంతునిపాడు, ఆగష్టు 11, ప్రభాతవార్త**



ముప్పళ్ళపాడు పీఏసీఎస్ సొసైటీ చైర్మన్గా తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు కుందురు నారాయణరెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం కనిగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డిని కుందురు నారాయణరెడ్డి మర్యాదపూర్వకం గా కలిసి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి తనకు సొసైటీ చైర్మన్గా పదవి రావడానికి సహకరించినందుకు కృతజ్ఞత అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి, మండల క్లస్టర్ ఇన్ఛార్జీ గాయం తిరుపతిరెడ్డి, రెడ్డం తిరుపతిరెడ్డి, సానికొమ్ము బ్రహ్మారెడ్డి, కోటపాటి శేషయ్య, మండల ప్రధాన కార్యదర్శి మురారి నరసయ్య, కత్తి తిరుపాలు, చీకటి వెంకట సుబ్బయ్య, గంగిరెడ్డి రమేష్రెడ్డి, కూడలి రోశయ్య తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

7_7.qxd 8/12/2025 12:19 AM Page 1



# భార్య హత్య కేసులో భర్త అరెస్ట్

**సంతమాగులూరు ఆగస్టు 11 ,ప్రభాతవార్త**
సంతమాగులూరు మండలం ఏల్చూరు గ్రామంలో ఈనెల 8న భార్యను హత మార్చిన భర్త కేసులో నిందితులైన మృతురాలు నల్లూరి సుబ్బమ్మ(35) కేసులో నిందితుడైన మృతురాలి భర్త గిరిప్రసాద్ అలియాస్ మేరిబాబును ను సోమవారం అరెస్ట్ చేసినట్లు సంతమాగులూరు సీఐ కె.వెంకట్రావు,ఎస్సై ఎం.పట్టాభిరామయ్యలు తెలిపారు.మృతురాలి సోదరుడు గేరా అంజయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్న నేపథ్యంలో నింతుడైన మృతురాలి భర్త నల్లూరి మేరిబాబు పోలీసుల నుండి తప్పించుకునేందుకు ఏల్చూరు శివారులోని సుబాబుల్ తోటల్లో ఉన్నట్లు సమాచారం తెలుసుకున్న సీఐ కె.వెంకట్రావు, ఎస్సై ఎం. పట్టాభిరామయ్యలు తమ సిబ్బందితో వెళ్లి వలపన్ని నిందితుని అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసినట్లు పోలీలు తెలిపారు. నిందితుని మంగళవారం అద్దంకి కోర్టులో హాజరుపరచునున్నట్లు తెలిపారు.

## భూసారం పెంపొందించుటపై కొంగలవీడులో రైతులకు శిక్షణ



**గిద్దలూరు, ఆగస్టు 11, ప్రభాతవార్త**
"ఆత్మ పథకం" కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొంగలవీడు గ్రామంలో మండల వ్యవసాయ శాఖ అధికారి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రైతులకు భూసారాన్ని పెంపొందించుటపై రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఏవో విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయంలో అధిక దిగుబడుల కొరకు రైతులు విచ్చలవిడిగారసాయనిక ఎరువులు వాడుతున్నారని తెలిపారు. రసాయనిక ఎరువులను పంటలలో అధికంగా వాడడం వలన భూమి యొక్క భౌతిక, రసాయనిక లక్షణాలు దెబ్బతింటాయని, ఇది నేల ఆరోగ్యం మరియు పంట దిగుబడిపై ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలిపారు. దీని వలన నేల ఆరోగ్యం దెబ్బతినడం, సూక్ష్మజీవుల నాశనం, భూమి చౌడుబారడం, పెట్టుబడుల పెరుగుదల, పర్యావరణ సమస్యలు మొదలైన అనేక నష్టాలు ఉన్నాయని తెలుపుతూ నివారణ మార్గాలైన సేంద్రియ ఎరువులు వాడటం, పచ్చిరొట్టెలు వేసి దున్నడం, పశువుల ఎరువు వాడటం వంటివి చేయడం ద్వారా నేలలో సేంద్రియ కర్బనం పెంచాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీకాంత్ రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీనివాసరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## ఆగస్టు 14తో ముగియనున్న ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన నమోదు గడువు

**- పనిచేయని సర్వర్లు.. ఇబ్బందులు పడుతున్న రైతన్నలు..**

**- మీ సేవా కేంద్రాల వద్ద రైతుల పడిగాపులు**






**పెద్దారవీడు, ఆగస్టు 11, ప్రభాతవార్త**
మండలంలోని రైతులు మీసేవా కేంద్రాల వద్ద పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన గడువు ఆగస్టు 14వ తేదీతో ముగియనుంది. ఈ నేపథ్యంలో రైతులు త్వరగా భీమా ప్రీమియం చెల్లించి ఈ పథకం ప్రయోజనాలు అందుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు.పంటను అనుసరించి భీమా ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. ప్రీమియం చెల్లించిన రైతులకు పంట నష్టం సంభవిస్తే ఇన్సూరెన్స్ డబ్బులు చెల్లించి వారిని ఆదుకుంటారు. తుఫానులు, అగ్నిప్రమాదాలు,వడగండ్ల వానలు,ఈదురుగాలులు, వరదముంపు , చీడపీడలు వంటివి సంభవించి నప్పుడు ఈ పథకం వర్తిస్తుంది. పంట నష్టం సంభవించిన రెండురోజుల్లోగా రైతులు సంబంధిత బ్యాంక్ అధికారులకు భీమా కంపెనీకి, వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించి ప్రయోజనం పొందవచ్చు. రైతులకు వరం ఈ ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం అని పదే పదే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. కానీ ఈనెల 14వ తేదీ ఆఖరు కావడంతో రైతులలో తీవ్ర ఆందోళన చోటుచేసుకుంది. రైతులు మీ సేవా కేంద్రాల వద్ద బారులు తీరుతున్నారు. పదిరోజులుగా సర్వర్ పనిచేయకపోవడం, అర్ధరాత్రి పూట కేవలం కొంత సమయం మాత్రమే పనిచేస్తుండటంతో రైతులు పడిగాపులు కాయాల్సి వస్తుంది. దిక్కుతోచని స్థితిలో ఉన్నామని పలువురు రైతులు వాపోయారు. ఇదే పరిస్థితి డివిజన్‌లోని పొదిలి, కొనకలమిట్ల, తర్లుపాడు, పెద్దారవీడు, దోర్నాల లాంటి అన్ని మండలాల్లో ఉందని రైతులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పూర్తి స్థాయిలో సర్వర్లు పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన కేసులో 5 మందికి జైలుశిక్ష



**బేస్తవారిపేట, ఆగస్టు 11, ప్రభాతవార్త**
మద్యం సేవించి వాహనాలు నడిపిన 5మందిని బేస్తవారిపేట ఎస్సై రవీంద్రారెడ్డి అదుపులోకి తీసుకొని సోమవారం గిద్దలూరు కోర్టులో హాజరు పరచగా గిద్దలూరు అడిషనల్ జుడిషియల్ ఫస్ట్‌క్లాస్ న్యాయమూర్తి కె భరత్ చంద్ర వారికి జైలు శిక్షణ విధించడం జరిగింది. ఎస్సై రవీంద్రారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మద్యం సేవించి వాహనాలను నడిపిన 5మందిలో న్యాయమూర్తి కె భరత్ చంద్ర నలుగురికి రూ.10వేలు చొప్పున జరిమానా విధించారని తెలిపారు. వారిలో ఒకరికి 5రోజులు, ఒకరికి 7రోజులు, ఒకరికి 10రోజులు, మరో ఇద్దరికి 20రోజుల చొప్పున జైలు శిక్ష విధించినట్లు ఎస్సై రవీంద్రారెడ్డి తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షల్లో పట్టుబడితే అలాంటి వారిపై జరిమానా, జైలు శిక్షలు విధించడం జరుగుతుందని ప్రజలు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని ఆయన సూచించారు.

## సినీ ఫక్కీలో హత్యకేసు ముద్దాయిపై ప్రత్యర్థి వర్గం దాడికి యత్నం

**- కారం చల్లి ఇనుప రాడ్లతో దాడి**

**- తప్పించుకొని కోర్టులోనికి పరిగెత్తిన హత్యకేసు ముద్దాయి**





**మార్కాపురంరూరల్ ,ఆగస్టు 11, ప్రభాతవార్త**
హత్య కేసు ముద్దాయిపై ప్రత్యర్థి వర్గం దుండగులు కారం చల్లి ఇనుపరాడ్లతో దాడికి ప్రయత్నించిన సంఘటన మార్కాపురం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో సోమవారం జరిగింది. ముండ్లమూరు మండలం ఈదర గ్రామానికి చెందిన బాపిరెడ్డి హత్య కేసులో ముద్దాయిగా ఉన్నాడు. కాగా సోమవారం మార్కాపురం ఆర్టీసీ బస్టాండ్‌లో సదరు ముద్దాయిపై ముండ్లమూరు గ్రామానికి చెందిన వెంగళరెడ్డి ముద్దాయి బాపిరెడ్డిపై కారం చల్లి ఇనుప రాడ్‌తో దాడికి దిగాడు. దీంతో అక్కడి ప్రయాణీకులు గట్టిగా కేకలు వేయడంతో వెంగళరెడ్డి అక్కడి నుంచి పరారు అయ్యాడు. బాధితుడు అయిన ముద్దాయి బాపిరెడ్డి ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని సమీపంలోని కోర్టులోనికి పరుగులు తీశాడు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని చెప్పడంతో బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీనితో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆగస్టు 13న "అనేక" సాహితీ వేదిక రెండవ సమావేశం

అనేక సాహితీ వేదిక
మార్కాపురం


**మార్కాపురం రూరల్, ఆగస్టు 11, ప్రభాతవార్త**
సాహితీ ప్రియులైన మిత్రులు ఒకచోట కలుసుకోవడానికి నచ్చిన పుస్తకాల గురించి మాట్లాడు కోవడానికి, స్వీయరచనలను మిత్రులతో పంచుకోవడానికి ఏర్పాటైనదే సాహితీ వేదిక "అనేక" అని సిహెచ్ శ్రీదర్ ఒక ప్రకటనలో తెలిపారు. "అనేక" సాహితీ వేదిక రెండవ సమావేశం 2025 ఆగస్టు 13 బుధవారం సాయంత్రం 6 గంటలకు మార్కాపురంలోని శ్రీవిద్య కోచింగ్ సెంటర్‌లో (ఐడియల్ డిగ్రీ కళాశాల ప్రక్కన) జరుగుతుందన్నారు. సాహితీ మిత్రులందరికీ ఈ సమావేశానికి సాదారంగా ఆహ్వానం పలుకుతున్నామని మహమ్మద్ ఖదీర్ బాబు రచించిన "దర్గామిట్ట కతలు" పుస్తకాన్ని పవని భానుచంద్రమూర్తి పరిచయం చేస్తారని ఆరుద్ర శతజయంతి సందర్భంగా "కూనలమ్మ పదాలు" విశేషాలను మంత్రి కృష్ణమోహన్ ముచ్చటిస్తారన్నారు. ఈ సమావేశంలో మీరు రాసిన కవిత లేదా మీకు నచ్చిన ఇతరుల కవిత ప్రారంభమవుతుంది అని తెలిపారు.

## జిల్లా ఎస్పి దామోదర్‌ను కలిసిన పట్టణ బిజేపి అధ్యక్షులు ఉదయ్ శంకర్




**గిద్దలూరు, ఆగస్టు 11, ప్రభాతవార్త**
ప్రకాశం జిల్లా ఎస్పి ఏఆర్ దామోదర్‌ను గిద్దలూరు పట్టణ బిజేపి అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్‌తో పాటు పలువురు బిజేపి నాయకులు ఒంగోలులోని ఎస్‌పి కార్యాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఎస్పి ఏఆర్ దామోదర్‌తో మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా గిద్దలూరు అసెంబ్లీ పరిధిలో కొంతమంది సోషల్ మీడియా వేదికగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం మీద అసత్య ప్రచారాలు చేస్తూ ఎన్డీయే కూటమి ప్రతిష్టను అప్రతిష్టపాలు చేస్తున్నారని అటువంటి వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఎస్పి ఏఆర్ దామోదర్ అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు డిపార్ట్‌మెంట్‌కు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, అసత్య ఆరోపణలు ఎవరు కూడా చేయడం తగదు అని తెలియజేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెఎస్ఆర్‌టిసి బెంగుళూరు లైజనింగ్ ఆఫీసర్ ప్రశాంత్, బిజేపి నాయకులు ధనిశెట్టి రాము, తదితరులు పాల్గొన్నారు.

## నేడు గిద్దలూరులో ట్రాక్టర్లతో భారీ ర్యాలీ



**గిద్దలూరు, ఆగస్టు 11 ,ప్రభాతవార్త**
గిద్దలూరులోని కొత్తపట్నం ఫ్యామిలీ రెస్టారెంట్ దగ్గర నుండి కుమ్మరాం కట్ట వరకు ట్రాక్టర్లతో భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపాయి. నియోజకవర్గంలోని రైతాంగం పట్టణంలో ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజేపి నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని శాసనసభ్యులు కార్యాలయం నుంచి ఒక ప్రకటనలో కోరారు.

## నియోజకవర్గ అధ్యక్షులు ముద్రసు శ్రీనివాసరావు గౌడ్‌కు ఘన సన్మానం



**గిద్దలూరు, ఆగస్టు 11,ప్రభాతవార్త**
హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగిన శ్రీశ్రీశ్రీ సర్ధార్ సర్వాయి పాపన్న మహారాజ్ గౌడ్ 375వ జయంతి వార్షికోత్సవాల కార్యక్రమం సందర్భంగా గిద్దలూరు నియోజకవర్గ అధ్యక్షులు ముద్రసు శ్రీనివాసరావు గౌడ్‌కు జాతీయ అధ్యక్షులు వట్టికూటి రామారావు గౌడ్, ఆంధ్రప్రదేశ్ జై గౌడ్ ఉద్యమం అధ్యక్షులు చిట్టిబొమ్మ కిషోర్ గౌడ్ చేతుల మీదుగా ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం అభ్యున్నతికి చేపట్టబోయే అంశాలపై నాయకులతో చర్చించడం జరిగిందని ముద్రసు శ్రీనివాసరావు గౌడ్ తెలిపారు.

## మీ కోసం కార్యక్రమానికి మూడు అర్జీలు



**సంతనూతలపాడు, ఆగస్టు 11, ప్రభాతవార్త**
సంతనూతలపాడు రెవెన్యూ కార్యాలయంలో సోమవారం చేపట్టిన మీకోసం కార్యక్రమానికి మూడు అర్జీలు దాఖలైనట్లు సంతనూతలపాడు మండల తహసీల్దార్ ఎస్ఎల్ నారాయణరెడ్డి తెలిపారు. ఒకటి పట్టాదారు పాస్ పుస్తకానికి, మరొక రెండు అర్జీలు సర్వే కొలతలకు ఈ మేరకు ప్రజల నుండి వచ్చినట్లు తహసీల్దార్ నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో శారద, హౌసింగ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చెన్న రాయుడు, మండల వెలుగు ఏపీఎం టి.బాబురావు, ఎంఈఓ డి.వెంకారెడ్డి, మండల ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో వాసంతి, ఐసీడీఎస్ మండల సూపర్‌వైజర్లు సావిత్రి, పార్వతిబాయి, ఆర్‌డబ్ల్యుఎస్ ప్రతినిధి ఎం.సుబ్బారావు, వ్యవసాయశాఖ ప్రతినిధి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చురుకుగా జరుగుతున్న ఎన్ఎస్పీ కొప్పోలు మేజర్‌పై జంగిల్ క్లియరెన్స్, పూడిక తీత పనులు






**సంతనూతలపాడు, ఆగస్టు 11, ప్రభాతవార్త**
ఒంగోలు ఎన్నెస్పీ సబ్ డివిజన్ పరిధిలోని కొప్పోలు మేజర్ పరిధిలో సుమారు పది లక్షల వ్యయంతో జరుగుతున్న జంగిల్ క్లియరెన్స్, పూడిక తీత పనులు చురుగ్గా జరుగుతున్నాయి. 0-19 కిలోమీటర్ల వరకు ఈ పనులను ప్రారంభించారు. ఇప్పటి వరకు కొప్పోలు మేజర్ పరిధిలో 2.4 కిలో మీటర్ల పాటు ఈ పనులు పూర్తి అయ్యాయి. మంగమూరు, పేర్నమిట్ట, పరిధిలోని ఎన్నెస్పీ కాలువకు సంబంధించి మరొక రెండు కిలోమీటర్ల పాటు ఈ పనులు పూర్తయ్యాయి. మరొక పది రోజుల్లో కొప్పోలు మేజర్ పరిధిలో ఈ పనులు పూర్తి కానున్నాయి. అయితే ఎన్నెస్పీ కెనాల్ కొప్పోలు మేజర్‌కు సాగర్ నీరు విడుదల అయితే పనులు నిలిచిపోగలవు. ఒంగోలు సబ్ డివిజన్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు నల్లూరి కృష్ణారావు ఆధ్వర్యంలో రెండు ప్రొక్లైన్లు ద్వారా పనులు చురుకుగా జరుగుతున్నాయి. పనులు వేగవంతం నిమిత్తం మరొక రెండు ప్రొక్లైన్ పెట్టనున్నారు. ఒంగోలు సబ్ డివిజన్ ఎన్నెస్పీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే.బాపమ్మ, జేఈ కే.ప్రియదర్శిని తదితరులు సోమవారం ఈ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు నల్లూరి కృష్ణారావు, రైతు సంఘం నాయకులు ఈదర విష్ణువర్ధన్, రైతులు పాల్గొన్నారు.

## దోర్నాలలో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి వినతిపత్రం

**- రాజకీయ విభేధాలు పక్కన.. ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి కలిసి వచ్చిన పలు పార్టీల నాయకులు**

**- యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జీ గూడూరి ఎరిక్షన్‌బాబును కలిసి వినతిపత్రం అందజేత**



**పెద్దదోర్నాల, ఆగస్టు 11, ప్రభాతవార్త**
దిగువ శ్రీశైలంగా పేరొందిన మండల కేంద్రమైన పెద్దదోర్నాలలో దశాబ్దాల తరబడి ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి నోచుకోలేదని, మీరైనా చొరువతీసుకొని పెద్దదోర్నాలలో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాంచాలని కోరుతూ సోమవారం పెద్దదోర్నాల మండలంలోని పలు పార్టీల నాయకులు,రాజకీయ విభేధాలుపక్కన పెట్టి యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జీ గూడూరి ఎరిక్షన్‌బాబును మార్కాపురంలోని ఆయన గృహంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ వినతిపత్రం అందజేసిన వారిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎక్కంటి మల్లారెడ్డి, ఎక్కంటి వీర నారాయణరెడ్డి, చిట్యాల కాశిరెడ్డి, తంగిరాల రామిరెడ్డి, చాప వెంకటేశ్వరరెడ్డి, తెలుగుదేశం నాయకులు, ఒంగోలు పార్లమెంటు ఉపాధ్యక్షుడు షేక్ మాబు, మాజీ ఎంపీపీ ఎంవీ ప్రభాకర్, ఆదినారాయణ, తదితరులు ఉన్నారు. దశాబ్దాలుగా దోర్నాల ఆర్టీసీ బస్టాండ్‌కు నోచుకోలేదు. మీరైనా పెద్దదోర్నాల మండల ప్రజల చిరకాల వాంఛ నెరవేర్చాలని పార్టీలకు అతీతంగా వెళ్లి యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జీ గూడూరి ఎరిక్షన్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. ఇదిలా ఉంటే గూడూరి ఎరిక్షన్‌బాబు మనసున్న మంచి మనిషి అని పేరుంది. ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటాడని ప్రజల పక్షాన నిలబడే ప్రజా సేవకుడని ప్రజలు భావిస్తున్నారు. పెద్దదోర్నాల మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్, టీడీపీ నాయకులు కలిసి వెళ్లి వినతిపత్రం అందజేయడమే గూడూరి ఎరిక్షన్‌బాబు మంచితనానికి నిదర్శనం అని పలువురు చర్చించుకుంటున్నారు.

# భక్తిశ్రద్ధలతో పోలేరమ్మకు పొంగళ్లు



**తాళ్లూరు, ఆగస్టు 11, ప్రభాతవార్త**
మండలంలోని నాగంబొట్లపాలెంలో పోలేరమ్మ తల్లి కొలుపుల సందర్భంగా సోమవారం అమ్మవారికి గ్రామంలో మహిళలు సామూహిక పొంగళ్లు సమర్పించారు. వేకువ జాము నుండే మహిళలు భక్తిశ్రద్ధలతో పొంగళ్లు పెట్టి సామూహికంగా సాంప్రదాయ బద్ధంగా డప్పు వాయిద్యాలతో గ్రామోత్సవంగా స్వాములతో కలిసి వెళ్లి మొక్కులు చెల్లించారు. గ్రామంలో పోలేరమ్మ తల్లి కొలుపులు గత ఎనిమిది రోజుల నుండి పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామంలో భక్తి భావంతో సాంప్రదాయ పద్దతులతో కార్యక్రమాలు నిర్వహిస్తుండటంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఇక మంగళవారం గ్రామంలో సామూహిక కుటుంబ భోజనాలు నిర్వహిస్తుండటంతో బంధుమిత్రుల రాకతో గ్రామంలో అధిక సంఖ్యలో ప్రజలు, బంధువులతో కళకళలాడుతుంది.

## రెండు ఆర్టీసీ బస్సులు ఢీ.. ఆరుగురికి గాయాలు

**- శ్రీశైలం ఘాట్ చిన్నారుట్ల సమీపంలో రోడ్డు ప్రమాదం**




**పెద్దదోర్నాల, ఆగస్టు 11, ప్రభాతవార్త**
ఎదురెదురుగా వస్తున్న రెండు ఆర్టీసీ బస్సులు ఒక దానికొకటి ఢీ కొనడంతో ఆరుగురికి స్వల్ప గాయాలైన సంఘటన పెద్ద దోర్నాల మండల పరిధి శ్రీశైలం ఘాట్ రోడ్డు తుమ్మలబైలు, చిన్నారుట్ల సమీపంలో సోమవారం జరిగింది. ఆత్మకూరు డిపో, నూజివీడు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులు ఒక దానికొకటి ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. డ్రైవర్ ఒకరు బస్సుల మధ్య ఇరుక్కుపోయారు. అదృష్టవశాత్తు ప్రాణాపాయం తప్పింది. ఈ రోడ్డు ప్రమాదంలో స్వల్ప గాయాలతో క్షతగాత్రులకు ప్రాణాపాయం తప్పింది. క్షతగాత్రులను దోర్నాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. రోడ్డు ప్రమాదానికి గురైన ఆర్టీసీ బస్సులు రోడ్డుకు అడ్డం కావడంతో ఇరువైపులా పది కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ స్తంభించిపోయింది. దీంతో శ్రీశైలం వైపుకు వెళ్లే భక్తులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటీన సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను దోర్నాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఆర్టీసీ బస్సులను పోలీసులు క్రేన్ల సహాయంతో తొలగించారు. ట్రాఫిక్ అంతరాయం తొలగడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చు కున్నారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ముప్పా సురేష్‌బాబుకు సుప్రీం కోర్టులో ఎదురుదెబ్బ



**నాగులుప్పలపాడు,ఆగస్టు 11,ప్రభాతవార్త**
వీరయ్య చౌదరి హత్య కేసు నిందితుడు ముప్పా సురేష్ బాబుకు సుప్రీం కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. సురేష్‌బాబుకు ముందస్తుబెయిల్ ఇచ్చేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. ఒంగోలు టీడీపీ నేత వీరయ్య చౌదరి హత్య కేసులో.. ముప్పా సురేష్ బాబు ప్రధాన నిందితుడుగా ఉన్నారు. వీరయ్య చౌదరి హత్య కేసులో పోలీసులు ఇప్పటికే 9 మందిని అరెస్టు చేశారు. ప్రధాన నిందితుడు సురేష్‌బాబు పరారీలో ఉన్నట్లు, గతంలో పోలీసులు చెప్పారు. ఈ కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని సురేష్‌బాబు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ రాజేష్ బిందాల్, జస్టిస్ మన్మోహన్ ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. ముందస్తు బెయిల్ పొందేందుకు పిటిషనర్‌కు అర్హత లేదని ధర్మాసనం తెలిపింది. డబ్బులు చేతులు మారడం, ఫోన్ కాల్స్ వంటి ఆధారాలు ఉన్నాయని వ్యాఖ్యానించింది. మిగిలిన నిందితులకు రెగ్యులర్ బెయిల్ వచ్చిందని, సురేష్‌బాబు తరుపున న్యాయవాది సుప్రీం కోర్టుకు తెలుపగా.. కింది కోర్టులోనే తేల్చుకోవాలని పిటిషనర్ న్యాయవాదికి ధర్మాసనం స్పష్టం చేసింది. ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు అర్హత లేదంటూ సురేష్‌బాబు పిటిషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది.

## మంత్రి స్వామిని కలిసిన నూతన సొసైటీ చైర్మన్లు



**టంగుటూరు, ఆగస్టు 11, ప్రభాతవార్త**
తూర్పు నాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని ఇటీవల ఎన్నికైన కొండపి నియోజకవర్గంలోని పలువురు సొసైటీ చైర్మన్లు సోమవారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు. జరుగుమల్లి సొసైటీచైర్మన్ నల్లమోతు వెంకటేశ్వర్లు, పొన్నలూరు మండలం చిరికూరు సొసైటీ చైర్మన్ మాల్యాద్రి, ముప్పాళ్ల సొసైటీ చైర్మన్ మన్నెం బ్రహ్మయ్య, మర్రిపూడి మండలం చిమట సొసైటీ చైర్మన్ నూకసాని వెంకట్రావు, మర్రిపూడి సొసైటీ చైర్మన్ యర్రమోతుల శ్రీను, కొండపి సొసైటీ చైర్మన్ రావినూతల రవిబాబు, టంగుటూరు సొసైటీ చైర్మన్ మక్కెన హరిబాబు తదితరులు మంత్రి స్వామిని మర్యాదపూర్వకంగా కలిశారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న డాక్టర్ మాదాసి



**టంగుటూరు, ఆగస్టు 11, ప్రభాతవార్త**
కొండపి మండలం ఉప్పలపాడు గ్రామనాయకులు ఆహ్వానం మేరకు ఎస్‌జీవీఎస్ కన్వెన్షన్ ఒంగోలు నందు వెన్నుపూసల నరసారెడ్డి కుమారుని వివాహ వేడుకలో కొండపి నియోజకవర్గ మాజీ సమన్వయకర్త, పీడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న డాక్టర్ ఉగ్ర, పువ్వాడి, పాలపర్తి



**పామూరు, ఆగస్టు 11, ప్రభాతవార్త**
పామూరు మండలం తూర్పు కట్టకిందపల్లిలో జరిగిన శ్రీ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, పామూరు మండల టీడీపీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, కనిగిరి ఏఎంసీ వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో మెంటా నరసింహారావు, ఉప్పలపాటి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పీ4 బంగారు కుటుంబం పథకాలపై సిబ్బందికి అవగాహన కల్పించాలి

**- కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డి**



**కనిగిరి, ఆగస్టు 11, ప్రభాతవార్త**
ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పీ4 విధానం, బంగారు కుటుంబం కార్యక్రమంపై సచివాలయ సిబ్బంది పూర్తి అవగాహన కలిగి ఉండాలని కనిగిరి మున్సిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్‌రెడ్డి సూచించారు. సోమవారం పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ , సచివాలయ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ పీ4 నూతన మార్గదర్శకాల ప్రకారం రిజిస్ట్రేషన్ ప్రక్రియను సిబ్బంది సక్రమంగా అమలు చేయాలని, బంగారు కుటుంబాలను గుర్తించి అర్హులకు లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే అనర్హులను జాబితా నుండి తొలగించాల్సిందిగా ఆదేశించారు. పట్టణ ప్రజలందరూ బంగారు కుటుంబంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సమావేశంలో మేనేజర్ ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాయబ్ రసూల్, ఆర్ఐ ప్రదీప్, మున్సిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కండ్లగుంట పీఏసీఎస్ చైర్మన్‌గా ఎన్నికైన మున్నంగికి శుభాకాంక్షలు తెలిపిన తేళ్ల



**నాగులుప్పలపాడు, ఆగస్టు 11, ప్రభాతవార్త**
కండ్లగుంట పీఏసీఎస్ చైర్మన్‌గా ఎన్నికైన మున్నంగి పున్నారెడ్డికి మండల పార్టీ అధ్యక్షులు తేళ్ల మనోజ్‌కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పున్నారెడ్డికి ఈ పదవి రావడానికి సహాయ సహకారాలు అందించిన ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్‌కు ధన్యవాదాలు తెలియజేశారు.

8_8.qxd 8/12/2025 12:21 AM Page 1



## కనిగిరి పీఏసీఎస్ ఛైర్మన్‌గా అద్దంకి రంగబాబు ఎన్నిక

### - ఎమ్మెల్యే ఉగ్రకు కృతజ్ఞతలు, ఆర్యవైశ్యుల శుభాకాంక్షల వెల్లువ





**కనిగిరి, ఆగష్టు 11, ప్రభాతవార్త**

కనిగిరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(పీఏసీఎస్) ఛైర్మన్‌గా అద్దంకి రంగబాబు ఎన్నికైన సందర్భంగా సొసైటీ సింగిల్ విండో అధ్యక్షులు అద్దంకి రంగబాబు, డైరక్టర్లు ఎం.వెంకట సుబ్బయ్య, షేక్‌పీర్ల బరిహిమం సోమవారం అమరావతి మైదానంలో గౌరవ శాసనసభ్యులు డాక్టర్ ముక్కుఉగ్ర నరసింహారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్రను ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ సింగిల్ విండో సొసైటీ అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేయాలి అన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగాలన్నారు. సభ్యులంతా ఏకతాటిపై పనిచేస్తే సొసైటీ అభివృద్ధి సులభం అవుతుందని సూచించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ అద్దంకి రంగబాబుకి ఆర్యవైశ్య సంఘం నేతల నుండి అభినందనలు వెల్లువెత్తాయి. మాజీ మార్కెట్ యార్డు సొసైటీ వైస్ ప్రెసిడెంట్ ఐవీ నారాయణ, శ్రీషిర్డీ సాయిబాబా దేవస్థానం అధ్యక్షులు కొప్పరపు సత్యాలు, ప్రముఖ న్యాయవాది చొప్పరపు వాసు, చలువాదిబాబు, గొంట్లమల్లిఖార్జునరావు,వెలుగురు చంద్రశేఖర్, దర్శి వెంకట సుబ్రహ్మణ్యం(యువరాజ్), గోనుగుంట్ల పవన్ కుమార్, కనిగిరి మండల ఆర్యవైశ్య అధ్యక్షులు మామిడి రమేష్, అద్దంకి రంగా, గొల్ల భాస్కరరావు, కోట సురేష్‌బాబు, కొలిపర్తి మారుతి కుమార్, కాకుమాని వెంకటేశ్వర్లు, ఒలేటి చిన్న, నార్లపాటి మల్లి, పైడిమర్రి సత్యం, ప్రదీప్ తదితర ఆర్యవైశ్య నాయకులు అద్దంకి రంగబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. సంఘం పట్ల నిబద్ధత, రైతు సంక్షేమం పట్ల కట్టుబాటు కలిగిన నాయకుడిగా అద్దంకి రంగబాబు ఎన్నిక ప్రాంతీయంగా చర్చనీయాంశమైంది.

## శిగా కుటుంబ పెండ్లి పిలుపు..

### - వైఎస్సార్‌సీపీ నేతలకు ఆహ్వానం

**కనిగిరి, ఆగష్టు 11, ప్రభాతవార్త**



కనిగిరి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్, ప్రకాశం జిల్లా వైఎస్సార్‌సీపీ ఉపాధ్యక్షులు గుంటక తిరుపతిరెడ్డిని సోమవారం స్టేట్ మాజీ చేనేత డైరక్టర్ శిగాకృష్ణారావు తన కుమార్తె వివాహానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు గొరిగే లక్ష్మీనారాయణ, వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు పాల్గొన్నారు.

## కోటపాటి వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర, కోటపాటి, ఇరిగినేని, దారపనేని, బైరెడ్డి, గుర్రం


**పామూరు, ఆగష్టు 11, ప్రభాతవార్త**



కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం బొట్లగూడూరు తెలుగుదేశం పార్టీ నాయకులు కోటపాటి నరసింహారావు వెంకట రమాదేవి దంపతుల జేష్ట పుత్రుడు చిరంజీవి లోకేష్, పీసీపల్లి మండలం పీసీపల్లి గ్రామ వాస్తవ్యులు వీరపనేని చెన్నారావు, రమణమ్మ దంపతుల ఏకైక కుమార్తె అనూష వివాహ వేడుకలు పామూరు పట్టణంలోని పువ్వాడి కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, టీడీపీ నాయకులు ఇరిగినేని రవీంద్రబాబు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్‌రావు, కనిగిరి మాజీ ఏఎంసీ ఛైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, మోపాడు టీడీపీ నాయకులు గుర్రం వెంకటేశ్వర్లు పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకల్లో అడుసుమల్లి నరసింహారావు, యోగానంద్, దేవరపు మాల్యాద్రి, మోపాడు రిజర్వాయర్ నీటి సంఘం ఛైర్మన్ చుంచు కొండయ్య, వైస్ ఛైర్మన్ మోరబోయిన నరసింహారావు, బొట్లగూడూరు మాజీ సర్పంచ్‌లు మాలకొండరాయుడు, విశాలమ్మ, మోపాడు టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు మోరబోయిన గిడ్డయ్య యాదవ్, డాక్టర్ కోటపాటి చంద్రశేఖర్, దారపనేని సుబ్బారావు, యరసింగు రాయుడు, డీఎంకే రాయుడు(చినరాయుడు), అనపర్తి వెంకటేశ్వర్లు, కమ్మ లక్ష్మయ్య చౌదరి, అనపర్తి శశి, రాయవరపు శ్రీకాంత్, పాలపర్తి వెంకటేశ్వర్లు( కోట చిన్న వెంకటేశ్వర్లు, కౌలూరి ఖాజా రహమతుల్లా, తడికమల్ల సుబ్బారావు, కోటపాటి వారి బంధుమిత్రులు, వీరపనేని వారి బంధుమిత్రులు దేవరపు వారి బంధుమిత్రులు, కమ్మవారి బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు.

## మెడబలిమి, పెనుమాల వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర, కోటపాటి, ఇరిగినేని, దారపనేని, బైరెడ్డి, గుర్రం

**పామూరు, ఆగష్టు 11, ప్రభాతవార్త**



కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం మోట్రావులపాడు గ్రామ వాస్తవ్యులు మెడబలిమి మునలయ్య, నాగార్జునమ్మ దంపతుల కనిష్ట పుత్రుడు జయశ్రీ, మోట్రావులపాడు గ్రామ వాస్తవ్యులు పెనుమాల గురవయ్య, రాములమ్మ దంపతుల కుమారుడు చిరంజీవి లక్ష్మీనారాయణల వివాహ వేడుకలు ఆదివారం రాత్రి మోట్రావులపాడు గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, టీడీపీ నాయకులు ఇరిగినేని రవీంద్రబాబు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్‌రావు, కనిగిరి మాజీ ఏఎంసీ ఛైర్మన్ దారపనేని చంద్రశేఖర్‌రెడ్డి, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, పామూరు టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, మోపాడు టీడీపీ నాయకులు గుర్రం వెంకటేశ్వర్లు పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు. వివాహ వేడుకల్లో పాలపర్తి వెంకటేశ్వర్లు, పామూరు పట్టణ యూనిట్ ఇన్‌ఛార్జ్ షేక్ గౌస్‌భాషా, మాజీ జడ్పీటీసీ మెడబలిమి గురవయ్య, మెడబలిమి వెంకట్రావు, పామూరు పట్టణ టీడీపీ మాజీ అధ్యక్షులు షేక్ ఖాజా రహంతుల్లా, తడికమల్ల సుబ్బారావు, కౌలూరి ఖాజా రహమతుల్లా, మెడబలిమి వారి కుటుంబ సభ్యులు, పెనుమాల వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు.

## ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

**దర్శి, ఆగష్టు 11, ప్రభాతవార్త**



దర్శి పట్టణంలోని సుందువారిపాలెం నందు నివాసం ఉంటున్న ఉప్పు నారాయణ(27) అవివాహిత యువకుడు సోమవారం ఉదయం విద్యుత్ షాక్‌తో మరణించడం జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. రోజు లాగానే గేదెలకు గడ్డి మేత తెచ్చుకునే క్రమంలో ప్రమాదవశాత్తు వైర్లు పచ్చిగా ఉన్న జొన్నగడ్డి తగిలి అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. ఈ సంఘటనతో ఒక్కగానొక్క కుమారుడిని కోల్పోయి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరు విలపిస్తున్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### - ఎమ్మెల్యే కొండయ్య



**చీరాల టౌన్, ఆగష్టు 11, ప్రభాతవార్త**

పట్టణంలోని స్థానిక బాపనమ్మ, కళ్యాణ మండపంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం 28వ వార్షికోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య పాల్గొన్నారు. సంఘం సీనియర్ సభ్యులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చొరువ చూపుతానన్నారు. రావాల్సిన ఎరియర్స్ గురించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ ఛైర్మన్ మించాల సాంబశివరావు, వైస్ ఛైర్మన్ పొత్తూరి సుబ్బయ్య, సభాధ్యక్షులు బత్తుల బ్రహ్మారెడ్డి, కోశాధికారి గుత్తి శివకుమార్, విశ్రాంత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఐదుగురు పేకాట రాయుళ్లు అరెస్టు



**చీరాల, ఆగష్టు 11, ప్రభాతవార్త**

మండలంలోని రాజుబంగారుపాలెం గ్రామంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో ఐదుగురు పేకాట రాయుళ్లను అరెస్టు చేసి వారి వద్దనుంచి రూ.5200 నగదును స్వాధీనపరుచుకున్నట్లు పోలీసులు తెలిపారు.

## భూ కబ్జాలు, భూ ఆక్రమణలపై కలెక్టర్‌కు ఫిర్యాదు

### - డీపీఓ, ఎంపీడీఓ, ఏవో, తహశీల్దార్, వీఆర్వోలపై అవినీతి ఆరోపణలు

**చీరాల, ఆగష్టు 11, ప్రభాతవార్త**



వేటపాలెం స్ట్రయిట్ కట్ కరకట్ట ఆక్రమణ దత్తక్షేత్రం 6 నంబర్ ప్లాట్ నివేశన స్థలం క్రయ విక్రయాలు, రోడ్డు ఆక్రమించి నిర్మించిన అక్రమ భవనం తొలగింపు వ్యవహారంలో అవినీతికి పాల్పడి అధికార దుర్వినియోగం చేసి, జిల్లా కలెక్టర్ కార్యాలయానికి తప్పుడు నివేదికలతో చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడిన జిల్లా పంచాయతీ అధికారి, వేటపాలెం మండల పరిషత్ అధికారి, చల్లారెడ్డిపాలెం పంచాయతీ కార్యదర్శి, అప్పటి వేటపాలెం తహశీల్దార్, చల్లారెడ్డిపాలెం–2 వీఆర్వోలు ప్రభుత్వ ఆస్తుల ఆక్రమణలను ప్రోత్సహించి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడిన వ్యవహారంపై ప్రత్యేక విచారణ జరిపి ఆక్రమణదారులపై క్రిమినల్ చర్యలతో పాటు ఆక్రమణలు తొలగించి సహకరించిన రెవెన్యూ, పంచాయతీ రాజ్ అధికారులపై క్రమశిక్షణా చర్యలు చేపట్టాల్సిందిగా కోరుతూ సీనియర్ జర్నలిస్టు ఎన్‌నాగార్జునరెడ్డి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్‌కి ఫిర్యాదు చేశారు. నాయునిపల్లి రెవెన్యూ గ్రామ సర్వే నెంబరు 157/4బీ, 513, 514 మొత్తం 74 సెంట్లు భూమితో సహ వేటపాలెం స్ట్రయిట్ కట్ కరకట్ట ఆక్రమించినట్లు నిర్ధారణ చేసిన రెవెన్యూ పంచాయతీ రాజ్, డ్రైనేజీ శఖల అధికారులు కల్లూరి నాగరాజు ఈ రోజు వరకు ఎటువంటి క్రిమినల్ చర్యలు గాని, ఆక్రమణ తొలగింపు చర్యలు గానీ చేపట్టలేదని నాగార్జునరెడ్డి ఫిర్యాదులో పేర్కొన్నారు. కరకట్ట ఆక్రమణ విషయమై పీజీఆర్ ఎస్ నందు పలు ఫిర్యాదులు చేసినప్పటికి ఈ రోజు వరకు ఎటువంటి చర్యలు చేపట్టకపోగా ఆక్రమణ దారులతో కుమ్మక్కు అయిన వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి, వేటపాలెం ఎంపీడీఓ, తహశీల్దార్, డీపీఓ అవినీతికి పాల్పడి ఆక్రమణ తొలగించినట్లు తప్పుడు నివేదికలతో జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని తప్పుదారి పట్టించారని, అంతే కాకుండా ఏపీ లోకాయుక్త జారీ చేసిన ఉత్తర్వులను సైతం బుట్టదాఖలు చేసిన డీపీఓ భూ కబ్జాలను ప్రోత్సహిస్తున్నారని నాగార్జునరెడ్డి డీఆర్వోకు ఫిర్యాదు చేశారు.

**రోడ్డు ఆక్రమణపై స్పందించని అధికారులు :**

అదే విధంగా చల్లారెడ్డిపాలెం పంచాయతీ దత్తత క్షేత్రం కాలనీ ఆరవ నెంబరు ప్లాటు నివేశన స్థలం క్రయ విక్రయాలు జరిపిన యర్రవరపు దుర్గారావు పంచాయతీ రోడ్డు ఆక్రమించి అక్రమ భవన నిర్మాణం చేసిన వ్యవహారంలో నమోదైన ఫిర్యాదు లో వేటపాలెం తహశీల్దార్, చీరాల ఆర్డీఓలు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం నివేశన స్థలం ప్లాట్ నెంబరు 6 క్రయ విక్రయాలు జరిగింది వాస్తవమేనని, నివేశన స్థలం తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని తెలిసినప్పటికి ఈ రోజు వరకు స్వాధీనం చేసుకోకపోగా, అవినీతికి పాల్పడిన వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి, వేటపాలెం ఎంపీడీఓ, తహశీల్దార్, డీపీవో ఉద్దేశపూర్వకంగా అక్రమ నిర్మాణాలను ఆక్రమణలను ప్రోత్సహించారని నాగార్జునరెడ్డి ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదులతో పాటు ఆధారాలను పరిశీలించి జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఫిర్యాదుదారుడు తెలియజేశారు.

## రాష్ట్ర జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 2025

### క్రీడాకారులకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య

**చీరాల, ఆగష్టు 11, ప్రభాతవార్త**



చీరాలలో 36వ ఏపీ రాష్ట్ర జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 2025 క్రీడాకారులకు ప్రైస్ డిస్ట్రిబ్యూషన్ చేసిన చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య. చీరాల టీడీపీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చీరాలలో రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. నిరంతరం సాధన చేసి సత్తా చాటిన క్రీడాకారులను అభినందించారు. వివిధ ప్రాంతాల నుండి సుమారుగా 2000 మంది క్రీడాకారులు పాల్గొనగా గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ మించాల సాంబశివరావు, కాలేజీ ప్రిన్సిపాల్ పొగడదండ రవికుమార్, చీరాల మన్‌టౌన్ సీఐ సుబ్బారావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## చేనేతలను ఆదుకుంటున్న కూటమి ప్రభుత్వం

**చీరాల, ఆగష్టు 11, ప్రభాతవార్త**



చేనేతల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అన్ని విధాల సహకారం అందిస్తూ ఆదుకుంటుందని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. దేశాయిపేట పంచాయతీ నూనె మిల్లు సెంటర్ నందు థాంక్యూ సీఎం సార్ ఫ్రోగ్రాం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య, చీరాల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్, యువనాయకులు మద్దులూరి అమర్నాథ్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. చేనేతరంగాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తూ చేనేతల ఆదాయాన్ని రెట్టింపు చేయాలని సంకల్పంతో పని చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు ఆప్కో ఛైర్మన్ సజ్జ హేమలత, ఏఎంసీ ఛైర్మన్ కౌతరపు జనార్ధన్, మున్సిపల్ ఛైర్మన్ మించాల సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

## దుగ్గిరాల గోపాలకృష్ణయ్య స్మారక మందిరం ఏర్పాటు చేయాలి



**చీరాల టౌన్, ఆగష్టు 11, ప్రభాతవార్త**

స్వాతంత్ర సమరయోధులు ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య స్మారక మందిరం ఏర్పాటు చేయాలని దుగ్గిరాల గోపాల కృష్ణయ్య ఆశయ సాధన కమిటీ, శ్రీ వివేకానంద సేవాసమితి చీరాల ఆధ్వర్యంలో చీరాల ఆర్డీఓ ఆఫీసు నందు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రశేఖర్ నాయుడు ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దుగ్గిరాల గోపాలకృష్ణయ్య ఆశయ సాధన కమిటీ కన్వీనర్ సర్విశెట్టి సుబ్బరామయ్య కోకన్వీనర్ డాక్టర్ తాడివలస దేవరాజు మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, చీరాల– పేరాల ఉద్యమ నేత కిశే ఆంధ్ర రత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య, చీరాల వారి యొక్క స్థలం 20 ఎకరాలు గతం నందు చీరాల రామనగర్ నందు ఉంది. వారు గతించిన తదుపరి శ్రీ మధాంధ్ర విద్యా పీఠగోష్టి, చీరాల వారు ఏపీఎస్ ఆర్టీసీ చీరాల వారికి వర్క్ షాపు, గ్యారేజీ నిమిత్తం అమ్మినారు. పోగా మిగులు స్థలం 2 ఎకరాలు ఉంది. ఆ స్థలంను సర్వే చేసి కమిటీ వారికి ఇప్పించాల్సిందిగా ఆర్డీఓకి విజ్ఞప్తి చేశారు. ఆ స్థలం నందు ఆంధ్రరత్నం వారి స్మారక మందిరం, ప్రజా ప్రయోగకరమైన ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ప్రజా సమావేశాలు, గ్రంధాలయం,హాస్పిటల్, సుందరమైన పార్కు,శ్రీ కోదాండ రామాలయం నిర్మించగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కే.సాయి ప్రభాకరరావు, గుంటూరు హరి ప్రసాదరావు, మువ్వల శివ ప్రసాదరావు, ఎంఎస్ ప్రసాదరావు, కాకర్ల వెంకటేశ్వరరావు, శంకరశెట్టి నాగేశ్వరరావు, కోట శంకర నారాయణ, తడివర్తి చంద్ర పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు అమలు చేయలేక చేతులెత్తేసిన కూటమి సర్కార్

**త్రిపురాంతకం ,ఆగష్టు 11, ప్రభాతవార్త**





ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పదవీకాంక్షతో ఎన్నికలసమయంలో సాధ్య పడని, అలవి కాని హామీలను ఇచ్చి తాను ముఖ్యమంత్రి అయ్యాక ఇచ్చిన హామీలను అమలుచేయలేక చేతులెత్తేశారని ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ప్రజలను నమ్మించి ఇంతగా వంచన చేసిన ముఖ్యమంత్రి ఎక్కడలేదని ప్రజలను నమ్మించి నమ్మక ద్రోహం చేశారని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ విమర్శించారు. త్రిపురాంతకం మండల కేంద్రంలో బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.ముందుగా మండల కేంద్రం లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి అనంతరం అభిమానుల కేరింతల నడుమ ఆర్యవైశ్య సత్రంలో కొంతవరకు ర్యాలీ నిర్వహించి వచ్చిన కార్యకర్తలు, నాయకులతో కలిసి సభావేదిక వద్దకు చేరుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రజలను మోసం చేయడం, అబద్దాలు ఆడటం తప్ప రాష్ట్ర ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. 40 ఏళ్ళ ఇండస్ట్రీ అని చెప్పుకునే బాబు రాష్ట్రంలో ప్రజలకు గుర్తుండే పథకం ఏదైనా చేశాడా అని ప్రశ్నించారు. అభివృద్ధి, సంక్షేమం అంటే వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని గుర్తు చేసుకుంటారని అన్నారు. పేద ప్రజల వద్దకు పరిపాలన తెచ్చిన ఘనత జగనన్నకు దక్కుతుందని అన్నారు. పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలో ఒక్కసారి 50వేల డాక్టర్ పోస్టులు ఇచ్చిన ఘనత జగనన్నదన్నారు. స్వతంత్ర భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి కూడా సింగిల్ నోటిఫికేషన్ ద్వారా లక్ష30వేల శాశ్వత ఉద్యోగాలను ఇచ్చిన ఘనత ఒక్క జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు.అంతేకాకుండా 17 మెడికల్ కళాశాలలను, ఫిషింగ్ హార్బర్లను, పోర్టులను తీసుకొచ్చిన ఘనత ఒక్క జగన్‌కే దక్కుతుందని ఆయన అన్నారు. గతంలో కూడా 2014లో 600 అమలు కాని హామీలను ఇచ్చి చేయటానికి చేతకాక వెబ్సైట్ నుండే మేనిఫెస్టోను తొలగించిన ఘనత ఒక్క చంద్రబాబుకే దక్కుతుందని ఆయన విమర్శించారు. బాబు ష్యూరిటీ అంటూ ఎన్నికల్లో గెలవక ముందు ఒక్కొక్క ఇంటికి రూ.6లక్షల, రూ.5లక్షలు ఇస్తానంటూ చంద్రబాబు అబద్దపు హామీలు ఇచ్చారన్నారు.

**సూపర్ సిక్స్ పథకాలంటూ ప్రజలను మోసం చేసిన చంద్రబాబు :**

సూపర్ సిక్ పథకాలంటూ 143 హామీలు అమలు చేస్తామని చెప్పి మళ్ళీ ప్రజలను మోసం చేశారని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. అడ్డగోలుగా హామీలిచ్చి గద్దెనెక్కిన తర్వాత పథకాలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. రెడ్‌బుక్ పేరుతో స్వీయ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్సీపి నేతలపై తప్పుడు కేసులు బనాయించి వేధించడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అంతరించిపోయే రాచరిక పాలన నడుస్తుందని ఆయన అన్నారు. చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చక పోవడంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వస్తుండడంతో వారి దృష్టిని మరల్చేందుకు డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి క్యూ ఆర్‌కోడ్‌లను ఆవిష్కరించారు. దీనిని పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళాలని కోరారు. నమ్మక ద్రోహం.. బాబు నైజం క్యూఆర్ కోడ్‌లను ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆవిష్కరించారు.

**నియోజకవర్గంలో దోచుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్న కూటమి నాయకులు :**

నియోజకవర్గంలోని కూటమి నాయకులు చేయని దోపిడీ అంటూ లేదని, ఇసుక, మద్యం, బియ్యం లాంటి అక్రమ పనులు చేస్తూ దోచుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నారని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ విమర్శించారు. గ్రామాల్లోకి ఇసుక రావాలంటే కప్పం చెల్లించనిదే రాదని, వస్తే వారిపై కేసులు నమోదు చేయడం ఎంతవరకు న్యాయమని ఆయన ప్రశ్నించారు. నియోజకవర్గ ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అంటూ కల్లిబొల్లి మాటలు చెబుతూ నాయకులు వారి దోపిడీని యధేచ్ఛగా సాగిస్తున్నారని అన్నారు. ప్రజలు నాయకులు చేస్తున్న దోపిడి కార్యక్రమాలను ప్రశ్నించాలని కోరారు.

**మార్కెట్ యార్డు ఛైర్మన్ పదవి విషయంలో ఎస్టీలకు అన్యాయం :**

నియోజకవర్గంలో మార్కెట్ యార్డు ఛైర్మన్ పదవి విషయంలో ఎస్టీలకు కూటమి ప్రభుత్వం అన్యాయం చేసిందని పదవి ఎస్టీకి కేటాయిస్తే దానిని అగ్రవర్ణాల వారికి కట్టపెట్టారని ఇది ఎస్టీలకు అన్యాయం చేయడం కాదా అని ఆయన ప్రశ్నించారు. ఇదే జగనన్న పరిపాలనలో ఎస్సి, ఎస్టిఇలకు తగిన న్యాయం జరిగిందని, చంద్రబాబు ఎస్సీ, ఎస్టిలను మోసం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఆళ్ల సుబ్బమ్మ,గ్రంధాలయ మాజీ ఛైర్మన్ వెంకట పిచ్చయ్య,మండల కన్వీనర్ సింగారెడ్డి పోలిరెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు శేషం రంగబాబు, మూడేముల సర్పంచ్ రాధకృష్ణ,మాజీ సర్పంచ్ మురారి గాలయ్య, దగ్గుల గోపాల్‌రెడ్డి, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన లయన్స్‌క్లబ్ ఆఫ్ దర్శి స్నేహ సభ్యులు

**దర్శి, ఆగష్టు 11, ప్రభాతవార్త**



లయన్స్‌క్లబ్ ఆఫ్ దర్శి స్నేహ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎస్సెస్పీ కాలనీ దగ్గర ఉన్నటువంటి ముగ్గురు నిరుపేదల కుటుంబ సభ్యులకు ఒక నెలకు సరిపడా పది వేల రూపాయల విలువ గల నిత్యవసర సరుకులు, పండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి గ్యాట్ మార్కెటింగ్ కోఆర్డినేటర్ లయన్ కల్లూరు విద్యాసాగర్‌రెడ్డి, జోనల్ ఛైర్మన్ కోటహనుమంతరావు,క్లబ్ సెక్రటరీ పానుగంటి సత్యనారాయణ గుప్తా,ట్రెజరర్ గుడిపాటి అశోక్, క్లబ్ సభ్యులు చింతా తిరుపతిరెడ్డి,అంబటి గోవిందరెడ్డి, యనుమల నర్సారెడ్డి,ఏఎన్ఎం సుశీల తదితరులు పాల్గొన్నారు.

## 13న దర్శి పోలీస్‌స్టేషన్‌లో ద్విచక్ర వాహనాలకు వేలం

**దర్శి, ఆగష్టు 11, ప్రభాతవార్త**

దర్శి పోలీసు వారు వివిధ కేసులలో సీజ్ చేసి దర్శి పోలీసు స్టేషన్ నందు భద్రపరిచిన 6 ద్విచక్ర వాహనాలు వేలం ద్వారా అమ్మకం చేయవలసి ఉంది. సదరు 6 ద్విచక్ర వాహనాలు శ్రీ ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ వారిచే ఈనెల 13న దర్శి పోలీసు స్టేషన్ నందు బహిరంగ వేలం వేయబడును. ఆసక్తి గల వారు ఈనెల 13న దర్శి పోలీసు స్టేషన్ నందు జరుగు బహిరంగ వేలంనకు హాజరు కాగలరని తెలియజేశారు.

## ప్రైవేటు డిగ్రీ కాలేజీల మేనేజ్‌మెంట్ సమస్యలు పరిష్కరించాలి

### - రాష్ట్ర ప్రైవేటు కాలేజీల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ సెక్రటరీ పాదిలి పెద్దిరాజు

**దర్శి,ఆగష్టు 11, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు డిగ్రీ కాలేజీ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగష్టు 13వ తేదీ బుధవారం తాడేపల్లిలోని సోషల్ వెల్ఫేర్ కార్యాలయం వద్ద శాంతియుత ధర్నా నిర్వహించాలని రాష్ట్ర అసోసియేషన్ నిర్ణయించడం జరిగింది. దీని జయప్రదం చేయాలని ఏపీ ప్రైవేటు డిగ్రీ కళాశాల మేనేజ్‌మెంట్ అసోసియేసన్ జనరల్ సెక్రటరీ డాక్టర్ పి.పెద్దిరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా అనగా 2023–24 విద్యా సంవత్సరానికి 3 విడతల ఆర్‌టీఎఫ్ 2024–25 విద్యా సంవత్సరానికి గాను 3 విడతల ఆర్‌టీఎఫ్, మొత్తంగా సుమారు 6 విడతల ఆర్‌టీఎఫ్ నిధులు విడుదల చేయకుండా ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచడం శోభనీయం. ఈ విషయమై అసోసియేషణన నాయకులు పలుమార్లు ప్రభుత్వానికి పలు విధాలుగా విన్నవించినప్పటికి ప్రభుత్వ పెద్దల నుండి గాని, ప్రభుత్వ ఉన్నతాధికారుల నుండి గానీ, ఎటువంటి స్పందన లేకపోవడం విచారకరమైన విషయం. అంతే కాకుండా రాష్ట్ర అసోసియేషన్ నాయకులు ఫిబ్రవరి 3వ తేదీన తాడేపల్లిలో గౌరవ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌ను స్వయంగా కలిసి డిగ్రీ కళాశాల సమస్యలు తెలియజేశామని, తర్వాత మెయిల్ ద్వారా కూడా లోకేష్‌కి అనేక మార్లు తెలియజేశామని, అలాగే పెండింగ్ ఆర్‌టీఎఫ్ నిదులు గూర్చి గతంలో కూడా ప్రతి జిల్లాలో జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని, కాబట్టి శాంతియుతంగా నిర్వహించే ఈ ధర్నాకు రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లోని డిగ్రీ కళాశాలల నుండి స్వచ్ఛందంగా సమిష్టిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## దివ్యాంగురాలిపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి - చల్లా రామయ్య


**చీరాల టౌన్, ఆగష్టు 11, ప్రభాతవార్త**



బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గం కారంచేడు గ్రామంలో నివాసముంటున్న దివ్యాంగురాలు పొదిలి దేవికపైన జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ చీరాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నఆమెను బాపట్ల జిల్లా వైఎస్సార్‌సీపీ దివ్యాంగు విభాగం అధ్యక్షులు, సంచార జాతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లా రామయ్య పరామర్శించారు. ఈ సందర్భంగా చల్లా రామయ్య విలేకర్లతో మాట్లాడుతూ మూగ, చెవుడు, దివ్యాంగురాలైన పొదిలి దేవికను దుండగులు యార్లగడ్డ శ్రీకృష్ణ, అతని భార్య సుజాతలు కలిసి దాడి చేస్తే పోలీసులు ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోవాలని అన్నారు.ఆ తర్వాత కారంచేడు పోలీసు స్టేషన్‌లోని రూరల్ సీఐని కలిసి దివ్యాంగురాలిపై జరిగిన దాడిని వివరించి, దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే ఆమెకు న్యాయం జరగని పక్షంలో బాపట్ల జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లి అన్ని విధాలుగా పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. దివ్యాంగురాలు అయిన దేవికకు అండాదండగా రాష్ట్ర ఎస్సీ నాయకులు కంచర్ల చిట్టిబాబు, బీసీ సంఘాల నాయకులు బాపట్ల రవికుమార్, చేజర్ల సతీష్ తదితరులు పాల్గొని సంఘీభావం తెలియజేశారు.

# కొత్త ఐటి బిల్లుకు లోక్‌సభ ఆమోదం

## మూజువాణి ఓటుతో చర్చలేకుండానే బిల్లు ఓకే..



**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** కొత్త ఆదాయపు పన్ను బిల్లుకు లోక్‌సభ ఆమోదంతెలిపింది. బైజయంత్ పాండా నేతృత్వంలోని 31 మంది సభ్యులతో కూడిన సెలక్షన్‌కమిటీచేసిన సిఫారసులమేరకు నవీకరించిన బిల్లును ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. బిల్లుప్రవేశపెట్టిన కొన్ని గంటల్లోనే ఎలాంటిచర్చ జరగకుండానే మూజువాణి ఓటుతో సభ ఆమోదం పొందింది. బీహార్ ఓటర్ల సమగ్ర సవరణపై విపక్షాలు ఆందోళన నిర్వహిస్తుండటంతో దీనిపై చర్చకు తావులేకుండా పోయింది. బిల్లు పాస్ అయిన తర్వాత సభ మంగళ వారానికి వాయిదావేసారు. ఆరుదశాబ్దాలుగా అమలులో ఉన్న ఆదాయపు పన్ను చట్టం 1961 స్థానంలో ఈఏడాది ఫిబ్రవరిలోనే కేంద్రం లోక్‌సభలో ఆదాయపుపన్ను బిల్లు 2025ను ప్రవేశపెట్టింది. విపక్షాలు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో దాన్ని సెలక్ట్‌కమిటీకి పంపించింది. కమిటీ ప్రతిపాదనలు పరిగణనలోనికి తీసుకున్న అనంతరం ఆదాయపు పన్ను (నం.2) బిల్లు 2025ను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. గత శుక్రవారమే పాతబిల్లును ఉపసంహరించారు. సెలక్ట్ కమిటీ సిఫారసులన్నింటినీసుమారుగా ఆమోదించినట్లు మంత్రి తెలిపారు. 1961లో రూపొందించిన ఐటిచట్టానికి 66 బడ్జెట్‌లలో ఎన్నో సవరణలుజరిగాయి. దీనితో సంక్లిష్టంగా తయారయింది. ఈచట్టాన్ని సమీక్షించి సరళీకృతం చేస్తామని 2024 జులై బడ్జెట్‌లోప్రభుత్వం తెలిపింది. ఆమేరకు కొత్త బిల్లును రూపొందించారు. లోక్‌సభ ఆమోదం తర్వాత ఆబిల్లు రాజ్యసభకు వెళుతుంది. రాష్ట్రపతి ఆమోదంతో కొత్తచట్టంగా మారుతుంది. 2026 ఏప్రిల్ ఒకటినుంచి అమలులోకి వస్తుంది. పాత ఆదాయపు పన్ను చట్టంలో గత ఏడాది అసెస్‌మెంట్ ఇయర్ అనేపదాలు వాడుకలో ఉన్నాయి. కొత్తవిల్లులో వీటిస్థానంలోపన్ను సంవత్సరం అనేపదంవినియోగంలోకి వస్తుంది. 2025 ఆదాయపు పన్ను బిల్లు కొత్తపన్నులేమీ విధించదు. ప్రస్తుతంఉన్న పన్నుశ్లాబులు రేట్లను మార్చదు. అలాగే ఐటిఆర్ ఫైలింగ్ గవువు తేదీలు ఆదాయపు పన్ను శ్లాబులు మూలధన లాభాల్లో ఎటువంటి మార్పులు ఉండవు. వేతనాలనుంచి డిడక్షన్ల పరంగాచూస్తే ప్రామాణిక తగ్గింపు, గ్రాట్యుటీ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ తదితరాలు వేరువేరుసెక్షన్లు నిబంధనలకింద ఉన్నాయి. వీటిని ఒకేదగ్గరకు తీసుకొచ్చి పట్టిక రూపంలో కనిపించేటట్లుచేసారు.



# కర్ణాటకలో లక్ష నకిలీ ఓట్లున్నా ఇసి మౌనమేనా?

### కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ తీవ్ర నిరసన

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** ప్రతి భారతీయుడికి ఓటు హక్కు కోసం ప్రతిపక్షాలు నిరసన తెలుపుతున్నాయని, స్పష్టమైన ఓటర్ల జాబితాను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నానని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. కర్ణాటకలో తమ పార్టీ అధికారంలోకి వచ్చాక ఓ నియోజకవర్గంలో సర్వే నిర్వహించగా దాదాపు లక్ష నకిలీ ఓట్లు తేలాయన్నారు. ఈనిజం దేశంముందున్నా ఎన్నికల సంఘంమాత్రం దీనిపై మౌనం వహించడం ఆశ్చర్యంగా ఉందన్నారు. బీహార్‌లో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తూ దేశ రాజధాని ఢిల్లీలో విపక్ష ఎంపిలు 'పార్లమెంట్ టు ఇసి' ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీకి అనుమతి లేదంటూ పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో ప్రతిపక్ష ఎంపిలు బారికేడ్లు ఎక్కి నిరసన వ్యక్తంచేశారు. దీంతో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా విపక్ష ఎంపిలను అదుపులోకి అక్కడి నుంచిబస్సులో తరలించారు. ఇది రాజకీయ పోరాటం కాదు, రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడుతున్నామని ఆయన తెలిపారు. 'ఒక మనిషి, ఒక ఓటు' కోసం ఈ పోరాటం చేస్తున్నామన్నారు. స్పష్టమైన ఓటర్ల జాబితాను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించారు.



## తుర్కియేలో భూకంపం: రిక్టర్ స్కేలుపై 6.1 తీవ్రత

### యువతి మృతి, 29 మందికి గాయాలు

**అంకారా, ఆగస్టు 11:** తుర్కియేలోని బలికెసిర్ ప్రావిన్సులో 6.1 తీవ్రతతో భూకంపం సంభవించింది. భూకంపం ధాటికి 200 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇస్తాంబుల్‌లోనూ భూమి కంపించిందని అధికారులు వెల్లడించారు. సిందిర్గి పట్టణంలో భూకంప కేంద్రం ఉందని, ఆ పట్టణంలో 16 భవనాలు నేలమట్టమయ్యానని పేర్కొన్నారు. భవన శిథిలాల కింద చిక్కుకొని ఓ యువతి మృతిచెందిందగా, మరో 29 మందికి గాయాలయ్యాయని అధికారులు వెల్లడించారు. భవన శిథిలాలను తొలగించేందుకు రెస్క్యూ బృందాలు కృషి చేస్తున్నాయి. మరోవైపు, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగాన్ ఆకాంక్షించారు. భూకంప ప్రభావిత ప్రాంతాలలో జరుగుతున్న సహాయక చర్యలను నిరంతరం పర్యవేక్షిస్తున్నానని ఎక్స్‌లో పోస్టు చేశారు. 2023లో 7.8 తీవ్రతతో సంభవించిన భూకంపం తుర్కియోలో మారణహోమాన్ని సృష్టించింది. భూకంప ధాటికి 53వేలకుపైగా ప్రజలు మృతిచెందగా, వందల్లో భవనాలు నేలమట్టమయ్యాయి. ప్రమాద తీవ్రత గురించి టర్కిష్ మంత్రి అలీ యెర్లికాయ విలేకర్లతో మాట్లాడారు. ఇస్తాంబుల్, పర్యటక కేంద్రమైన ఇజ్మీర్‌తో సహా దేశంలో పశ్చిమాన ఉన్న అనేక నగరాల్లో భూకంపం సంభవించిదని పేర్కొన్నారు. ప్రమాద స్థలానికి వెంటనే విపత్తు దళాలు చేరుకొని సహాయ చర్యలు ప్రారంభించాయని చెప్పారు. భూకంప ధాటికి 16 భవనాలు కూలిపోయాయన్నారు. మూడు అంతస్తుల భవనం కూలిన ఘటనలో అందులో ఉన్న ఆరుగురు నివాసితులు ఉన్నారని, వారిని రెస్క్యూటీం క్షేమంగా బయటకు తీశారని ఆయన తెలిపారు. అయితే ఓ 80 యేళ్ల వృద్ధుడు శిథిలాల నుంచి వెలికి తీసిన కొద్ది సేపటికే మరణించారని చెప్పారు.

## ఢిల్లీ వాషింగ్టన్ విమాన సర్వీసులు నిలిపివేత

### ఎయిరిండియా తాజా నిర్ణయం

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** టాటా గ్రూప్ యాజమాన్యం లోని ప్రముఖ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీ నుంచి అమెరికా రాజధాని వాషింగ్టన్ డీసీకి నేరుగా నడిచే విమాన సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు సోమవారం ప్రకటించింది. ఈ నిర్ణయం 2025 సెప్టెంబర్ 1 నుంచి అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. నిర్వహణాపరమైన కారణాలతోనే ఈ చర్యలు చేపడుతున్నట్లు సంస్థ ఒకప్రకటనలో పేర్కొంది. ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో ఎయిర్ ఇండియా తన ఫ్లీట్‌లోని 26 బోయింగ్ 7878 విమానాలకు రెట్రోఫిటింగ్ పనులను గతనెలలో ప్రారంభించింది. ఈ ఆధునికీకరణ ప్రక్రియ 2026 చివరి వరకు కొనసాగనుంది. ఈ సమయంలో పలు విమానాలు సేవలకు అందుబాటులో ఉండవు. దీనివల్ల ఏర్పడే విమానాల కొరత, అలాగే పాకిస్థాన్ గగనతలం ఇంకా మూసివేసి ఉండటంతోసుదూర ప్రయాణాలకు ఎక్కువ సమయం పట్టడం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈనిర్ణయం తీసుకున్నట్లు ఎయిర్ ఇండియా వివరించింది. ఇప్పటికే సెప్టెంబర్ 1 తర్వాత వాషింగ్టన్ డీసీకి టికెట్లు బుక్ చేసుకున్న ప్రయాణికులను సంప్రదించి, వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లుచేస్తామని ఎయిర్ ఇండియా హామీఇచ్చింది. ప్రయాణికుల ఇష్టప్రకారం ఇతర విమానాల్లో సీట్లు కేటాయించడం లేదా టికెట్ డబ్బును పూర్తిగా వాపసు చేయడం వంటి ఆప్షన్లు అందిస్తామని పేర్కొంది. అయితే, ఈ డైరెక్ట్ ఫ్లైట్ రద్దయినా ప్రయాణికులు తమ భాగస్వామ్య విమానయాన సంస్థలైన అలస్కా ఎయిర్‌లైన్స్, యునైటెడ్ ఎయిర్‌లైన్స్, డెల్టా ఎయిర్‌లైన్స్ ద్వారా న్యూయార్క్ (జేఎఫ్‌కే), నెవార్క్ (ఈడబ్ల్యూఆర్), చికాగో, శాన్ ఫ్రాన్సిస్కోల మీదుగా వాషింగ్టన్ డీసీకి వన్‌స్టాప్ విమాన సేవలు యథావిధిగా అందుబాటులో ఉంటాయని స్పష్టం చేసింది.

# రాహుల్‌కు నోటీసులివ్వడానికి వాళ్లెవరు?

### ఇసిపై కర్ణాటక డిప్యూటి సిఎం ఫైర్



**బెంగళూరు, ఆగస్టు 11:** లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి కర్ణాటక రాష్ట్ర ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేయడంపై ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ తీవ్రంగా స్పందించారు. రాహుల్ గాంధీకి నోటీసులు ఇచ్చే అధికారం ఎన్నికల సంఘానికి లేదని ఆయన సోమవారం స్పష్టం చేశారు. అవసరమైతే తామే ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు. బెంగళూరులో విలేకరులతో మాట్లాడుతూ, "రాహుల్ గాంధీకి నోటీసులు ఇవ్వడానికి వాళ్లెవరు? వాళ్లను నోటీసులు ఇవ్వమనండి. నోటీసులు ఇచ్చే అధికారం మాకుంది, మేమే వాళ్లకు నోటీసులు పంపిస్తామని డికె శివకుమార్ ఘాటుగా వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య బద్ధంగా తాము ఎన్నికల్లో గెలిచామని, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించే హక్కు మాత్రమే ఇసికి ఉందని, తమకు నోటీసులు జారీ చేసే హక్కు లేదని ఆయన అన్నారు. ఇసి నోటీసులపై చట్టపరంగా స్పందిస్తామని తెలిపారు. ఎన్నికల్లో మోసం జరిగిందంటూ రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలకు సంబంధించి ఆధారాలు సమర్పించాలని కోరుతూ కర్ణాటక రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సిఇఒ) వి. అన్బుకుమార్ రాహుల్‌కు నోటీసులు జారీ చేశారు. ఈనెల7న ఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో షకున్ రాణి అనే మహిళ రెండుసార్లు ఓటు వేశారని రాహుల్ ఆరోపించారు. పోలింగ్ అధికారి రికార్డుల ప్రకారమే తాను ఈ విషయం చెబుతున్నానని, అందుకు సంబంధించిన పత్రాన్ని కూడా ప్రదర్శించారు. అయితే, రాహుల్ చూపించిన పత్రం అధికారికమైనది కాదని సిఇఒ తన నోటీసులో పేర్కొన్నారు. తాము జరిపిన ప్రాథమిక విచారణలో షకున్ రాణి ఒక్కసారే ఓటు వేసినట్లు తేలిందని వివరించారు. ఈ నేపథ్యంలో, షకున్ రాణి గానీ, మరెవరైనా గానీ రెండుసార్లు ఓటు వేశారని నిర్ధారణకు రావడానికి మీ వద్ద ఉన్న ఆధారాలను, సంబంధిత పత్రాలను సమర్పించాలని రాహుల్ గాంధీని ఆ నోటీసులో కోరారు. దీని ఆధారంగా తాము పూర్తిస్థాయి విచారణ చేపడతామని తెలిపారు. ఈ నెల 8న జరిగిన ఓ ర్యాలీలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, గత 10 ఏళ్ల ఎలక్ట్రానిక్ ఓటర్ల జాబితాను, వీడియో రికార్డింగ్‌లను భారత ఎన్నికల సంఘం (ఇసిఐ) బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అలా చేయకపోతే, ఇసిఐ నేరాన్ని దాచిపెడుతున్నట్లేనని ఆయన ఆరోపించారు.



# ప్రధాని ఎస్పీజీలో మహిళా అధికారి

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** దేశంలో అత్యంత కట్టుదిట్టమైన భద్రత పొందే ఏకైక వ్యక్తి ప్రధాని మోడీ. స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ ఆయన్ను అనుక్షణం కంటికిరెప్పలా కాపాడుతుంది. ఇటీవల మోడీ బ్రిటన్ పర్యటనలో భాగంగా ఓ ఫొటో వైరలైంది. ప్రధాని వెనుకాల ఉన్న మహిళా ఎవరనే విషయం ఆసక్తిగా మారింది. ఆమె పేరు అదాసో కపేసా. ఎస్‌పిజిలో తొలి మహిళా ఆఫీసర్‌గా ఘనత సాధించారు. మణిపుర్ సేనాపతి జిల్లాలోని కైబీగ్రామం అదాసో కపేసా స్వస్థలం. సశస్త్ర సీమా బల్‌లక్ష చేరిన ఆమె ఉత్తరాఖండ్ పిథోడ్‌గఢ్‌లోని 55వ బెటాలియన్‌లో సేవలందించేవారు. ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారిణి అయిన ఆమె ఎస్‌పిజిలో డిప్యుటేషన్‌పై విధులు నిర్వర్తిస్తున్నారు. ఇందులోకి ప్రవేశించడం ఆషామాషీ వ్యవహారం కాదు. యుద్ధ మెలకువలు, వ్యూహాత్మక నిఘా, హైసెక్యూరిటీ ప్రొటోకాల్ నిర్వహణ, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే తీరు అంశాల్లో కచ్చితత్వం కనబర్చిన కపేసా ఇందులో అడుగుపెట్టారు. కఠినమైన ప్రమాణాలతో ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన భద్రతా దళాల్లో ఒకటిగా పేరుపొందిన ఎస్‌పిజి బృందంలో కపేసా ప్రవేశించడం వ్యూహాత్మకం, చరిత్రాత్మకంగాను భావిస్తున్నారు. ముఖ్యంగా భద్రతా బలగాల్లో స్త్రీ, పురుష భేదం లేదని నిరూపించే ప్రయత్నంచేశారు. 1985లో ఎస్‌పిజి ఏర్పాటైనప్పటి నుంచి ఓ మహిళా అధికారిణి ఇందులో విధులు నిర్వర్తించడం ఇదే తొలిసారి కావడం విశేషం. ప్రధాని బ్రిటన్ పర్యటనలో కపేసా విధుల్లో ఉండటంతో ఆమెపై సోషల్ మీడియాలో ప్రశంసలుకురిశాయి. ఆమె సరికొత్త ఘనత సాధించారని, శక్తిక ప్రతిరూపంగా, ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారంటూ నెటిజన్లు స్పందించారు.

# డాలరుతో బలపడిన రూపాయి

### 87.53వద్ద కరెన్సీ ట్రేడింగ్ ముగింపు



**ముంబయి, ఆగస్టు 11:** అంతర్జాతీయంగా నెలకొన్న సానుకూల పరిణామాల నేపథ్యంలో, అమెరికా సుంకాల విధింపుపై ఆందోళనలు కొనసాగుతున్న పృటికీ సోమవారం డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ బలపడింది. ఉదయం మార్కెట్ ప్రారంభమైనప్పుడు, రూపాయి 13 పైసలు లాభపడి 87.53వద్ద ట్రేడ్ అయింది. శుక్రవారం ముగింపు ధర 87.66గా ఉన్న సంగతి తెలిసిందే. ఈ వారం జరగనున్న అమెరికారష్యా చర్చల పట్ల మార్కెట్లో ఆశావాహ దృక్పథం నెలకొంది. ఈనెల 15న జరగనున్న ఈ చర్చల ఫలితంగా రష్యాఉక్రెయిన్ యుద్ధం ముగింపుదశకు చేరుకుంటుందన్న అంచనాలు బలపడ్డాయి. ఈ ఆశావాదమే రూపాయి బలపడటానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. దీనికి తోడు, అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ ముడి చమురు ధరలు తగ్గడం కూడా రూపాయికి కలిసొచ్చింది. సోమవారం ఉదయం బ్యారెల్ బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర 66.25 డాలర్లకు పడిపో యింది. మరోవైపు అమెరికా నుంచి సుంకాల ముప్పు పొంచి ఉంది.

భారత్ నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 25 శాతం అదనపు సుంకాలను విధించాలని అమెరికా ప్రతిపాదించింది. ఈ కొత్త సుంకాలు ఈనెల 27 నుంచి అమల్లోకి రానున్నాయి. ఒకవేళ ఈ సుంకాలు అమలైతే, దేశీయంగా టెక్స్‌టైల్స్, లెదర్, సీఫుడ్ వంటి రంగా లపై తీవ్ర ప్రభావం పడుతుందని, ఇది ఎగుమతి రాబడులను తగ్గించి రూపాయిపై ఒత్తిడి పెంచుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటు న్నందుకు గాను చైనా, టర్కీ వంటి దేశాలతో పోలిస్తే భారత్‌పైనే కఠినమైన సుంకాలను ప్రతిపాదించడాన్ని భారత ప్రభుత్వం అన్యాయం, నిర్హేతుకం" అని విమర్శించింది. ఈ వారంలో దేశీయ, అంతర్జాతీయ ద్రవ్యోల్బణ గణాంకాలు వెలువడను న్నాయి. ఈ నెల 12న దేశీయ సిపిఐ, 14న డబ్ల్యూపిఐ గణాంకాలు విడుదల కాను న్నాయి. దీంతో ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. విదేశీ సంస్థాగత మదుపరులు (ఎఫ్ఐఐ) అమ్మకాలు కొనసాగిస్తుండగా, దేశీయ సంస్థాగత మదుపరులు (డిఐఐ) కొనుగోళ్లతో మార్కెట్‌కు మద్దతు నిస్తున్నారు.

# భార్య మృతదేహం బైక్‌కు కట్టి తీసుకు వెళ్లిన భర్త

**నాగ్‌పూర్, ఆగస్టు 11:** నాగ్‌పూర్‌లో మానవత్వాన్ని ప్రశ్నించే అత్యంత విషాదకరమైన సంఘటన చోటుచేసుకుంది. రోడ్డు ప్రమాదంలో కళ్లెదుటే భార్య ప్రాణాలు కోల్పోగా, సహాయం కోసం భర్త చేసిన ఆర్తనాదాలు అరణ్యరోదనలయ్యాయి. గంటల తరబడి వేచి చూసినా ఎవరూ కనీసం స్పందించకపోవడంతో, చివరకు భార్య మృతదేహాన్ని తన బైక్‌కు కట్టుకుని సొంతూరుకు బయలుదేరాడు. ఈ హృదయ విదారక దృశ్యం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ అందరినీ కంటతడి పెట్టిస్తోంది. మధ్యప్రదేశ్‌లోని సియోని జిల్లాకు చెందిన అమిత్ యాదవ్ (35), గ్యార్సి దంపతులు ఉపాధి కోసం నాగ్‌పూర్‌లోని లోనారా ప్రాంతంలో నివసిస్తున్నారు. ఈనెల 9న రాఖీ పండుగ సందర్భంగా వీరు బైక్‌పై నాగ్‌పూర్ నుంచి మధ్యప్రదేశ్‌లోని తమ స్వగ్రామం కరన్‌పూర్‌కు బయలుదేరారు. నాగ్‌పూర్ జబల్‌పూర్ జాతీయ రహదారిపై మోర్ఫాటా సమీపంలోకి రాగానే, వెనుక నుంచి వేగంగా వచ్చిన ఓ ట్రక్కు వీరి బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గ్యార్సి కిందపడిపోగా, ట్రక్కు ఆమెపై నుంచి దూసుకెళ్లింది. డ్రైవర్ ట్రక్కును ఆపకుండా అక్కడి నుంచి పరారయ్యాడు.

### సాయం కోసం ఆర్తనాదాలు..

తీవ్ర గాయాలతో గ్యార్సి అక్కడికక్కడే మృతి చెందింది. భార్య మరణంతో కుప్పకూలిపోయిన అమిత్ యాదవ్, సహాయం కోసం అటుగా వెళ్తున్న వాహనదారులను వేడుకున్నాడు. కానీ, ఎవరూ ఆగలేదు. ఏం చేయాలో పాలుపోని నిస్సహాయ స్థితిలో, భార్య మృతదేహాన్ని తన బైక్‌కు కట్టుకుని సొంతూరుకు తీసుకెళ్లేందుకు సిద్ధపడ్డాడు. కొంత దూరం ప్రయాణించిన తర్వాత, పోలీసులకు ఈ విషయం తెలిసింది. వెంటనే వారు వెళ్లి అమిత్ యాదవ్‌ను ఆపారు. అనంతరం మృతదేహాన్ని నాగ్‌పూర్‌లోని ఇందిరా గాంధీ మెడికల్ కాలేజీకి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ ఘటనపై అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత తదుపరి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ ఘటన మానవ సంబంధాలు, సామాజిక బాధ్యతపై తీవ్ర చర్చకు దారితీసింది.

# లోయలో పడిపోయిన పికప్ ట్రక్

### ఏడుగురు మహిళలు దుర్మరణం, పలువురికి గాయాలు

**పూణె,ఆగస్టు 11:** మహారాష్ట్రలో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. భక్తులతో వెళ్తున్న ఒక పికప్ ట్రక్కు అదుపుతప్పి లోయలో పడటంతో ఏడుగురు మహిళలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటనలో చిన్నారులతో సహా పలువురు తీవ్రంగా గాయపడ్డారు. పుణె జిల్లాలోని ఖేడ్ తాలూకా పరిధిలో ఉన్న పాపల్‌వాడి గ్రామానికి చెందిన పలువురు భక్తులు కుందేశ్వర్ శివాలయంలో దర్శనం కోసం పికప్ ట్రక్కులో బయలుదేరారు. ఘాట్ రోడ్డులో ప్రయాణిస్తుండగా వాహనం అకస్మాత్తుగా అదుపుతప్పి బోల్తా పడింది. అనంతరం దాదాపు 25 నుంచి 30 అడుగుల లోతైన లోయలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఏడుగురు మహిళా భక్తులు దుర్మరణం పాలయ్యారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు, అత్యవసర సేవల బృందాలు అక్కడకు చేరుకుని క్షతగాత్రులను పైత్‌లోని గ్రామీణ ఆసుపత్రితో పాటు సమీపంలోని ఇతర వైద్యశాలలకు తరలించాయి.

ఈ ప్రమాదంలో సుమారు 25 నుంచి 35 మంది వరకు గాయపడినట్లు పింప్రిచించ్‌వాడ్ డిసిపి శివాజీ పవార్ తెలిపారు. గాయపడిన వారిలో మహిళలు, చిన్నారులు ఉన్నారని, కొందరి పరిస్థితి విషమంగా ఉందని ఆయన వివరించారు. పుణె ప్రమాదంపై ప్రధాని నరేంద్ర మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ప్రధాని కార్యాలయం (పీఎంఓ) ఒక ప్రకటన విడుదల చేసింది.

ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి (పీఎంఎన్ ఆర్ఎఫ్) నుంచి మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ. 50 వేల చొప్పున ఎక్స్ గ్రేషియా అందిస్తామని ప్రకటించారు. ఈ ఘటనపై ఖేడ్ పోలీసులు కేసు నమోదు చేసి, ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

# సంక్షిప్తంగా..

## 1971 యుద్ధ వీరుడు పారుల్కర్ కన్నుమూత



**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** భారత్, పాకిస్తాన్‌ల మధ్య 1971లో జరిగిన యుద్ధంలో పాక్‌కు బందీగా చిక్కి ఆ దేశంలో చాలాకాలం పాటు కారాగారవాసంలో వుండి తప్పించుకుని ఇండియాకు వచ్చిన యుద్ధ వీరుడు డికె ఫారుల్కర్ (82) ఆదివారంనాడు పూణేలో గుండె పోటుతో కన్ను మూశారు. డికె పారుల్కర్ పూర్తి పేరు దిలీప్ కమలాకర్ పారుల్కర్. అప్పట్లో భారత వాయుసేనలో గ్రూప్ కెప్టెన్‌గా పనిచేసిన పారుల్కర్ వింగ్ కమాండర్‌గా వున్న సమయంలో 1971లో పాకిస్తాన్‌తో యుద్ధం సంభవించింది. ఈ సందర్భంగా పాక్ భూభాగంలో ఫైటర్ జెట్ విమానంతో బాంబులు వేసిన ఆయన విమానం కూలిపోగా పాక్ సైనికులకు బందీగా చిక్కారు. ఆ తరువాత ఆయన చాలా కాలం పాటు పాక్ జైల్లో వున్నారు. అయితే తనతో పాటు పాక్ చెరలో వున్న ఇద్దరు భారత సైనికులతో కలిసి జైలు నుంచి పారుల్కర్ సాహోసపేతంగా తప్పించుకున్నారు. పారుల్కర్‌తో పాటు మరో ఇద్దరు ఖైదీలు తప్పించుకున్న విషయం రెండు రోజుల తరువాత కానీ పాక్‌కు తెలియలేదంటే ఆయన ఎంత పక్కాగా పథకం రచించారో ఊహించుకోవచ్చు.

## భారత్‌కు పాక్ సైన్యాధిపతి అణు బెదరింపులు..

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** అమెరికా పర్యటనలో ఉన్న పాకిస్తాన్ సైన్యాధిపతి అసీం మునీర్ అక్కడి నుంచే భారత్‌పై అణు బెదిరింపులకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఆయన వ్యాఖ్యలను భారత్ తీవ్రంగా ఖండించింది. పాకిస్థాన్ అణ్వాయుధాలు కలిగిన ఉన్మాద దేశమని దుయ్యబట్టింది. అమెరికా అండ చూసుకుని ఇప్పుడు దాయాది తన అసలు రంగు చూపిస్తోందని మండిపడింది. ఈ మేరకు కేంద్ర విదేశాంగ శాఖ దీనిపై ప్రకటన విడుదల చేసింది. అణ్వాయుధాల వినియోగంపై బెదిరింపులు పాక్‌కు అలవాటే. ఇలాంటి వ్యాఖ్యలతో ఆ దేశం ఎంత దుర్మార్గంగా వ్యవహరిస్తోందో అంతర్జాతీయ సమాజం అర్థం చేసుకోవాలి. పాక్ అణ్వాయుధాలపై ఎవరి నియంత్రణ ఉందో దీన్ని బట్టి స్పష్టమవుతోంది.

## ఇసిని రిగ్గింగ్ యంత్రంగా మార్చిన బిజెపి: స్టాలిన్

**చెన్నై, ఆగస్టు 11:** బిజెపి ఎన్నికల సంఘం కలిసి ఎన్నికల్లో 'భారీ నేరపూరిత మోసానికి' పాల్పడ్డాయంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఇటీవల చేసిన ఆరోపణలకు తమిళనాడు సిఎం, డిఎంకె చీఫ్ ఎంకె స్టాలిన్ మద్దతు తెలిపారు. ఎన్నికల సంఘాన్ని బిజెపి 'పోలింగ్ రిగ్గింగ్ యంత్రం'గా మార్చిందంటూ ఆరోపణలు గుప్పించారు. ఈ పోరాటంలో కాంగ్రెస్ డిఎంకె కలిసి నిలబడుతుందన్నారు. బిజెపి ప్రజాస్వామ్యాన్ని పట్టపగలే అపహాస్యం చేస్తుంటే మౌనంగా ఉండలేం అని వ్యాఖ్యానించారు. ప్రతి రాష్ట్రానికి పూర్తి మెషిన్ రీడబుల్ ఓటరు జాబితా విడుదల చేయాలని ఈ సందర్భంగా స్టాలిన్ డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై స్వతంత్ర్య దర్యాప్తు జరపాలని కోరారు. మరోవైపు, ప్రతి భారతీయుడికి ఓటు హక్కు కోసం ప్రతిపక్షాలు నిరసన తెలుపుతున్నాయని, స్పష్టమైన ఓటర్ల జాబితాను ఇసి విడుదల చేయాలని రాహుల్‌గాంధీ డిమాండ్ చేశారు. కర్ణాటకలో తమ పార్టీ అధికారంలోకి వచ్చాక ఓ నియోజకవర్గంలో సర్వే నిర్వహించగా దాదాపు లక్ష నకిలీ ఓట్లు తేలిన విషయాన్ని గుర్తు చేశారు.

## కాల్పుల్లో కొలంబియా సెనెటర్ మృతి



**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** కొలంబియా సెనేటర్, అధ్యక్ష అభ్యర్థి మిగ్యుల్ ఉరిబ్ టర్బే మరణించినట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన ప్రాణాలు కోల్పోయారు. జూన్‌లో మిగ్యుల్ బహిరంగ ప్రదేశంలో నిర్వహించిన ఓ ప్రచార కార్యక్రమంలో ప్రసంగిస్తుండగా ఓ దుండగుడు ఆయన వెనుక నుంచి తలపై పలుమార్లు కాల్పులు జరిపాడు. వెంటనే అప్రమత్తమై అధికారులు ఆయనను ఆసుపత్రికి తరలించారు. బొగోటా మేయర్ కార్లోస్ గాలన్ ఈ విషయాన్ని ధృవీకరించారు. అనంతరం 15 ఏళ్ల నిందితుడు సహా ఈ కేసులో అయిదుగురు అనుమానితులను కొలంబియా పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటనను మిగ్యుల్ పార్టీ కన్జర్వేటివ్ డెమోక్రసీ తీవ్రంగా ఖండించింది. ఈ హత్యాయత్నంలో రాజకీయ కోణం ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేసింది. నాటి నుంచి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అతను సోమవారం కన్నుమూశారు. కాగా వచ్చే యేడాది కొలంబియాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో ప్రతిపక్ష కన్జర్వేటివ్ డెమోక్రటిక్ పార్టీ నుంచి మిగ్యుల్ పోటీకి దిగారు.

12-8Pg6exHMNWJQE 10_12-8Pg6exHMNWJQE.qxd 8/12/2025 12:33 AM Page 1



## దసరాలో ప్రసాదాల కొరత లేకుండా ముందస్తు ఏర్పాట్లు ఆలయ ఇఒ

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 11, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో నూతనంగా నిర్మితమవుతున్న కట్టడములను పాక్షికంగా ఆగష్టు నెలఖారులోగా వినియోగంలోకి తీసుకురావాలని, అవసరమైన చోట కాంట్రాక్టర్‌ను ఒప్పించి సిబ్బందిని పెంచి త్వరితంగా భక్తులకు నూతన భవనాలు అందుబాటులోకి తీసుకురావాలని ఆలయ ఈవో వికె శీనా నాయక్ ఎండోమెంట్ సూపరిన్‌డెంట్ ఇంజనీర్ సుబ్రహ్మణ్యం, ఆలయ ఈఈ కోటేశ్వరరావు, రాంబాబు తదితరులకు ఆదేశాలు అందచేశారు. దుర్గమ్మవారి సన్నిధిలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి విజయవాడ గాంధీనగర్‌కు చెందిన వక్కలగడ్డ విఠల్‌రావు మరియు కుటుంబ సభ్యులు రూ.1,11,116/-లు విరాళంగా ఆలయ అధికారులకు అందించారు. దాతలకు దర్శనం ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

## మద్యం కేసు.. కెసిరెడ్డి,శ్రీధర్‌రెడ్డి బెయిలు పిటీషన్లపై విచారణ

**విజయవాడ ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:ఏపీ** మద్యం కేసులో నిందితుడు సజ్జల శ్రీధర్‌రెడ్డి బెయిలు పిటీషన్లపై విజయవాడ ఏసిబీ కోర్టులో విచారణ జరిగింది. ఈ పిటీషన్‌పై సిట్ కౌంటర్ దాఖలు చేయగా...న్యాయస్థానం తదుపరి విచారణను బుధవారానికి వాయిదా వేసింది. ఈ కేసులో సజ్జల శ్రీధర్ రెడ్డి ఎ-6గా ఉన్నారు. మరోవైపు మద్యం కేసులో నిందితుడు రాజ్ కెసిరెడ్డి బెయిలు పిటీషన్‌పైనా విజయవాడ ఎసీబీ కోర్టు విచారణ జరిపింది. కౌంటర్ దాఖలు చేయాలని సిట్‌ను ఆదేశిస్తూ తదుపరి విచారణను ఈ నెల 13కి వాయిదా వేసింది. ఈ కేసులో రాజ్ కెసిరెడ్డి ఏ-1గా ఉన్నారు. నిందితులిద్దరూ విజయవాడ జిల్లా జైల్లో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు.

## 13న మండలి వెంకటకృష్ణారావు సంస్కృతి పురస్కారాల ప్రదానోత్సవం

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:దివం** గత మాజీ మంత్రి,గాంధేయవాది మండలి వెంకట కృష్ణారావు శతజయంతి వేడుకలను పురస్కరించుకొని మండలి వెంకట కృష్ణారావు సంస్కృతి ఎురస్కారాల ప్రధానోత్సవం-2025ను ఈ నెల 13న హైదరాబాద్ లోని సురవరం ప్రతాప్‌రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం లోని డాక్టర్ నందమూరి తారక రామారావు కళామందిరంలో ఏర్పాటు చేసినట్లు కృష్ణా జిల్లా అవనిగడ్డ ఎంఎల్ఏ మండలి బుద్ధప్రసాద్ తెలిపారు సురవరం ప్రతాప్‌రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం,మండలి వెంకట కృష్ణారావు అంతర్జాతీయ తెలుగు కేంద్రం అధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రకమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ హాజరవుతారన్నారు. విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సిలర్ ఆచార్య వెలుదండ నిత్యానందరావు అధ్యక్షతన జరిగే కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కెవీ రమణాచారి తదితరులు పాల్గొంటారన్నారు. అమెరికా అజో-విభో కందాళం ఫౌండేషన్ అధ్యక్షుడు అప్పాజోస్యుల సత్యన్నారాయణ ,సోలాపూర్ తెలుగు భాష అభివృద్ధి మండలి అధ్యక్షుడు కమటం మల్లిఖార్జున్‌లకు పురస్కారాలు ప్రధానం చేయనున్నట్లు బుద్ధప్రసాద్ వెల్లడించారు.

## గ్రామాల్లో హెచ్ఐవి, మాదక ద్రవ్యాల వాడకంపై అవగాహన కార్యక్రమాలు

### - ఎయిడ్స్ నియంత్రణ సంస్థ

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఈ నెల12ను ఇంటెన్సిఫైడ్ ఐఈసీ క్యాంపెయిన్ ప్రారంభించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో భాగంగా రెండు నెలల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామ గ్రామాన అలాగే స్కూల్లో కాలేజీ లలో హెచ్ఐవి.మాదకద్రవ్యాల అలవాటు విరమణ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ పాజెక్ట్ డైరెక్టర్, డాక్టర్ నీలకంఠారెడ్డి ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసారు. సోషల్ మీడియా మాధ్యమాలు ,కరపత్రాల విడుదలఈ మాడ్యూల్ ను విడుదల చేయడంద్వారామరియు క్యూఆర్ కోడ్ ద్వారా హెచ్ఐవి సోకే ప్రమాద స్థాయి నీ గుర్తించే ప్రశ్న పత్రం యువతకు అందుబాటులో ఉండేలా తద్వారా వారు యొక్క స్థితి వారికి మాత్రమే తెలిసేలా ఏర్పాటు చేయడం జరుగుతుంది.

ప్రతి వారం హెచ్ఐవికి సంబంధించిన ఒక కొత్త థీమ్లో ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా చేయడం జరుగుతుంది దీనికి కారణం మన దేశంలో జరిగిన సర్వేలో ఎయిడ్స్ యొక్క అవగాహన సుమారు యువతులలో 24శాతం యువకులలో 35 శాతం మంది మాత్రమే హెచ్ఐవిగురించిన అవగాహన కలిగి ఉన్నారు. కనుక దీని పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడం కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. పజలలో అవగాహన పెంచి హెచ్ఐవి ఇన్ఫెక్షన్స్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పట్ల అవగాహన కల్పిస్తూ హెచ్ఐవితో జీవిస్తున్న వారికి ఆరోగ్యంగా జీవించేలా అన్నిగవర్నమెంట్ హాస్పిటల్లో ఉచితంగా ఎఆర్టీ మందును అందుబాటులోకి ఉంచడం జరుగుతుంది. హెచ్ఐవి/ఎయిడ్స్ నియంత్రణ చట్టం2017 యాక్ట్ గురించి ప్రజలలో తెలియజేయడం.

## కార్గో హ్యాండ్లింగ్ కోసం లాజిస్టిక్స్ కార్పొరేషన్

### సిఎం చంద్రబాబు నాయుడు



**విజయవాడ, ఆగస్టు11,ప్రభాతవార్తప్రతనిధి:** ఏపీతో పాటు పొరుగు రాష్ట్రాల సరకు రవాణాను నిర్వహించేందుకు లాజిస్టిక్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఓడరేవులు, విమానాశ్రయాలు, రహదారులు, రైలు, అంతర్గత జల రవాణా మార్గాల ద్వారా చేపట్టే సరకు రవాణాను ఈ కార్పోరేషన్ ద్వారానే నిర్వహించాలని ముఖ్యమంత్రి సూచించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో పరిశ్రమలు, మౌలిక సదుపాయాలపై సమీక్షించారు. ఎయిర్ పోర్టులుపోర్టుల అభివృద్ధి, మారిటైం పాలసీలో తీసుకురావాల్సిన మార్పులు, లాజిస్టిక్స్ కార్పోరేషన్ ఏర్పాటు వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్బంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.."రాష్ట్రంలో 20 పోర్టులు, మరిన్ని ఎయిర్ పోర్టుల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నాం. ఆపరేషనల్గా ఉన్న పోర్టులు, ఎయిర్ పోర్టుల నుంచి పెద్ద ఎత్తున కార్యకలాపాలు జరుగుతున్నాయి. ప్రతి పోర్టు, ఎయిర్ పోర్టుల సమీప ప్రాంతాలను ఆర్థిక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలి. ఓడరేవులు, విమానాశ్రయాలకు అనుసంధానించేలా శాటిలైట్ టౌన్ షిప్పులను అభివృద్ధి చేయాలి. దీనివల్ల కొత్తగా మరిన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి. ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయి. తద్వారా సంపద సృష్టి జరుగుతుంది. ఈ తరహా సమీకృత అభివృద్ధి ఎక్కడెక్కడ చేయగలమో..ఏ విధంగా చేయగలమనే అంశాలపై బ్లూ ప్రింట్ సిద్ధం చేసుకోవాలి. ఇదే సమయంలో సరుకు రవాణపై ప్రత్యేక దృష్టి సారించాలి. రోడ్డు, రైలు, ఎయిర్ కార్గో, ఇన్ ల్యాండ్, మారి టైమ్ కార్గోలకు ఏపీనే కేంద్రంగా ఉండాలి. తక్కువ వ్యయం అయ్యే మార్గం ద్వారా సరుకులను రవాణా చేసుకునే వెసులుబాటు ఉంటుంది. ఉత్తరదక్షిణాది రాష్ట్రాలకు వెళ్లాలంటే ఏపీనే కేంద్రం. ఇలాంటి పరిస్థితుల్లో ఏపీలో అన్ని రకాల సరుకు రవాణా మార్గాలు అందుబాటులో ఉంటే...అభివృద్ధి వేగంగా జరుగుతుంది. పోర్టులు, ఎయిర్ పోర్టులకు అనుసంధానంగా నేషనల్ హైవే కనెక్టివిటీ, రైల్ కనెక్టివిటీ ఉండేలా చూసుకోవాలి. రోడ్లపై ఎక్కడా పాత్ హోల్స్ లేకుండా ఉండాలి.

## ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజాస్వామ్య విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు : మాజీ సిఎం వైఎస్ జగన్



**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:**ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజాస్వామ్య విరుద్ధంగా, అరాచకంగా వ్యవహరిస్తున్నారని, కుట్రలు, దాడులు, అబద్ధాలతో అధికారాన్ని చేజిక్కించుకోవాలని చూస్తున్నారని వైసీపీ అధినేత జగన్ "ఎక్స్" వేదికగా తీవ్ర ఆరోపణలు చేశారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికల నేపథ్యంలో అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ, ఎన్నికలను హైజాక్ చేసేందుకు చంద్రబాబు కుట్ర పన్నుతున్నారని ధ్వజమెత్తారు. టీడీపీ గూండాలు, కొందరు అధికారులు, పోలీసులు కలిసి ఈ కుట్రను అమలు చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు కుట్రపూరిత ప్రణాళికలను అమలు చేస్తున్నారని మండపడ్డారు. "ఉపఎన్నికల నోటిఫికేషన్ వచ్చినప్పటి నుంచే పోలీసులు దౌర్జన్యాలు మొదలుపెట్టారు. గతంలో ఎలాంటి కేసులు లేని వారిపై కూడా బైండోవర్ కేసులు పెట్టి వైసీపీ శ్రేణులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు" అని ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న తమ పార్టీ నేతలే లక్ష్యంగా టీడీపీ గ్యాంగులు దాడులకు తెగబడుతున్నాయని జగన్ ఆరోపించారు. ఆగస్టు 6న ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, నేత వేల్పుల రామలింగారెడ్డిపై హత్యాయత్నం జరిగిందని, వారి కారును ధ్వంసం చేసి నిప్పంటించే ప్రయత్నం కూడా చేశారని తెలిపారు. ఈ దాడుల సమయంలో పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారని విమర్శించారు. వైసీపీ తరఫున పనిచేస్తే ఇలాంటి దాడులే ఎదురవుతాయని భయపెట్టడానికే ఈ దారుణాలకు పాల్పడ్డారని అన్నారు. దాడి చేసిన వారిని అరెస్టు చేయకుండా, బాధితులైన వేల్పుల రాముతో పాటు మరో 50 మందిపై ఆగస్టు 6న మధ్యాహ్నం 3:30 గంటలకు తప్పుడు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారని జగన్ ఆరోపించారు. "ఆగస్టు 8న మా పార్టీ నేతను బెదిరించి, ప్రలోభపెట్టి ఫిర్యాదు తీసుకుని రాఘవరెడ్డి, గంగాధర్ రెడ్డి, వైఎస్ భాస్కర్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి వంటి వారికి పోలీసులు నోటీసులు ఇచ్చారు. అదే రోజున పులివెందులలో వైసీపీకి ఓట్లు వేసే సుమారు 4,000 మంది ఓటర్లను ఇబ్బంది పెట్టేందుకు.

## రైతులకు గిట్టుబాటు ధరకోసం విప్లవాత్మక సంస్కరణలు

### పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

**రాజంపేట, ఆగస్టు11 ప్రభాతవా ర్త** రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కూటమి ప్రభుత్వం విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది.ఎక్కడ రైతు ఇబ్బంది పడుతున్నా తక్షణం స్పందించి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నాము. రాష్ట్ర చరిత్రలోనే రైతులు విక్రయించిన ధాన్యానికి 24 గంటలలోగా 12,000 కోట్ల రూపాయల రైతుల ఖాతాల్లో జమ చేసి కూటమి ప్రభుత్వం చరిత్ర సృష్టించిందని రాష్ట్ర పౌరసరఫలాలు శాఖ మంత్రి మనోహర్ పేర్కొన్నారు. ఉమ్మడి కడప జిల్లా రైల్వే కోడూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా పగడాల వరలక్ష్మి ప్రమాణస్వీకారంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గాలు రైతుల సంక్షేమం భయంగా పనిచేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. రైల్వే కోడూరు ప్రాంతంలో ఉద్యాన పంటలు అధికంగా పండిస్తున్న రైతుల కోసం ఒక కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెల్లి ఏర్పాటు చేస్తామని అన్నారు. వైసీపీ ప్రభుత్వం రైతాంగాన్ని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. ఉమ్మడి కడప జిల్లాలో 113 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే వారికి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఒక్కొక్కరికి లక్ష రూపాయలు వంతున అందజేశారని అన్నారు. గత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సొంత నియోజకవర్గం పులివెందులలో 24 మంది కౌలు రైతులు ఆత్మహత్య చేసుకున్నారని పవన్ కళ్యాణ్ వద్ద నుండి లక్ష రూపాయల పరిహారం తీసుకునేందుకు వెళ్లకూడదని రైతు కుటుంబాలను బెదిరించిన దుర్మార్గ మైన మనస్తత్వం గత వైసిపి ప్రభుత్వానిదని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనల మేరకు రాష్ట్రంలోనీ రైతాంగం పై ప్రత్యేక దృష్టి సారించి అనేక సంస్కరణలు తీసుకొచ్చారని అన్నారు.గత ఖరీఫ్ రవి సీజన్లో కూటమి ప్రభుత్వం 12 వేల కోట్ల రూపాయలతో ఖరీఫ్,రబీ లో 63 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి 24 గంటల్లోగా వారి ఖాతాలకు నగదు జమ చేయడం ద్వారా చరిత్ర సృష్టించామన్నారు. ఇటీవల మామిడి రైతులు గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు పడుతున్న సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు వారికి గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చిందని అన్నారు,

## సంక్షేమపథకాలు కష్టమైనా ఇష్టంతోనే ఇస్తున్నాం : ఆర్థికమంత్రి పయ్యావుల

**గన్నవరం(కృష్ణా), జులై 11, ప్రభాతవార్త :** రాష్ట్ర ఆర్థికపరిస్థితి దృష్ట్యా సంక్షేమపథకాల అమలు కష్టమైనా ఇష్టంతోనే అమలు చేస్తున్నామని రాష్ట్ర ఆర్థికశాఖామంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేసారు. హైదరాబాద్ స్టార్ వైద్యశాల సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం పొట్టిపాడు గ్రామంలో గ్రామస్తుల కోసం నూతనంగా నిర్మించిన కళ్యాణమండపం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పయ్యావుల ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్‌తో కలసి సోమవారం సాయంత్రం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ రూ.10లక్షల కోట్ల అప్పులు, రూ.1.25లక్షలకోట్ల పెండింగ్ బిల్లులను గత వైసిపి ప్రభుత్వం తమకు వారసత్వంగా అప్పగించిందన్నారు.

## శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రజావేదిక: 1500 అర్జీలు




సమావేశంలో కలెక్టర్, ఎంఎల్ఏ,ఆర్‌డిఓ

**శ్రీకాళహస్తి,ఆగస్టు 11 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో భూ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టరే కదలి వచ్చారు. సోమవాం పట్టణంలోని పంచాయతీరాజ్ అతిధి గృహంలో ఏర్పాటు చేసిన సభా వేదికకు స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సమస్యల ప్రాధాన్యతను వివరించారు. పిజిఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలకు మొదటి ప్రాధాన్యతతో పరిష్కరించాలని తన రెవెన్యూ సిబ్బందికి సూచించారు.వేదికలో వచ్చే ప్రతి అర్జీకి నిర్ణీత గడువులోపల పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించటం ప్రజా సమస్యల పరిష్కారంలో కలెక్టర్‌కు గల శ్రద్ధకు నిదర్శనమని వచ్చిన ప్రతి అర్జీకి సాధ్యమైనంత త్వరలో పరిష్కారం చూపాలని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి కోరారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాల నిర్వహణకు ఆదేశించిందని ఇందుకు అనుగుణంగా కలెక్టర్ స్పందించి శ్రీకాళహస్తికి వచ్చి సమావేశం నిర్వహించటం తమ అదృష్టమన్నారు. వచ్చిన అర్జీలన్నీ భూ సమస్యలే. భూములు తమ పేరును మార్చేసిన అర్జీలే ఎక్కువగా వచ్చాయి. మానవతా దృక్పథంతో పరిష్కరించాలని కోరారు. తాను గెలిచినప్పటి నుంచి ప్రతి రోజూ వందలాది మంది తమ భూములకు వేరేవారి పట్టాలు ఇచ్చారంటూ అభ్యర్థి స్తున్నారన్నారు.ఈ సమస్యలుకూడా పరిష్కరించలేరా? అంటూ జనం నిలదీస్తున్నారని ఈ నెల 5నజరిగిన అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో కలెక్టర్‌ను అభ్యర్థించిన వెంటనే వారం రోజుల్లో శ్రీకాళహస్తిలోనే ప్రజా వేదిక ఏర్పాటు చేస్తామని చెప్పి రావటం అభినందనీయం అన్నారు.ప్రతి 90 రోజుల కొక మారు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఇలాంటి ప్రజా వేదికలను ఏర్పాటు చేయాలని ఎంఎల్ఏ అభ్యర్ధనను కలెక్టర్ వెంకటేశ్వరన్ ఆమోదించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక . . . రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి ఉంచి ప్రజా సమస్యల పరిష్కారవేదికలను ఏర్పాటు చేసి ప్రజలతో మమేకమవటం అప్పటి కప్పుడు పరిష్కారం చూపుతూ కాని వాటికి నిర్దేశించిన గడువులోపల పరిష్కారం చూపేలా తగిన చర్యలు తీసుకోవటం జవాబుదారి తనానికి నిదర్శం అన్నారు. ప్రజల వద్ద నుంచి స్వీకరించిన ప్రతి అర్జిని ఆన్‌లైన్లో నమోదు చేసిన వాటిపై తానే ప్రత్యేకంగా పరిశీలించి ప్రతి నెల ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేయటం జరిగిందని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి నియో జకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భాధితుల నుంచి దరఖాస్తులు స్వీకరించి నమోదు చేయటం రశీదులు అందించటం గమనించదగ్గ విషయం అన్నారు.

## డిజిటల్ పంటల సర్వే, ఇ పంటలో నాణ్యమైన సమాచారం నమోదు చేయాలి

### - వ్యవసాయ శాఖ సంచాలకులు ఢిల్లీ రావు

**విజయవాడ, ఆగస్టు 11, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలో అన్ని జిల్లాల లోని గ్రామ స్థాయి రైతు సేవా కేంద్రాల సహాయకుల వరకు ఉన్న వ్యవసాయ అధికారులు,ఉద్యాన అధికారులు ,పట్టు శాఖ అధికారులతో ఈ పంట, వ్యవసాయ డిజిటల్ అప్లికేషన్ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు . ఈ సందర్భంగా ఢిల్లీ రావు మాట్లాడుతూ రాష్ట్రములోని వెబ్లాండ్ లో ఉన్న భూ కమతాల మొత్తం (దేవాలయ భూముల వివరాలు) కాకుండా మిగిలిన సమాచారం అంతా డౌన్ లోడ్ చేసుకోవటం జరిగిందని తెలిపారు.డిజిటల్ పంటల సర్వే ఈ పంటలో నమోదు అయ్యే పంటల సాగు సమాచారం ,నీటి నిర్వహణ ,భూ కమతాల సాగు పరిస్థితి స్థాయి తదితర విషయాలు అత్యంత కీలకం అని తెలిపారు. రైతుకు ప్రత్యక్షముగా ,పరోక్షంగా పలువిధాల మేలు చేసే రాష్ట్ర ,కేంద్ర వ్యవసాయ ప్రభుత్వ పథకాలకు ఈ పంటడేటా సమాచారం అతి ముఖ్యమైన అంశము కాబట్టి క్షేత్ర స్థాయి సిబ్బంది అత్యంత అప్రమత్తతో నాణ్యమైన రైతుల సమాచార డేటాను సేకరించి ప్రభుత్వానికి అందించాలని తెలిపారు .బహువార్షిక ఉద్యాన పంటలను తప్పనిసరిగా ఈ సంవత్సరము నమోదు చెయ్యాలని , ఉద్యాన పంటలలో అంతర పంటలను నమోదు చేసినప్పుడు భూ విస్తీర్ణం తిరిగి నమోదు అవ్వకుండా జాగ్రత్త వహించాలని కోరారు .గట్ల మీద,చేనులో ఉన్న పండ్ల మొక్కలను కూడా నమోదు చెయ్యాలని తెలిపారు .ఉద్యాన పంటల నమోదు విషయములో ఆ పంటల రకాలను కూడా నమోదు చేయాలని డైరెక్టర్ ఉద్యాన శాఖ శ్రీనివాసులు సమావేశంలో తెలిపారు .చిత్తూరు జిల్లాలో మామిడి తోతాపురి రకము విక్రయం లో సరైన సమాచారం లేక ఇబ్బందులు పడ్డామని తెలిపారు.ఢిల్లీ రావు మాట్లాడుతూ అన్ని రకాల సాగుపంటలకు ఇప్పటివరకు 165843 రైతులతో 441627 ఎకరాల విస్తీర్ణంలో ..ఈ పంట.. నమోదు చేయడం జరిగింది అని, వీటిని వేగవంతం చేయాలని ఆదేశించారు.ఈ పంట సాగు వివరాల నమోదులో దిగువున ఉన్న జిల్లాలను ,డివిజన్ లను ,మండలాలను ,రైతు సేవా కేంద్రం స్థాయి వరకు సమీక్ష జరిపారు .ఏపీ ఎయిమ్స్ అందిస్తున్న వివిధ డిజిటల్ అప్లికేషన్ల పై సూక్ష్మ స్థాయి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పురుగుల నిఘాయాప్ ను ప్రస్తావిస్తూ జిల్లాలలోని అన్ని తరగతుల వ్యవసాయ అధికారులు వారం లో ఒకరోజు తప్పనిసరిగా పురుగుల/తెగుళ్ల ఉధృతి ఎక్కువ వున్న ప్రాంతాలలో పర్యటించి యాప్‌లో నమోదు చెయ్యాలని తెలిపారు.

## బిసిల సంఖ్యా శాతం తేల్చండి

### - ఛలో ఢిల్లీ పోస్టర్లను ఆవిష్కరించిన దక్షిణాది రాష్ట్రాల బిసి సంక్షేమ సంఘ ఇన్‌ఛార్జి షణ్ముగం

**చిత్తూరు, ఆగస్టు 11 ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా అన్ని కులాలకు కుల గణన జరుగుతోందని, అయితే అధికంగా 56 శాతం వున్న బీసీల కులగణన మాత్రం జరుగడం లేదని దక్షిణాది రాష్ట్రాల బీసీ సంక్షేమసంఘం ఇన్‌ఛార్జీ పి.షణ్ముగం ధ్వజమెత్తారు. జిల్లా బీసీ సంక్షేమ సంఘ కార్యాలయంలో సోమవారం దక్షిణాది రాష్ట్రాల బీసీ సంక్షేమ సంఘ ఇన్‌ఛార్జీ పి.షణ్ముగం, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి హేమలతలు ఛలో ఢిల్లీ కార్యక్రమ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా షణ్ముగం మాట్లాడుతూ చట్టసభలు, ఇతర అన్ని రంగాల్లో అత్యధిక శాతం బీసీలు వున్నారని, అయితే వారికి ఏ రంగంలోను సామాజిక న్యాయం జరుగడం లేదన్నారు. దేశంలో అత్యధికంగా బీసీలు 56 శాతం వున్నారని, అయితే వారి కుల గణ ప్రకారం వారికి రిజర్వేషన్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించడం లేదని ఆరోపించారు. పదుల శాతంలో వున్న కులాలకు కుల గణన చేపట్టిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యధిక శాతం వున్న బీసీల్లో ఎందుకు కుల గణన చేపట్టడం లేదని ఆయన నిలదీశారు. కుల గణణ చేస్తే దేశ వ్యాప్తంగా బీసీల సత్తా తెలిసిపోతుందని అనేక రాష్ట్రాలు బీసీల కుల గణన చేపట్టడం లేదని ఆరోపించారు.

## రాష్ట్రంలో కార్పొరేట్, పెట్టుబడిదారులకు లబ్ధిచేకూర్చేందుకే బలవంతపు భూ సేకరణ: సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు




భూ సేకరణకు వ్యతిరేకంగా హైకోర్టు న్యాయవాధులు, నిర్వాసితులతో చర్చా కార్యక్రమంలో ప్రసంగిస్తున్న సీపీఎం కార్యదర్శి శ్రీనివాసరావు

విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో కార్పొరేట్, పెట్టుబడిదారులకు లబ్ధిచేకూర్చేందుకే బలవంతపు భూ సేకరణ చేస్తున్నారని రైతు సంఘం రాష్ట్ర పూర్వ.ప్రస్తుత సీపీఎం కార్యదర్శి వి.శ్రీనివాసరావు విమర్శించారు. 2013 భూ సేకరణ, పునరావాసం చట్ట ప్రకారం పరిశ్రమలు, ప్రాజెక్టుల కోసం రైతులు, పేదల ఆమోదంతోనే భూ సేకరణ చేయాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా ప్రభుత్వాలు బలవంతపు భూసేకరణ చేపట్టడాన్ని ఆయన తప్పుపట్టారు. విజయవాడ మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో బలవంతంపు భూ సేకరణకు వ్యతిరేకంగా హైకోర్టు న్యాయవాధులు, నిర్వాసితులతో చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య అధ్యక్షత వహించారు. చర్చా కార్యాక్రమానికి ముఖ్య అతిధిగాహాజరైన వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడిదారుల కోసం బలవంతంగా భూములు లాక్కోవద్దన్నారు. గత పదేళ్లలో ప్రాజెక్టుల నిర్మాణం కోసం 18 జిల్లాల్లో 1,91,472 ఎకరాల భూములను రైతుల వద్ద నుంచి బలవంతంగా తీసుకున్నారని తెలిపారు. 2013 భూ సేకరణ చట్టాన్ని పాలకపక్షాలు తుంగలో తొక్కాయని ఆయన విమర్శించారు. ఇవి కాక మరో లక్ష ఎకరాలకు ప్రభుత్వం నోటీసులిచ్చిందన్నారు. ముఖ్యంగా భోగాపురం ఎయిర్‌పోర్టు, వంశధార, పోలవరం, గండికోట, వాన్‌పిక్, లేపాక్షిహబ్, సోలార్, గ్రీన్‌ఎనర్జీ, పోర్టుల పేరుతో సేకరించారన్నారు. అంతే కాకుండా కారిడార్‌లు, ప్రైవేట్ స్టీల్‌ప్లాంట్లు, సోలార్, బల్క్‌డ్రగ్, ఎస్ఇజడ్‌లు, హైవేలు, అమరావతి రాజధాని పేరుతో లక్షలాది ఎకరాలు భూములు సేకరించారని వివిఎస్ఆర్ పేర్కొన్నారు. భూములిచ్చిన రైతులకు న్యాయం చేయకుండా, వారి పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదన్నారు. పోలవరం నిర్వాసితులకు నేటికీ న్యాయం జరగలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భూముల్చిన రైతులకు ఉపాధిలేక పెద్ద ఎత్తున ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారన్నారు. పరిశ్రమలు, ప్రాజెక్టుల పేరుతో గత పదేళ్లలో రాష్ట్రంలో భూ సేకరణ, భూ సమీకరణ ద్వారా సేకరించిన భూములు ఎన్ని ఎకరాలు? కార్పొరేట్లకు కేటాయించిన భూములెన్ని? ఆయా పరిశ్రమల ద్వారా స్థానికులకు దక్కిన ఉద్యోగాలెన్ని? నిర్వాసితులకు పరిహారం, పునరావాసం లెక్కలపై సామాజిక అధ్యయనం చేయిస్తే ప్రభుత్వ డొల్లతనం బయట పడుతుందని అన్నారు. పరిశ్రమలు, ప్రాజెక్టుల కోసం రైతులు, పేదల ఆమోదంతోనే భూ సేకరణ చేయాలని, పూర్తినష్టపరిహారం, పునరావాసం కల్పించిన తర్వాతనే ప్రాజెక్టు పనులు కల్పించాలన్నారు.

## చేనేతలకు చేయూత,కూటమి ప్రభుత్వ లక్ష్యం: మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** మనిషికి సంస్క ృతిని నేర్పిన చేనేత వృత్తిని కాపాడుకోవడానికి ప్రభుత్వం నిత్యం తపిస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలోని చిన్నాపురం గ్రామంలో చేనేత కార్మికులతో కలిసి 100 అడుగు చీరతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు హ్యాండ్ లూంకు 200 యూనిట్లు, పవర్ లూంకు 500 యూనిట్ల విద్యుత్ సబ్సిడీ ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. అనంతరం చేనేత కాలనీలో బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ.. చేనేత కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు హ్యాండ్ లూమ్‌కు 200 యూనిట్లు, పవర్ లూమ్‌కు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అము చేసినందుకు రాష్ట్ర వ్యాప్తంగా చేనేత వర్గాలు ధన్యవాదాలు తెలుపుతూ ర్యాలీలు నిర్వహించడం సంతోషంగా ఉంది.రాష్ట్రం గత ఐదు సంవత్సరాలు ఎదుర్కొన్న గడ్డు పరిస్థితుల నుండి అభివృద్ధి బాటలో నడిపించుకుంటున్నాం. దేశ చరిత్రలోనే కనీ వినీ ఎరుగని రీతిలో 94శాతం సీట్లు సాధించుకున్నాం. ప్రజలు నమ్మి అందించిన అధికారాన్ని ప్రజల సంక్షేమం కోసమే వినియోగిస్తామని భరోసా ఇస్తూముందుకు సాగుతున్నాం.



## ప్రజా సేవ ప్రయాణం నయనానందం

### - ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** సర్వేంద్రియానాం.. నయనం ప్రధానమని, పేదల కంటి ఆరోగ్యాన్ని కాపాడుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న స్పృహప్తి చారిటబుల్ ట్రస్ట్, అమరావతి ఐ హాస్పిటల్ సేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. సోమవారం నగరంలోని పటమట నల్లూరువారి కళ్యాణమండపంలో స్పృహప్తి చారిటబుల్ ట్రస్ట్, అమరావతి ఐ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నయనం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సుసంపన్న ఆరోగ్య, ఆనంద స్వర్ణాంధ్ర సాకారానికి సమిష్టి కృషి అవసరమని.. తొలి అడుగుగా 2029 నాటికి పేదరిక నిర్మూలనే సంకల్పంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. ఈ మహాయజ్ఞంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## లిక్కరు స్కాంలో రెండవ ప్రాథమిక చార్జీషీట్‌ను సిద్ధం చేసిన సిట్, ఎసిబి కోర్టులో దాఖలు

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:**మద్యం కుంభకోణం కేసులో సిట్ రెండవ ప్రాథమిక చార్జీషీటును సిద్ధం చేసింది...విజయవాడ ఏసీబీ కోర్టులో రెండో ఛార్జ్ షీట్ దాఖలు సోమవారమే సిట్ దాఖలు చేసింది. రెండవ ఛార్జ్ షీట్‌లో ముగ్గురి పాత్రపై కీలక ఆధారాలను పొందుపరిచినట్లు అధికారులు పేర్కొన్నారు. లిక్కరు స్కామ్‌లో ఇప్పటికే కీలక నిందితులుగా ఉన్న ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పల కాల్ డేటా రికార్డు, గూగుల్ టేక్ అవుట్, ఇతర ల్యాప్‌టాప్‌లోని వివరాలను ఛార్జ్ షీట్‌లో జోడించినట్లు అధికారులు వెల్లడించారు. 200 పేజీలతో రెండో ఛార్జ్ షీట్‌ను రెడీ చేసినట్లు సిట్ అధికారులు తెలుపుతున్నారు. మద్యం విధానం మార్పు, సిండికేట్ సమావేశాలు, ముడుపుల వ్యవహార విషయంలో కూడా ఈ ముగ్గురి పాత్ర కీలకమని ఉందని సిట్ అధికారులు నిర్ధారించారు. మద్యం ముడుపులను ఎలా సేకరించాలి, ఎక్కడ దాచాలి, బ్లాక్‌ను వైట్‌గా ఎలా మార్చాలి... అనే అంశాలపై బాలాజీ గోవిందప్ప సూచనలు చేసినట్లు సిట్ అధికారులు గుర్తించారు. మద్యం విధానం రూపకల్పనలో ధనుంజయ్ రెడ్డి అడుగడుగునా జోక్యం చేసుకున్నారని పేర్కొన్నారు. మద్యం ముడుపులు ఎవరి వద్ద నుంచి ఎంత తీసుకున్నారు.. ఎవరెవరికి చేరింది అనే అంశంపై కూడా వివరాలను సేకరించినట్లు తెలిపారు. విజయ్ సాయిరెడ్డి, మిథున్ రెడ్డిలతో ఈ ముగ్గురు ఫోన్‌లో మాట్లాడిన వివరాలను కూడా సేకరించినట్లు అధికారులు చెబుతున్నారు. లిక్కర్ సిండికేట్ సమావేశాలకు పలుమార్లు ధనుంజయ్ రెడ్డి హాజరు అయినట్టు గూగుల్ టేక్ అవుట్ సాక్ష్యాలన సిట్ పొందుపరిచినట్లు సమాచారం. ఈ ముడుపులలో ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిలు కూడా కొంతవరకు సొమ్ములు వెనకేసుకున్నారని సిట్ వివరించింది.ఈ మొత్తాన్ని బినామీల పేర్లతో పెట్టుబడులు పెట్టారని.. దానికి సంబంధించిన సాక్ష్యాలను సేకరించినట్లు సిట్ చెప్పుకొచ్చింది. గత నెల జులై 19వ తేదీన 305 పేజీలతో తొలి ఛార్జ్ షీటు దాఖలు చేసినట్లు సిట్ గుర్తు చేసింది. మూడు ట్రంక్ పెట్టెల్లో ఛార్జ్ షీట్‌తో పాటు వివిధ డాక్యుమెంట్లు, ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లు, హార్డ్ డిస్కులను కూడా కోర్టుకు సమర్పించిన సిట్. మొదటి ఛార్జ్ షీట్ లో రాజ్ కేసిరెడ్డి ద్వారా ముడుపులు.

# " స్త్రీ శక్తి " మహిళ ఉచిత బస్సు ప్రయాణం మార్గదర్శకాలు విడుదల

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:**రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకంపై ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. ఆర్టీసీ ఎండీని ఆదేశిస్తూ రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.స్త్రీ శక్తిపేరిట ఈ నెల 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. 5 కేటగిరీ బస్సుల్లో ఈ పథకం అందించబోతున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. పల్లె వెలుగు, ఆల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు. బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్లు తగిన గుర్తింపు కార్డు చూపించి బస్సులో ఉచితంగా ప్రయాణం చేయవచ్చు. అలానే చార్జీపై ప్రభుత్వం ఇస్తోన్న రాయితీ మొత్తాన్ని తెలుపుతూ జీరో ఫేర్ టికెట్ జారీ చేయాలని ఆదేశాల్లో తెలిపింది. తిరుమల- తిరుపతి మధ్య తిరిగే సప్తగిరి బస్సుల్లో ఈ పథకం వర్తించదు. నాన్ స్టాప్, ఇతర రాష్ట్రాల మధ్య తిరిగే అంతర్రాష్ట్ర బస్సు సర్వీసుల్లో కూడా ఉచిత ప్రయాణం వర్తించదు. సప్తగిరి ఎక్స్ ప్రెస్, ఆల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ, స్టార్ లైనర్, ఏసీ బస్సులకు ఈ పథకం వర్తించదు. బస్సుల్లో రద్దీ పెరగనున్న దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. అన్ని బస్సుల్లో సీసీ కెమెరాలు, కండక్టర్లకు బాడీ ఓర్న్ కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపింది.

బస్సుల్లో రద్దీగా ఉన్నప్పుడు కొందరు ప్రయానికులు ఉద్దేశపూర్వకంగా గొడవ పడినా, అమర్యాదకరంగా ప్రవర్తించినా రికార్డు చేయనున్నారు. ఏదేని ఘటనలు జరిగినా వీడియోను సమగ్రంగా విశ్లేషించి బాధ్యులపై చర్యలు తీసుకునేందుకు వీలుగా సరికొత్త వ్యవస్థను ఏర్పాటు చేస్తోంది. అలానే బస్టాండ్ లో తగిన సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులో స్పష్టం చేసారు. ఈ పథకం పూర్తిగా అమలులో ఉంటుంది: గత ప్రభుత్వం ఆర్టీసీని విచ్చిన్నం చేసిందని రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మండిపడ్డారు.

# క్రాప్ లోన్లకు సిబిల్ స్కోర్

## 650 పాయింట్లకే పంట రుణం
## మూడేళ్ల రికవరీ ట్రాక్ తప్పనిసరి
## రైతులకు మంజూరు కాని లోన్లు

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఖరీఫ్ సాగు ముమ్మరంగా సాగుతోంది. పంటల పెట్టుబడులకు అవసరమైన రుణాల కోసం రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. నిబంధనల పేరుతో కొర్రి వేసి రుణాలు ఇవ్వ కుండా బ్యాంకులను రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధం గా పంట రుణాలను మంజూరు చేయాలంటే సిబిఎల్ (క్రెడిట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఇండియా లిమిటెడ్ (సిఐబిఐఎల్) స్కోరు తప్పని సరిగా ఉండాలని స్పష్టం చేస్తున్నాయి. అందులో మంచి పాయింట్లు ఉంటేనే పంట రుణాలు ఇస్తామని పలు బ్యాంకులు రైతాంగాన్ని ఇబ్బం దులకు గురి చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్త తున్నాయి. ఆర్‌బీఐ నిబంధన పేరుతో పంట రుణాలకు సైతం సిబిల్ స్కోర్‌ను బ్యాంకులు పరిగణనలోకి తీసుకుంటున్నాయి. సిబిల్ స్కోర్ కనీసం 650 నుండి 700 పాయింట్లు ఉంటేనే రుణాలు మంజూరు చేస్తామని బ్యాంకు అధికా రులు చెబుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతు న్నాయి. ఈ సిబిల్ స్కోర్‌తో ప్రధానంగా చిన్న, సన్నకారు, మధ్య తరగతి రైతులు పంట రుణాలు పొందలేని పరిస్థితి ఏర్పడింది. అదేవిధంగా రుణాల రికవరీలో మూడేళ్ల ట్రాక్ రికార్డ్ చూస్తు న్నామని, ఆ రికార్డు సరిగా ఉంటే రైతులకు సిబిల్ స్కోర్ తక్కువఉన్నా రుణాలు ఇస్తున్నామని బ్యాంకు అధికారులు చెబుతున్నారు. గత రుణాల చెల్లింపుల్లో ఒకటి, రెండు నెలల వ్యత్యాసం ఉన్నా రుణాలు మంజూరు చేస్తున్నామని పేర్కొంటు న్నారు. అయితే చిన్న, సన్నకారు రైతులు చాలా మందికి ట్రాక్ రికార్డు ఉండడం లేదు. 2014లో రాష్ట్రవిభజన తర్వాత రాష్ట్రంలో రుణమాఫీ పథకం దశలవారీగా అమలు చేయడంతో పంటరుణాలు పొందిన రైతులందరికీ రుణాల మాఫీకి ఐదేళ్ల సమయం పట్టింది. అదేవిధంగా వడ్డీల భారమూ ఎక్కువైంది.

దీంతో పలువురు చిన్న, సన్నకారు రైతులు వడ్డీలు చెల్లించలేక, రుణాలు రెన్యువల్ కూడా చేయిం చుకోలేకపోయారు. దీంతో ఫెనాల్టీలు కలుపుతూ వచ్చిన బ్యాంకర్లు ఆ రైతుల ఖాతాలను డీఫాల్టర్ కింద, నిరర్థక ఆస్తుల కింద ప్రకటించారు. దీంతో ఇటీవల జరిగిన రుణమాఫీ పథకంలో సైతం ఈ రైతులపేర్లను జాబితాల్లో చేర్చకపోవడంతో వారం తా రుణమాఫీ పథకానికి దూరమయ్యారు. అదే విధంగా ఈఏడాది అమలైన రుణమాఫీ పథకం సైతం విడతల వారీగా కొనసాగడంతో రైతులంతా సకాలంలో వడ్డీగానీ,అసలుగానీ చెల్లించలేదు. దీంతో రుణఖాతాల రెన్యూవల్ నిలిచిపోయింది. గత ఏడాది వరకు ఏటా రుణాలు చెల్లించిన రైతులు సైతం రుణమాఫీ జమయ్యాక బ్యాలెన్స్ ఉంటే చెల్లిద్దామనే ఆలోచనతో వేచి ఉండడంతో వారందరి సిబిల్ స్కోర్ పడి పోయింది.

దీంతో లక్ష లాదిమందిచిన్న,సన్నకారు రైతులు పంటరుణాలు పొందడానికి అనర్హులుగాతేలారు. బంగారం తాక ట్టుపెట్టి తీసుకునే పంట రుణాలకు సైతం సిబిల్ స్కోర్‌పరిగణనలోకి తీసుకుంటుం డడంతో రైతుల్లో కలవరం మొదలైంది.

# తెలంగాణలో బిజెపిని ఎవరు పట్టించుకుంటారు?

## ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్

**హైదరాబాద్, ఆగస్టు11,ప్రభాతవార్త:** బిజెపిది పైకి జాతీయవాదం లోపల అంతా మతతత్వం, అధికారతత్వమని తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. సోమవారం సిఎల్‌పి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన చరిత్ర రాహుల్ గాంధీ కుటుంబానిదని ఈ దేశం కోసం ప్రాణాలు ఇచ్చిన ఒక్క బిజెపి నాయకుడిని చూపించాలని ఆయన సవాల్ విసిరారు.ఈ దేశ రక్షణ కోసం మూడుసార్లు యుద్ధం చేసిన గెలిచిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వాలదని ఆయన గుర్తుచేశారు. అమెరికాను కూడా ఉక్కు మహిళ ఇందిరాగాంధీ లెక్క చేయలేదని వివరిం చారు. దేశమంతా యుద్ధం చేయండని మీ వెంట మేం ఉంటామంటే చేతులెత్తిసిన చరిత్ర మోడీదని అపహాస్యం చేశారు. ట్రంప్ చెప్పాడని యుద్ధం ఆపేసి దేశ ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని దుయ్యబట్టారు. తెలంగాణ బిసిలకు ఓ న్యాయం, బిహార్ బిసిలకు ఓ న్యాయమా, ఎందుకు గవ ర్నర్ న్యాయసమీక్షకు పంపారు రామచంద్రరావు ముందు తెలంగాణ బిసిలకు సమాధానం చెప్పు అని ఆయన ప్రశ్నించారు. రామచంద్రరావు ఎంత హడావిడి చేసినా తెలంగాణ ప్రజలు బిజెపి నమ్మరని ఆయన అన్నారు. కేంద్రంలో 400 సీట్లు గెలుస్తామని చివరకు 240 సీట్లకు పరిమిత మయ్యారని ఆయన విమర్శించారు. బిజెపి పని కేంద్రంలోనే అయిపోయింది ఇక తెలంగాణలో ఎవరు పట్టించుకోరని ఆయన అన్నారు.

# ప్రజాస్వామ్యానికి బ్యూరోక్రసీ కీలకం

## సివిల్స్‌లో తెలంగాణ నుంచి అత్యధిక అభ్యర్థులు: డిప్యూటీ సీఎం విక్రమార్క

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త :** ప్రజా స్వామ్యాన్ని నిలబెట్టడంలో బ్యూరోక్రసీ పాత్ర కీలకమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సివిల్స్ లో తెలంగాణ నుంచి అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు ఎంపికవ్వాలనీ సూచిం చారు. హైదరాబాద్‌లో సోమవారం సింగరేణి ఆధ్వర్యంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ఆయన సివిల్స్ మెయిన్స్‌కు ఎంపికైన 178 మందికి లక్ష రూపాయలు చొప్పున అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ వనరులు అతి ముఖ్యమైనవి, వాటిని సానబట్టి వజ్రాలుగా తయారు చేస్తే సమాజానికి పెద్ద ఎత్తున ఉపయో గపడతారన్నారు. సివిల్స్ సిద్ధమవుతున్న అభ్య ర్థులకు అన్ని విధాలుగా సహకరించేందుకు ప్రభు త్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. అభ్య ర్థులకు మనోధైర్యం కల్పించేందుకు రాష్ట్ర ప్రభు త్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని చెప్పారు. అలాగే సివిల్స్ ఇంటర్వ్యూకి ఎంపికైన వారికి కూడా లక్ష ఆర్థిక సాయంతో పాటు, ఢిల్లీలో వసతులు కల్పిస్తాం అని హామీ ఇచ్చారు. మొదటి



సంవత్సరం 148 మందికి ఆర్థిక సహాయం అందించగా, వీరిలో 10 మంది సివిల్ సర్వీస్ కి ఎంపికయ్యారన్నారు. ప్రజల జీవన స్థితిగతులు మార్చడానికి సివిల్ సర్వీసెస్ ద్వారా అవకాశ ముంటుందని తెలిపారు. నిబద్ధత సేవలందిస్తే ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. రాష్ట్ర, కేంద్ర సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిస్థాయిలో ప్రజలకు చేరవేస్తేనే ఆశించిన లక్ష్యాలు నెరవేరుతాయి అన్నారు. అధికారుల్లో చిత్తశుద్ధి లోపిస్తే ప్రభుత్వ లక్ష్యాలు ఎంత గొప్పగా ఉన్నా ఫలితం ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, సింగరేణి సిఎండి బలరామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫసల్ బీమాకు రూ.3,200 కోట్లు విడుదల

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** దేశవ్యా ప్తంగా రైతుల ఖాతాల్లోకి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద నిధులను కేంద్రం విడుదల చేసింది. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివారజ్ చౌహాన్ దీనికి సంబంధించిన నిధులను సోమవారం విడుదల చేశారు. ఈ సారి మొత్తం రూ.3,200 కోట్లు 30 లక్షల మంది రైతులకు జమ చేస్తోంది. ఈపథకంలో అతిపెద్ద లబ్ధిదారులు మధ్యప్రదేశ్ రైతులే ఉన్నారు. వారికి రూ.1,156 కోట్లు జమ చేసింది. అలాగే రాజస్థాన్ రైతులకు రూ.1,121 కోట్లు, ఛత్తీస్‌గఢ్ రైతులకు రూ.150 కోట్ల నిధులు విడుదలయ్యాయి. మిగతా రాష్ట్రాల రైతులకు కలిపి రూ.773 కోట్లు విడుదల చేసిం ది. కాగా వర్షాభావం, వరదలు, తుఫానులు, కరువు, తెగుళ్ల వంటి కారణాలతో పంటలు నష్టపోయినప్పుడు ఈ బీమా వర్తిస్తుంది. అంతేకాదు, పంట కోయగానే పొలంలో ఆరబెడుతున్న సమయంలో జరిగిన నష్టానికి కూడా ఈ పథకం రక్షణ ఇస్తుంది. అధికారులు నష్టాన్ని అంచనా వేసి, 15 రోజులలోపే క్లైయిమ్ మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ చేస్తారు. ఇక 2016లో కేంద్ర ప్రభుత్వం ప్రధాన్ మంత్రి ఫసల్ బీమా యోజనను ప్రారంభించింది. ప్రకృతి వైపరీత్యాలు, అకాల వర్షాలు వంటి కారణాల వల్ల పంటలు దెబ్బతిన్నప్పుడు రైతులను ఆదుకోవడమే దీని ప్రధాన ఉద్దేశ్యం. ఈ పథకంలో రైతులు చెల్లించాల్సిన ప్రీమియం చాలా తక్కువగా ఉంటుంది. ఖరీఫ్ పంటలకు కేవలం రూ.2, రబీ పంటలకు రూ.1.5 , వాణిజ్య పంటలకు రూ.5 మాత్రమే. మిగతా ప్రీమియం మొత్తాన్ని కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం సమానంగా భరిస్తా యి. దీని వల్ల రైతులపై ఆర్థిక భారం గణనీ యంగా తగ్గుతుంది.

# రేవంత్‌రెడ్డిపై కేసు దాఖలు చేసిన పిటిషనర్‌కు సుప్రీం అక్షింతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు11:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు దాఖలు చేసిన పిటీషనర్ పెద్దిరాజుపై సుప్రీంకోర్టు సీరియస్ అయి అక్షింతలు వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మౌసమి భట్టాచార్యకు అఫిడవిట్ రూపంలో క్షమాపణలు చెప్పాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం పిటీషనర్ పెద్దిరాజును ఆదే శించింది. రేవంత్‌రెడ్డిపై పెద్దిరాజు దాఖలు చేసిన కేసును గతంలో తెలంగాణ హైకోర్టు కొట్టేసింది. ఆ కేసును నాగ్‌పూర్ బెంచ్‌కి బదిలీ చేయాలని సుప్రీంలో పెద్దిరాజు ట్రాన్స్ ఫర్ పిటీషన్ దాఖలు చేశారు. అందులో హైకోర్టు న్యాయమూర్తిపైనా పిటీషనర్ పెద్దిరాజు అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. కాగా సోమవారం విచారణ సందర్భంగా పిటీషన్ డ్రాఫ్ట్ చేసిన ఏఓఆర్, పెద్దిరాజులపై సుప్రీంకోర్టు ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మౌసమి భట్టా చార్యకు వెంటనే క్షమాపణలు చెప్పాలని ధర్మాస నం తెలిపింది. క్షమాపణ చెపుతూ దాఖలు చేసే అఫిడవిట్‌పై నిర్ణయాన్ని జస్టిస్ మౌసమి భట్టా చార్యకు వదిలేసింది. వారం రోజుల్లో అఫిడవిట్ దాఖలుచేయాలని పెద్దిరాజుకు ఆదేశాలు ఇచ్చింది. తదుపరి విచారణ 4వారాలకు వాయిదా వేసింది.




సోమవారం ధర్నాచౌక్‌వద్ద జరిగిన ధర్నాలో పాల్గొన్న వివిధ బ్యాంకుల పెన్షనర్లు

# పెన్షన్ అప్‌డేషన్ సమస్యను తక్షణమే పరిష్కరించాలి

## ఆల్ ఇండియా బ్యాంక్ పెన్షనర్స్ అండ్ రిటైరీస్ కాన్ఫెడరేషన్ నాయకులు డిమాండ్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), ఆగస్టు 11, ప్రభాతవార్త:** గత 30 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పెన్షన్ అప్‌డేషన్‌ను తక్షణమే పూర్తి చేయాలని ఆల్ ఇండియా బ్యాంక్ పెన్షనర్ అండ్ రిటైరీస్ కాన్ఫెడరేషన్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఆల్ ఇండియా బ్యాంక్ పెన్షనర్స్ అండ్ రిటైరీస్ కాన్ఫెడరేషన్ ఏ.పీ, తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎస్‌బీఐ నుండి ఏ.రమేష్‌బాబు, సిండికేట్ బ్యాంకు నుంచి కే.సురేష్‌బాబు, ఇండియన్ బ్యాంకు నుంచి కే.సూర్యనారాయణమూర్తి, ఎస్‌బీహెచ్‌కు చెందిన ఎం.చక్రపాణి, రోహిణిరావు, ఉప్పు సుధాకర్, కెనరా బ్యాంక్ నుంచి సీఎస్ఆర్ ఆంజనేయులు, ఫెడరల్ బ్యాంకు నుంచి టివి సుబ్బారావు, సెంట్రల్ బ్యాంక్ నుంచి కే.మధుసూదన్ తదితరులు పాల్గొని మాట్లాడుతూ రిటైరయిన వారి కోసం 4.5 లక్షల కార్పస్ ఫండ్ అందుబాటులో ఉంది కాబట్టి, పెన్షన్ రెగ్యులేషన్ 35(1)లో పేర్కొన్న విధంగా పెన్షన్ అప్‌డేషన్ చేసినందువల్ల బ్యాంకులపై కానీ, ప్రభుత్వం పైన కానీ ఎటువంటి ఆర్థిక భారం పడదని స్పష్టం చేశారు. సుప్రీం కోర్టు తీర్పుననుసరించి, స్పెషల్ అలవెన్స్‌ను మూల వేతనంగా పరిగణించాలని, పదవీ విరమణ చేసిన వారి ఆరోగ్య భీమా ప్రీమియం మొత్తం బ్యాంకులే భరించాలని డిమాండ్ చేశారు.

# ఫీజు బకాయిలుచెల్లించలేని స్థితిలో ప్రభుత్వం:ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (మెహదీపట్నం), ఆగస్టు 11 ప్రభాత వార్త :** తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల ఫీజు బకా యలు కూడా చెల్లించలేని అసమర్థ పాలన కొనసా గుతుందని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్య క్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఘాటు గా విమర్శించారు. ఇలాంటి అసమర్థ పాలన ఉన్నా ఒకటే, పోయినా ఒకటే అన్నారు. సోమ వారం బిసి విద్యార్థి సంఘం అధ్యక్షులు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థుల ఫీజు బకా యిలు వెంటనే చెల్లించాలని, ప్రైవేటు యూని వర్సిటీలలో బిసి,ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మాసబ్‌ట్యాంక్‌లోని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి భవన్‌ను ముట్ట డించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నినాదాలతో ఆ ప్రాంతమంతా మారుమ్రోగి పోయింది. అనంతరం ఆర్.కృష్ణయ్య మాట్లా డుతూ తెలంగాణలో 14.లక్షల మంది కళాశాల విద్యార్థుల ఫీజు బకాయిలు ఏకంగా రూ.6.వేల కోట్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. పేద



విద్యార్థులకు చదువుకునేందుకు ఉపయోగపడే ఈ స్కాలర్‌షిప్ విధానంను నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. విద్య రాజ్యాంగబద్ధమైన హక్కు అన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు లక్షల కోట్ల అప్పులు చేస్తూ, విద్యార్థుల ఉన్నత చదువుల కోసం స్కాలర్‌షిప్ బకాయిల కోసం ఎందుకు అప్పులు తీసుకురావడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20.నెలల వుతున్నా 20 రూపాయలు కూడా స్కాలర్‌షిప్‌ల కోసం విడుదల చేయలే దన్నారు. బడ్జెట్ లో రూ.5.వేల కోట్లు కేటాయించి ఒక్క రూపాయి కూడా ఇవ్వక పోవడం దారుణమన్నారు. స్కాలర్ షిప్‌లను విడుదల చేయకపోతే లక్షలాది మంది పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం అవు తారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సర్కారు స్పందించి పెం డింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను మంజూరు చేయాలని, లేనిఎడల రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ ముట్ట డిలో విద్యార్థి సంఘం నాయకులు నందగో పాల్, మణికంఠ, శివ, ప్రీతం, నిఖిల్, ధనూష్‌తో పాటు వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# 14 నుండి ఖనిజ బ్లాకుల వేలం

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త :** తెలంగాణలో ఖనిజాల బ్లాక్‌ల క్వారీ రీజుల మంజూరుకు రాష్ట్ర గనులు, భూగర్భ వనరుల శాఖ రెండో విడత వేలానికి ఏర్పాట్లు చేస్తోంది. రెండో విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 34 చిన్న తరహా ఖనిజాల బ్లాక్‌ల లీజుకు వేలం జరగనుంది. ఈ నెల 14 నుండి 22వ తేదీ వరకూ ఈ రెండో విడత వేలం జరగనున్నాయి. వేలం ప్రక్రియ ఈ నెల 25వ తేదీ నాటికి పూర్తవుతుందని గనులు, భూగర్భ శాఖ ప్రకటించింది. దీనికి సంబంధించి ఇప్పటికే గత నెల 17వ తేదీన నోటిఫికేషన్ సైతం విడుదల చేసింది. కాగా ఈ ఏడాది జరిగిన తొలివిడ వేలంలో దాదాపు 187.5 ఎకరాల విస్తీర్ణంలోని 256 ఖనిజాల బ్లాక్‌లను వేలం వేసింది. ఇందు లో 19 బ్లాక్‌ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి 56 కోట్ల రూపాయల మేర ఆదాయం సమకూరింది.

# కెసిఆర్ కుటుంబం ఏ క్షుద్రపూజలు చేసిందో ఎస్ఎల్‌బిసి కూలింది

## ఆంధ్రప్రదేశ్ తరహాలో తెలంగాణలో అరెస్టులు ఉంటాయనుకోవద్దు: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 11,ప్రభాతవార్త:** కెసిఆర్ ఫామ్‌హౌస్‌లో కూర్చుని క్షుద్రపూజలు చేసి నట్టున్నాడని అందుకే ఎస్.ఎల్.బి.సి కూలిపో యిందని రోడ్లుభవనాలు, సినిమాటోగ్రఫి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి ఆవేదన చెందారు. సోమవారం సచివాలయంలో విలేఖరులతో చిట్‌చాట్‌లో వెంకటరెడ్డి మాట్లాడుతూ మా జిల్లా మాజీ మంత్రికి షాబాద్‌లో 80 ఎకరాల ఫామ్ హౌస్ ఉందని ఆరోపించారు. బిఆర్ఎస్ అగ్రనేతల బినామీలు ఫోన్ ఎత్తడంలేదని అన్నారు. బిఆర్ ఎస్‌లో వాళ్లకు వాళ్లే కొట్టుకుంటున్నారని ఆయన అన్నారు. నేను ఏడుసార్లు ఎన్నికల్లో పోటీచేసి ఆరుసార్లు గెలిచా అని ఆయన వివరించారు. నా అఫిడవిట్ లో ఎలాంటి తప్పులు లేవు. ఆంధ్రప్రదేశ్ రాజకీయం వేరు తెలంగాణలో రాజక ీయం వేరు అని ఆయన చెప్పారు. ఆంధ్ర ప్రదేశ్‌ను చూసి తెలంగాణలో అరెస్టులు ఉంటా యని అనుకోవద్దు అని ఆయన చెప్పారు. చింతల్ టూ హయత్ నగర్ డబుల్ డెక్కర్ రోడ్డు మం జూరు చేసిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి ధన్య వాదాలు. రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి 96శాతం భూసేకరణ పూర్తిచేశాముఒక్క రీజినల్ రింగ్ రోడ్డుపైన 20నుంచి 30 మీటింగ్స్ పెట్టామని చెప్పారు.కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ పూర్తి సహకారం అందిస్తున్నారని తెలిపారు.ఏ పార్టీ వారు అయినా అపాయింట్మెంట్ అడగ్గానే గడ్కరీ ఇస్తున్నారు. గతంలో ఆర్ అండ్ బి మంత్రి ప్రశాంత్ రెడ్డికి ఢిల్లీ ఎక్కడ ఉందో తెలియదు. ప్రశాంత్ రెడ్డికి అధికారులు తెలియదు ఎవరూ తెలియదుసెక్రటేరియట్ కట్టి రూ.350 కోట్లు బకాయిలు మా మీద పెట్టారు.32 జిల్లాల్లో కలె క్టర్ ఆఫీసులు కట్టామని బిఆర్ఎస్ గొప్పలు చెప్తుంది.

32 కలెక్టర్ ఆఫీసుల నిర్మాణానికి చేసిన అప్పులు ఇప్పుడు క్లియర్ చేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ ను విశ్వనగరం చేశామని కెటిఆర్ గొప్పలు చెప్పుకుంటున్నారుకానీ ఉప్పల్ నుంచి నారపల్లి రోడ్డు 8కిలోమీటర్లు 2017 నుంచి ఇప్పటివరకు పూర్తికాలేదని అపహాస్యం చేశారు.

# ఐడీబీఐ బ్యాంక్ ఉద్యోగుల సమ్మెకు ఎల్ఐసీ ఉద్యోగుల మద్దతు

**హైదరాబాద్ (ముషీరాబాద్),ఆగస్ట్ 11, ప్రభాతవార్త:** ఐడీబీఐ బ్యాంకు ఉద్యోగుల సమ్మెలకు ఎల్ఐసీ ఉద్యోగులు మద్దతు ప్రకటించారు. ఈమేరకు సోమవారం ఎల్ఐసీ, సికింద్రాబాద్ డివిజన్, ఐసీఈయూ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో ఐడీ బీఐ ఉద్యోగుల ఒక్కరోజు సమ్మెకు సంఘీ భావంగా మధ్యాహ్న భోజన విరామ సమయం లో కేంద్ర ప్రభుత్వ విధానంపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐసీఈయూ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.రఘు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థగా ఉన్న ఐడీబీఐ బ్యాంకును ప్రైవేట్ పరం చేసే విధానాన్ని అన్ని ఉద్యోగ సంస్థలు ఖండిస్తున్నాయని, కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఈ విధానాలను విడనాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసియూ అధ్యక్షులు ఎస్. గుణ శేఖర్, ఇతర కార్యవర్గ సభ్యులు ఎన్.సి. అనూరాధ, చంద్రశేకర్, ప్రభాకర్, కౌశిక్, జావేద్, హిమబిందు పాల్గొన్నారు.

# ఐటిపి సేవలను ప్రారంభించిన పోస్టల్ శాఖ

**హైదరాబాద్,ఆగస్టు 11 ప్రభాతవార్త:** ఇండియన్ పోస్టల్ డిపార్టుమెంట్ సాంకేతికతను అభివృద్ధి చేసుకుంటూ వినియోగదారులకు మెరుగైన సేవలను అందిస్తోంది. ఇందులో భాగంగా ఐటిపి (ఇంటర్నేషనల్ ట్రాక్ ప్యాక్ట్ సర్వీసెస్) పేరుతో కొత్త సేవలను ప్రారంభించింది.ఈ సేవలతో ప్రపంచవ్యాప్తంగా 45 దేశాల్లో ఉండే భారతీయులతో పాటు ఆయా దేశాల్లో ఉండే వారికి వేగంగా సేవలు అందించేందుకు అవకాశం ఏర్పడుతుంది.ఈ సేవలతో ఇకామర్స్ ఎగుమతిదారుల అవసరాలకు అనుగుణంగా, సరిహద్దు లావాదేవీల కోసం రూపొందించబడిన ఒక ప్రత్యేక పరిష్కారమని అదే సమయంలో వ్యక్తిగత కస్టమర్లకు కూడా సమానంగా తమ సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొంది. మొదటి దశలో చైనా, హాకాంగ్,జపాన్, మలేసియా, సింగపూర్,కెనడా,జర్మని, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లతో పాటు యుఎస్ఏ,గ్రేట్‌బ్రిటన్ వంటి అగ్రదేశాలకు కూడా ఐటిపి సేవలు అందిం చవచ్చని తెలిపింది.ఈ సేవల్లో వెయిట్ లిమిట్ ఉటుందని, 2 కేజీల నుంచి 5కేజీల వరకు బరువుకు సంబంధించిన పార్సిల్స్ మాత్రమే అంగీకరించనున్నట్లు పేర్కొంది. తమ పార్సిల్స్‌లను ఎక్కడిక్కడే ట్రాక్ చేసుకునే సుదపాయం కూడా ఉంటుందని తెలిపింది. పార్సిల్ సర్వీసులను వేగవంగా అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని, తెలిపింది.ఈ సేవలను వినియోగించుకునేందుకు 18 శాతం జిఎస్టీ కూడా వసూలు చేస్తున్నట్లు సంస్థ ఒక పత్రకటనలో పేర్కొంది.

# బియ్యం సేకరణకు ఒప్పుకోని ఎఫ్‌సిఐ

## గోదాములు ఖాళీగాలేవన్న సాకుతో తిప్పిపంపుతున్న సిఎంఆర్ బియ్యం

**హైదరాబాద్, ఆగస్టు 11,ప్రభాతవార్త:**భారత ఆహార సంస్థ (ఎఫ్‌సిఐ) తెలంగాణలో బియ్యం సేకరణకు మోకాలడ్డుపెడుతోంది. రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి ఇవ్వాల్సిన కస్టం మిల్లింగ్ రైస్ దిగుమతికి గోదాములు ఖాళీలేవని అధికారులు నిరాకరిస్తు న్నారు.ప్రభుత్వానికి మిల్లర్లు ఇవ్వాల్సిన సిఎంఆర్ బియ్యం ఇచ్చేందుకు దిగుమతి కావటం లేదు. మిల్లుల ఆవరణలో ధాన్యం ఎక్కువ రోజులు నిల్వ ఉంటే నాణ్యత తగ్గుతుంది. నిల్వలు వెనక్కి తీసుకోవాలని అధికారులపై మిల్లర్లు ఇప్పుడు ఒత్తిడి పెంచుతున్నారు. లేదా వెంటనే బియ్యం దిగుమతి చేసుకోవాలి. ఎఫ్‌సిఐ తెలంగాణలో తన సొంత గోదాములతోపాటు ఎస్‌డబ్ల్యుసి,సెంట్రల్ వేర్‌హౌజ్‌గిడ్డంగులు ఇతర ప్రైవేటు అద్దెగిడ్డంగుల్లో సుమారు ఇప్పటికే 22లక్షలమెట్రిక్‌టన్నుల ధాన్యం నిల్వ చేశామని ఇక తెలంగాణలో మిల్లర్ల నుంచి ధాన్యం కొనుగోలు చేయలేమని చేతులు ఎత్తేయడంతో రాష్ట్రవ్యాప్తంగా మిల్లర్లు, రాష్ట్రప్ర భుత్వం గగ్గోలు పడుతోన్నది. తెలంగాణ వ్యాప్తం గా ఉన్న రైస్‌మిల్లుల్లో, రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని పౌరసరఫరాల సంస్థ గోదాములు బియ్యం బస్తా లతో పూర్తిగా నిండిపోయాయి. ఎఫ్‌సిఐ తెలం గాణ బాయిల్డ్ రైస్‌ను సేకరించకుండా ఉండటానికే ఇక్కడి గోదాముల్లో నిండిన స్టాక్‌ను ఇతర ప్రాంతా లకు తరలించడంలేదని కొంత మంది రైస్‌మిల్లర్లు ఆరోపిస్తున్నారు. కేంద్రప్రభుత్వరంగ సంస్థ ఎఫ్‌సిఐ సిఎంఆర్ బియ్యం సేకరణ చేయకుండా ఉండేందుకు మే31తో ముగి సిన గడువును ఉద్దేశ్యపూర్వకంగా పెంచడంలేదని తెలుస్తోంది. గత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి గడచిన మే 31వ తేదీతో సిఎంఆర్ బియ్యం అప్పగించే గడువు ముగి సింది. ఇంకా మిల్లర్లు రాష్ట్రవ్యా ప్తంగా 43 శాతం ఖరీఫ్ బియ్యం అప్పగించాలి. కేంద్రం ఇప్పటివరకు గడువు పొడిగించలేదు. దీంతో గత ఖరీఫ్ సీజన్ కు సంబం ధించిన బియ్యం దిగుమతి చేసుకునే అవకాశం లేదు. ఇక రబీకి సంబంధించిన బియ్యం అప్పగించేందుకు మిల్లర్లు సిద్ధంగా ఉన్నా గోదాములు ఖాళీ లేవు. ఎఫ్‌సిఐకి తెలంగాణ వ్యాప్తంగా ఆరు నుంచి ఏడు లక్షల మె.ట ఆహార ఉత్పత్తులను నిల్వచేసే సామర్థ్యం కలిగిన సొంత గిడ్డంగులు పరిమిత మైన స్థాయిలోనే ఉన్నాయి. నిజామా బాద్



జిల్లా డిచ్‌పల్లిలో పదివేల మెట్రిక్ టన్నుల సామ ర్థ్యం కలిగిన గిడ్డంగి ఉంది. మిర్యాలగూడలో 90వేల మె.టన్నులు, నల్లగొడలలో 60వేల మె.ట. చర్లపల్లిలో లక్షా 25వేలమె.ట. నసత్‌నగర్‌లో 65వేలమె.ట, వరంగల్‌లో 1,10,000 మె.ట, జమ్మికుంటలో 62వేలమె.ట, పెద్దపల్లిలో 16వేలమె.ట. మంచిర్యాలలో 30వేల మె.ట సామర్థ్యం కలిగిన సొంత గిడ్డంగులు ఉన్నాయి. సొంతగిడ్డంగులతో పాటు అద్దెగిడ్డం గులలో రాష్ట్రవాప్తంగా సరుకు నింపి ఉంచారు. ఆ సరుకు ఉండగా మేం వేరే సరుకు తీసుకోమని ఎఫ్‌సిఐ అధికారులు పంపుతున్నారు. మిల్లర్లు మాత్రం ఎఫ్‌సిఐ ప్రతి నిల్వలను లాట్లుగా చేసి నిల్వచేస్తారని ఒక్కోలాటులో రెండు నుంచి మూడు ఎస్‌కెల బియ్యం ఖాళీలు ఉన్నప్పటికి లాట్లు అన్ని నిండి ఉన్నాయని చెబుతున్నారని ఆరోపిస్తున్నారు. ఆరు ఎస్‌కెల బియ్యం నిల్వ చేస్తే ఒక లాటుగా చూపుతారు. ఎస్‌కెకు 290మె.ట బియ్యం ఉంటాయి. బాయిల్డ్ రైస్‌ను తెలంగాణ నుంచి సేకరణ చేయవద్దనే ఇక్కడి సరుకు పొరుగు రాష్ట్రాలకు పంపడంలేదని తెలుస్తోంది. అదే విధంగా మహారాష్ట్ర,కర్ణాటక, చత్తీస్‌గడ్‌లో తమిళనాడు,కేరళలో వరిపంట దిగుబడి పెరడంతో తెలంగాణ బాయిల్డ్‌రైస్‌కు దేశంలో డిమాండ్ తగ్గింది. దీనితో సిఎంఆర్ బియ్యం సేకరణ గడువు ముగిసినా మళ్లీ పెం చకుండా బియ్యం తీసుకోకుండా మోకాలడ్డు పెడుతున్నారని వ్యాపారులు అంటున్నారు.

# ప్రపంచ క్రీడల్లో.. స్వర్ణ పోరుకు నమ్రతా

## భారత్‌కు తొలి వుషు పతకం ఖాయం




**న్యూఢిల్లీ:** ప్రపంచ క్రీడలు-2025లో మహిళల సాండా 52 కిలోల విభాగంలో భారత్‌కు చెందిన నమ్రతా బాత్రా ఫైనల్‌కు చేరుకుని చరిత్ర సృష్టించింది. చైనాలోని చెంగ్డులో సోమవారం జరిగిన టోర్నీలో నమ్రత ఫిలిప్పీన్స్‌కు చెందిన క్రిజాన్ ఫెయిత్ కొల్లాడోను 2-0 తేడాతో ఓడించి, వుషు క్రీడలో భారతదేశానికి తొలి ప్రపంచ క్రీడల పతకాన్ని ఖాయం చేసింది. ఈ విజయంతో, నమ్రత కనీసం ఒక రజతం అయినా గెలుచుకుంటుంది. ఫైనల్స్‌కు చేరుకోవడంతో మంగళవారం స్వర్ణం కోసం పోరాడుతుంది. ఆమె ఫైనల్లో పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనాకు చెందిన మెంగ్యూ చెన్‌తో తలపడనుంది. గత నెలలో జరిగిన మాస్కో స్టార్ ఇంటర్నేషనల్ వుషు ఛాంపియన్‌షిప్‌లో నమ్రతా బాత్రా స్వర్ణం సాధించింది. అంతకు ముందు పురుషుల కాంపౌండ్ ఆర్చరీ ఈవెంట్‌లో రిషబ్ యాదవ్ కాంస్యం సాధించి, ఈ క్రీడల్లో భారతదేశానికి తొలి వ్యక్తిగత పతకం సాధించాడు.

### ఆసియా రగ్బీ ఛాంపియన్‌షిప్‌లో..

# భారత్‌కు కాంస్య పతకం

## ఆరో స్థానంలో పురుషుల జట్టు

**న్యూఢిల్లీ:** అండర్20 ఆసియా రగ్బీ ఛాంపియన్‌షిప్‌లో భారత మహిళలు కాంస్య పతకం గెలుచుకున్నారు. పురుషుల విభాగం అండర్ 20లో భారత జట్టు ఆరో స్థానంలో నిలిచింది. రాజ్‌గిర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన కాంస్య పతక పోరులో భూమిక శుక్లా నేతృత్వంలోని భారత మహిళల జట్టు 12-5 తేడాతో ఉజ్బెకిస్తాన్‌ను ఓడించింది. సెమీఫైనల్లో చైనా చేతిలో 7-28 తేడాతో ఓడిపోయిన భారత్, కాంస్య పతక పోరులోకి అడుగుపెట్టింది. అంతకుముందు, భారత మహిళల జట్టు మూడు మ్యాచ్‌ల్లో రెండు విజయాలు, ఒక ఓటమితో పూల్ డిలో రెండవ స్థానంలో నిలిచింది. కజకిస్తాన్ (17-10), యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (31-7) లను ఓడించారు. అదే సమయంలో పూల్ మ్యాచ్‌లలో హాంకాంగ్ చేతిలో 7-31 తేడాతో ఓడిపోయారు.




టోర్నమెంట్‌లో భారతదేశం తరపున స్టార్ ప్లేయర్‌గా కెప్టెన్ శుక్లా నిలిచింది. కాగా భారత పురుషుల జట్టు ఈ పోటీలో ఆరో స్థానంలో నిలిచింది. ఐదవ స్థానం కోసం జరిగిన ప్లేఆఫ్‌లో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ చేతిలో 19-21 తేడాతో ఓడిపోయింది. అంతకుముందు ఐదవ, ఎనిమిదవ స్థానం వర్గీకరణ మ్యాచ్‌లో కజకిస్తాన్‌ను 24-19 తేడాతో ఓడించి ఐదవ స్థానం కోసం పోరాడే హక్కులను పొందారు. సుమిత్ కుమార్ రాయ్ నేతృత్వంలోని భారత పురుషుల జట్టు మూడు మ్యాచ్‌ల్లో ఒకే ఒక్క విజయం, రెండు ఓటములతో పూల్ ఎ లో మూడవ స్థానంలో నిలిచింది. టోర్నమెంట్‌లో నాలుగు ప్రయత్నాలు చేసిన గోల్డాన్ కుమార్ భారతదేశం తరపున అత్యుత్తమ ప్రదర్శనకారుడిగా నిలిచాడు.




### రోహిత్, కోహ్లీకి

# బిగ్ షాక్

## వన్డే భవిష్యత్ ప్రశ్నార్థకం

## ప్రపంచకప్‌కు కండిషన్లు అప్లై

**న్యూఢిల్లీ:** టీమ్‌ఇండియా క్రికెట్‌దిగ్గజాలు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టెస్ట్, టీ20 ఫార్మాట్లకు రిటైర్మెంట్ ఇచ్చినతర్వాత వారిద్దరూ వన్డేల్లో భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. వన్డే ప్రపంచ కప్‌లో ఆడదామని ఎదురు చూస్తున్న రోహిత్, కోహ్లీకి భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) మరో షాక్‌ఇచ్చింది. 2027 ప్రపంచకప్ ఆడాలంటే రోహిత్,కోహ్లీ తప్పకుండా దేశవాళీక్రికెట్ ఆడాలని షరతు పెట్టినట్లు తెలుస్తోంది. వన్డే జట్టులో తామిద్దరూ ఆడాలంటే తప్పనిసరిగా దేశవాళీ క్రికెట్ ఆడాలంటూ సెలక్టర్లు సూచించినట్లు సమాచారం. 2025 డిసెంబర్‌లో ప్రారంభం కానున్న విజయ్ హజారే ట్రోఫీ(దేశవాళీవన్డేటోర్నీ)లో కోహ్లీ, రోహిత్ తప్పకపాల్గొనాలి. ఈటోర్నీలో ఆడకపోతే టీమ్‌ఇండియాలోకి రావడానికి అవకాశాలు మూసుకుపోయినట్లే. ఇప్పటికే వీరిద్దరూ టెస్టులు, టీ20లకు దూరమవ్వడం వల్ల మ్యాచ్ ప్రాక్టీస్ గణనీయంగా తగ్గనుంది. ఈ క్రమంలో వారిద్దరి ఫిట్‌నెస్, ఫామ్‌ను అంచనా కోసం దేశవాళీ క్రికెట్ తప్పనిసరి అని సెలక్టర్లు భావిస్తున్నారు. ఇటీవలే టీమ్‌ఇండియా మేనేజ్‌మెంట్‌లో ఒకరు మాట్లాడుతూ "2027 వరల్డ్ కప్ కోసం మేము రూపొందిస్తున్న ప్రణాళికల్లో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లేరు" అని వ్యాఖ్యానించారు. అయితే ఇటీవలే జరిగిన ఇంగ్లాండ్ టెస్టు సిరీస్‌లో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ పాల్గొనేందుకు సిద్ధమైనా, వారిద్దరినీ జట్టులో నుంచి తప్పిస్తున్నట్లు సెలక్టర్లు ముందే తెలియజేసిన తరుణంలో వారిద్దరూ టెస్టులనుంచి తప్పుకోవాల్సి వచ్చింది. తాజాగా టెస్ట్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ విజయవంతం అవ్వడం, జట్టులో కుర్రాళ్లు నిలకడగా రాణిస్తుండటంతో వన్డేటీమ్‌లోనూ మార్పులకు ఇదే కీలకమైన సమయమని సెలక్టర్లు నమ్ముతున్నారు. గిల్‌ను భవిష్యత్తులో అన్ని ఫార్మాట్లకు సారథిగా చేయాలనే ఆలోచన కూడాఉన్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో ఆస్ట్రేలియాతో జరగనున్న వన్డే సిరీస్ కోహ్లీకి, రోహిత్‌కి చివరిది కానున్నట్లు అంచనా. ఈ క్రమంలో వారు దేశవాళీ క్రికెట్‌కు తిరిగి రావడం అసాధ్యమనేది స్పష్టమవుతోంది.

# హండ్రెడ్ లీగ్‌లో సన్‌రైజర్స్ గ్రూప్ సూపర్ చార్జర్స్ ఓటమి

## 5 వికెట్ల తేడాతో ట్రెండ్ రాకెట్స్ విజయం

**న్యూఢిల్లీ:** పురుషుల హండ్రెడ్ లీగ్-2025లో కావ్యా మారన్ యాజమాన్యంలోని సన్‌రైజర్స్ హైదరాబాద్ గ్రూప్‌కు చెందిన నార్తన్ సూపర్ ఛార్జర్స్ తొలి ఓటమిని ఎదుర్కొంది. ట్రెంట్ రాకెట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో సూపర్ ఛార్జర్స్ పరాజయం పాలైంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన సూపర్ ఛార్జర్స్ నిర్ణీత 100 బంతుల్లో 9 వికెట్ల నష్టానికి 124 పరుగులు మాత్రమే చేసింది. కెప్టెన్ హ్యారీ బ్రూక్ (45), గ్రహం క్లార్క్ (36) ఓ మోస్తరు స్కోర్లు చేయగా, మిగలిన ఆటగాళ్లలో మాథ్యూ పాట్స్ (12 నాటౌట్), మొహమ్మద్ అమిర్ (11 నాటౌట్) మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. జాక్ క్రాలే (2), డేవిడ్ మలాన్ (4), మైఖేల్ పెప్పర్ (6), డాన్ లారెన్స్ (2), ఇమాద్ వసీం (0), టామ్ లాస్ (4), ఆదిల్ రషీద్ (0) దారుణంగా విఫలమయ్యారు. ట్రెంట్ రాకెట్స్ బౌలర్లలో అకీల్ హొసేన్, సామ్ కుక్, రెహాన్ అహ్మద్, మార్కస్ స్టోయినిస్ తలో 2 వికెట్లు తీయగా, ఫెర్గూసన్ ఒక వికెట్ దక్కించుకున్నాడు.



అనంతరం స్వల్ప లక్ష్య ఛేదనకు దిగిన రాకెట్స్ 96 బంతుల్లో 5 వికెట్లు కోల్పోయి విజయతీరాలకు చేరింది. టామ్ బాంటన్ (37), రెహాన్ అహ్మద్ (31)తో రాణించి రాకెట్స్‌ను గెలిపించారు. మిగలిన ఆటగాళ్లలో జో రూట్ 20, మ్యాక్స్ హోల్డన్ 8, మార్కస్ స్టోయినిస్ 8 (నాటౌట్), ఆడమ్ హోస్ 5 (నాటౌట్) పరుగులు చేశారు. ఇక సూపర్ ఛార్జర్స్ బౌలర్లలో ఇమాద్ వసీం 3, ఆదిల్ రషీద్ 2 వికెట్లు తీశారు.

# పాకిస్థాన్‌కు పరాభవం

## 5 వికెట్ల తేడాతో వెస్టిండీస్ విక్టరీ

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్‌తో జరిగిన రెండో వన్డేలో వెస్టిండీస్ 5 వికెట్ల తేడాతో విజయం సాధించి సిరీస్‌ను సమం చేసింది. ట్రినిడాడ్‌లో సోమవారం జరిగిన రెండవ వన్డే మ్యాచ్ వర్షం కారణంగా కుదించబడింది. ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్ పాక్‌ను ఓడించి, మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 1-1తో సమం చేశారు. తొలి ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ 33.2 ఓవర్లలో 184/5 స్కోరు చేసింది. వర్షం అంతరాయంతో పాక్ ఇన్నింగ్స్ 37 ఓవర్లలో 171/7తో ముగిసిన తర్వాత, డక్‌వర్త్ లూయిస్ సెర్న్ పద్ధతి ప్రకారం ఆతిథ్య జట్టు 35 ఓవర్లలో 181 పరుగుల సవరించిన లక్ష్యాన్ని ఛేదించాల్సి వచ్చింది. కుడిచేతి వాటం ఫాస్ట్ బౌలర్ జేడెన్ సీల్స్ ఏడు ఓవర్లలో 3/23 వికెట్లు తీసుకున్నాడు. 18 ఓవర్ల తర్వాత 101-3తో ఉన్న వెస్టిండీస్ 24 ఓవర్లలో 111-5కి పడిపోయింది. రూథర్‌ఫోర్డ్ 33 బంతుల్లో మూడు సిక్సర్లు, నాలుగు ఫోర్లతో 45 పరుగులు చేశాడు. చేజ్, గ్రీవ్స్ (31 బంతుల్లో 26) ఆరో వికెట్‌కు 77 పరుగుల అజేయ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. కాగా వెస్టిండీస్ ముందుగా బౌలింగ్ ఎంచుకోగా హసన్ నవాజ్ పాకిస్తాన్ తరఫున కీలక పాత్ర పోషించాడు. వన్డే ఓపెనర్‌లో 63 పరుగులతో అజేయంగా నిలిచిన తర్వాత 30 బంతుల్లో 36 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. అంతకు ముందు హసన్ ఇన్నింగ్స్‌లో 3 సిక్సర్లు ఉన్నాయి. వాటిలో 2 వర్షం తర్వాత పాక్ ఇన్నింగ్స్ చివరి ఓవర్‌లో ఉన్నాయి. హుస్సేన్ 32 బంతుల్లో 31 పరుగులు చేశాడు. కానీ మిగిలిన పాక్ బ్యాటర్లు విఫలమయ్యారు. కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ 38 బంతుల్లో 16 పరుగులు చేసి గుడకేష్ మోటీ చేతిలో ఎల్‌బిడబ్ల్యూగా చిక్కుకున్నాడు. అంతకు ముందు జరిగిన తొలి వన్డేలో పాకిస్తాన్ ఐదు వికెట్ల తేడాతో వెస్టిండీస్‌ను ఓడించింది.





# వాణిజ్యం

### భారతీయ కరెన్సీల్లోనే

# అంతర్జాతీయ చెల్లింపులు!

## సర్క్యులర్ జారీచేసిన రిజర్వు బ్యాంకు

**ముంబయి, ఆగస్టు 11:** డాలర్‌ను బలహీనపరిస్తే ఉపేక్షించదిలేదంటూ ట్రంప్ హెచ్చరికలు చేస్తున్న వేళ ఆర్‌బిఐ కీలక నిర్ణయం ప్రకటించింది. అంతర్జాతీయ వాణిజ్య లావాదేవీల్లో భారతీయ కరెన్సీల్లోనే చెల్లింపులు ప్రోత్సహించేందుకు తమ ముందస్తు అనుమతి లేకుండానే భారత అధీకృత బ్యాంకులు విదేశా బ్యాంకుల్లో స్పెషల్‌రూపీ వ్రాస్టో ఖాతాలను ప్రారంభించవచ్చని ప్రకటించింది. ఇందుకు సంబంధించి సర్క్యులర్‌కూడా జారీచేసింది.




రూపాయి కరెన్సీలో వాణిజ్యలావాదేవీల సెటిల్మెంట్‌ను వేగవంతంచేసేందుకు ఆర్‌బిఐ ఈ ఆదేశాలు జారీచేసింది. ఈ అంశంపై గతంలో జారీచేసిన మార్గదర్శకాలకు తాజా ఆదేశాలు పొడిగింపు అని వెల్లడించింది. ఆర్‌బిఐ తాజా మార్గదర్శకాలప్రకారం ఇకపై ఎగుమతి దిగుమతులకు చెల్లింపులను రూపాయిల్లోచేయడం సులువవుతుంది. దేశాలమధ్య కరెన్సీ ఎక్ఛేంజి రేటు మార్కెట్ ఫరిస్థితులను అనుసరించి నిర్ణయిస్తారు. గతంలో బ్యాంకులు ఆర్‌బిఐనుంచి ముందుగా అనుమతులు తీసుకున్నాకే వాస్ట్రో ఖాతాలు ప్రారంభించాల్సి వచ్చేది. ట్రంప్ సుంకాల నేపథ్యంలో ఈవిధానాన్ని ఆర్బీఐ ఇపుడు సవరించింది. చైనా రష్యాలు ఇప్పటికే తమ దేశ కరెన్సీలతో వాణిజ్య లావాదేవీలుచేస్తున్నాయి. బ్రిక్స్ కూటమి దేశాలకోసం ఒక ఉమ్మడి కరెన్సీ ఏర్పాటుకు కూడా ప్రయత్నాలు చేస్తున్నారు. వీటిపైనే ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు. బ్రిక్స్ ప్రత్యేకకరెన్సీ తెస్తే ఆదేశాల దిగుమతులపై 100శాతం సుంకాలు విధిస్తామని ట్రంప ప్రకటించారు. రష్యాచమురు కొంటున్నదని భారత్‌పై ఏకంగా సుంకాలను 50శాతానికి పెంచినసంగతి తెలిసిందే.



# కనీస నిల్వలపై బ్యాంకులదే విచక్షణాధికారం

## ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా

**ముంబయి, ఆగస్టు 11:** బ్యాంకు ఖాతాల్లోని కనీస నిల్వల అంశంపై రిజర్వుబ్యాంక్ గవర్నర్‌సంజయ్ మల్హోత్రా స్పందించారు. కనీస నిల్వ ఎంత ఉండాలనేది పూర్తిగా బ్యాంకుల నిర్ణయమని చెప్పారు. ఆర్బీఐ నియంత్రణ ఏదీ ఉండదని అన్నారు. కనిసనిల్వ పరిమితిని ఐసిఐసిఐబ్యాంకు గరిష్టంగా 50 వేలకు పెంచిన సంగతి తెలిసిందే.

దీనిపై విమర్శలు వ్యక్తం అవుతున్నవేళ గుజరాత్‌లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఆర్బీఐ గవర్నర్ కనీస సగటు బ్యాలెన్స్ ఎంత ఉండాలి అనేది ఆర్‌బిఐ బ్యాంకులకే వదిలేసిందన్నారు.

కొన్ని బ్యాంకులు రూ.10వేలు నిర్ణయిస్తే మరికొన్ని రూ.2వేలు కొన్ని కనీస నిల్వ నిబంధనను ఎత్తివేసాయన్నారు. ఈ అంశం ఆర్బీఐ పరిధిలోనికి రాదని సంజయ్‌మల్హోత్రా తెలిపారు. పదుపు ఖాతాల్లో కనీస నిల్వ లేనిపక్షంలో విధిస్తున్న అపరాథరుసుమును ఇటీవల కొన్ని బ్యాంకులు తొలగించాయి. ఐసిఐసిఐబ్యాంక్ మాత్రం అందుకు భిన్నంగా ఖాతాదార్లకు షాకిచ్చింది. సేవింగ్స్ ఖాతాల్లో కనీస నిల్వమొత్తం భారీగాపెంచేసింది. 2025 ఆగస్టు 1 తర్వాత ఖాతా తెరిచినవారికే ఇది వర్తించనున్నది. మెట్రో అర్బన్ ప్రాంతాల్లో ఖాతాదారులు కనీసం రూ.50వేలు నిల్వ ఉంచాలి. గతంలో ఈ మొత్తం రూ.10వేలుగా ఉండేది.

ఇపుడు ఐదురెట్లుపెంచింది. సెమీ అర్బన్ ఖాతాదార్ల కనీస నిల్వమొత్తం రూ.5వేలనుంచి రూ.25వేలు, గ్రామీణ ఖాతాదారులకు రూ.2500 నుంచి రూ.10వేలవరకూ సవరించింది. కనీస నిల్వలేనిపక్షంలో ఛార్జీలు నిల్వకు ఎంత తక్కువ మొత్తం ఉంటుందో దానిపై ఆరుశాతం లేదా రూ.500 ఏది తక్కువయితే అది చెల్లించాలని ఐసిఐసిఐ బ్యాంకుప్రకటించింది.


## నోయిడాలో టెస్లా రెండో షోరూమ్!




**న్యూఢిల్లీ,ఆగస్టు 11:** అమెరికాకుచెందిన ఎలక్ట్రిక్‌కార్ల తయారీసంస్థ టెస్లా భారత్‌లోమరో షోరూం తెరిచింది. దేశరాజధాని ఢిల్లీలోని ఏరోసిటీ, వరల్డ్‌మార్క్2లో తన రెండోషోరూమ్ సోమవారం ప్రారంభించింది. 8200 చదరపు అడుగుల విస్తీర్ణంలో కొత్తషోరూమ్‌నుఅ ందుబాటులోకి తెచ్చారు. ఈ షోరూమ్‌కు సమీపంలోనే విమానాశ్రయం,రాయబార కార్యాలయాలు, కార్పొరేట్ ఆఫీసులు ఉండటంతో ఎక్కువమంది కస్టమర్లకు చేరువకావచ్చని కంపెనీ అంచనావేస్తోంది. కస్టమలర్లకు అనుకూలమైన ప్రదేశంలో ఉండటంవల్ల టేస్లాబేస్‌మెంట్ పార్కింగ్‌లో నాలుగు వి4 సూపర్‌ఛార్జర్లను ఏర్పాటుచేసింది. సాకేత్ నోయిడా ఆరిజన్ తదితర ప్రాంతాల్లో ఈసూరన ఛఱజర్ల ఏర్పాటుకు యోచిస్తోంది. ముంబయిలో తొలిషోరూమ్ షురూచేసిన టెస్లా మొదటిసూపర్ ఛార్జర్‌స్టేషన్‌కూడా ప్రారంభించింది. హైదరాబాద్;పూణె, చెన్నై, బెంగళూరు, అహ్మదాబాద్, జైపూర్ వంటి ఎనిమిది నగరాల్లోను ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను విస్తరిస్తుంది. వి4 సూపర్‌ఛార్జర్ అనేది డీసీ ఛార్జింగ్ సదుపాయంతో వస్తుంది. ఇక్కడ కారుకు ఛార్జింగ్‌చేయడానికి కిలోవాట్‌కు రూ.24 వసూలుచేస్తారు. 11 కిలోవాట్‌స్పీడ్ ఉన్న ఏసీ చార్జింగ్‌కు కిలోవాట్‌ధర రూ.11గా నిర్ణయించారు. ఈ వి4 సూపర్‌ఛార్జర్ కొత్తగా లాంచ్‌చేసిన టెస్లా మోడల్ వైకారుకు కేవలం 15నిమిషాలపాటుఛార్జిచేస్తే 267 కిలోమీటర్లు వెళ్లవచ్చు. రెండు వేరియంట్లు భారత్ మార్కెట్‌కు తెచ్చిన టెస్లా ప్రారంభ ధర 59.89 లక్షలు, లాంగ్‌రేంజ్ మోడల్‌ధర రూ.67.89 లక్షలుగా కంపెనీ వెల్లడించింది. ఒక్కసారి ఛార్జింగ్‌చేస్తే 500 నుంచి 600 కిలోమీటర్లవరకూ వెళ్లేవీలుంటుంది.

## చైనాచిప్స్ ఎగుమతుల్లో అమెరికాకు లాభాల వాటా!

### ఎన్విడియా, ఎఎండి కంపెనీలతో అమెరికా ఒప్పందం



**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** అమెరికానుంచి చైనాకు అత్యాధునిక కంప్యూటర్‌చిప్‌లను ఎగుమతిచేసే పరంగా మరో ముందడుగువేసింది. చైనా విక్రయాలపై తమకు వచ్చే లాభాల్లో ట్రంప్ సర్కారుకు వాటా చెల్లించేందుకు అమెరికన్ చిప్ కంపెనీలు ఎన్విడియా, ఎఎండిలు అంగీకరించాయి. దీనితో చిప్ ఎగుమతులు మళ్లీ ప్రారంభం అవుతునానయి. భనరదతా కారణాలుచూపిస్తూ చిప్ ఎగుమతులు అమెరికా నిలిపివేసింది. ప్రతిగా చైనా అరుదైన ఖణిజాల ఎగుమతులపై ఆంక్షలు విధించింది. ఈక్రమంలో లాభాల్లో వాటాతీసుకుని చిప్‌ల ఎగుమతికి అమెరికాప్రభుత్వం అంగీకరించింది. చైనాకు అత్యాధునిక చిప్‌లను ఎగుమతిచేయడంపై అమెరికా బైడెన్ హయాంలో ఆంక్షలు విధించింది. చైనా మార్కెట్‌కోసం ఎన్విడియా అత్యాధునికి హెచ్20 చిప్‌లు రూపొందించింది. ట్రంప్ వచ్చాక వాటిపైనా ఆంక్షలు విధించడంవల్ల ఎగుమతులు నిలిపివేసారు. దీనితోచైనాలో ఎన్విడియా విక్రయించే హెచ్20 ఎఐచిప్స్ ఎఎండి విక్రయించే ఎంఐ 308 చిప్స్‌పై వచ్చేలాభాల్లో 15శాతం వాటాను అమెరికాకు చెల్లించేందుకు అంగీకరించాయి. చైనాకు చిప్‌లు ఎగుమతిచేసేందుక లైసెన్స్‌పొందిన ఉత్పత్తులకు మాత్రమే లాభాల్లో వాటాచెల్లించేవిధంగా ఇరుకంపెనీలు ఒప్పందంచేసాయి. రెండు కంపెనీలు తమ సేల్‌రికార్డులుభద్రపరచడంతోపాటు వాటిని అమెరికా అధికారులకు ఇవ్వాల్సి ఉంటుంది. ఈ మొత్తం చిప్ రీసెర్చి టెక్నాలజీ సెక్యూరిటీకి వినియోగిస్తారు. అత్యాదునికచిప్‌లను చైనా మిలిటరీ అవసరాలకు వినియోగిస్తుందన్న భయం అమెరికాను వెంటాడుతోంది. అందుకే ఆంక్షలు విధించింది. మరోవైపు రెండుదేశాలమధ్య ట్యారిఫ్ వార్‌కు 90 రోజులు బ్రేక్ పడింది. అరుదైన ఖనిజాల ఎగుమతులపై చైనా ఆంక్షలు సడలించగాచిప్ ఎగుమతులకు ట్రంప్ సర్కారు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.

## భారీ లాభాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ



**ముంబయి, ఆగస్టు 11:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిసాయి. పిఎస్‌యు బ్యాంకులు, ఆటో, రియాల్టీ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు రాణించాయి. ముఖ్యంగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, రిలయన్స్, ఎస్‌బిఐ షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. సెన్సెక్స్ ఇంట్రాడేలో 750కిపైగా పాయింట్లు లాభపడగా నిఫ్టీ 200 పాయింట్ల లాభంతో మళ్లీ 25,550 ఎగువన ట్రేడింగ్ నిలిపివేసింది. సెన్సెక్స్ ఉదయం 79,885.36 పాయింట్లవద్ద స్వల్పలాభాల్లోప్రారంభం కాగా క్రమంగా భారీ లాభాల్లోకి మళ్లింది. ఇంట్రాడేలో 80,636.05 పాయింట్లవద్ద గరిష్టాన్ని తాకిన సూచీ చివరికి 746.29 పాయింట్ల లాభంతో 80,604.08వద్ద ముగిసింది. నిఫ్టీ 221.75 పాయింట్ల లాభంతో 24,585.05 వద్ద స్థిరపడింది. డాలరుతోరూపాయి మారకం విలువ 87.66గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో భెల్, భారతీయ ఎయిర్‌టెల్, మారుసుజుకి షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లు లాభాల్లోముగిసాయి. టాటా మోటార్స్, ఎటెర్నల్, ట్రెంట్ ఎస్‌బిఐ అల్ట్రాటెక్‌సిమెంట్‌షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్‌క్రూడ్ బ్యారెల్ 66 డాలర్లవద్ద ట్రేడ్ అవుతుండగా బంగారం ఔన్స్ 3362.26 డాలర్లవద్దకొనసాగింది.

# రూ.18వేల కోట్ల ఎఫ్‌పిఐల విత్‌డ్రా!

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** అమెరికా భారత్ వాణిజ్య ఉద్రిక్తతలు ఈక్విటీలపై ప్రభావంపడుతున్నాయి. కార్పొరేట్‌ఫలితాలుకూడా నిరాశకలిగిస్తున్నాయి. తొలిత్రైమాసికంలో కంపెనీలు పరిస్థితి అంతంతమాత్రంగానే ఉంది. ఫారెక్స్ మార్కెట్‌లోరూపాయి క్షీణించడం వంటి పరిణామాలు విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లను నిధుల విత్‌డ్రాకు పురిగొలుపుతోంది. ఫలితంగా ఎఫ్‌పిఐలు ఆగస్టునెలలో ఇప్పటివరకూ అంటే కేవలం ఆరుట్రేడింగ్ సెషన్లలో రూ.18వేలకోట్లమేరకు ఈక్విటీలు విక్రయించారు. 2025 సంవత్సరంలో ఇప్పటివరకూ తరలించుకుపోయిన నిధులు పరిమాణం రూ.1.13 లక్షలకోట్లకు చేరింది.

డిపాజిటరీలవద్ద ఉన్న సమాచారం ప్రకారం జులై నెలలో ఇన్వెస్టర్లు నికరంగా రూ.17,741 కోట్లు విత్‌డ్రాచేసారు. ఈనెల 8 తేదీనాటికే నికరంగా రూ.17,924 కోట్లువిత్‌డ్రాచేసారు. మార్చినుంచి జూన్‌నెలలమధ్యకాలంలో వారు రూ.38,673 కోట్లు ఇన్వెస్ట్‌చేసారు. ప్రస్తుతంఎ ఫ్‌పిఐల సెంటిమెంట్ చాలా బలహీనంగా ఉంది. వారు ఏమాత్రం రిస్క్‌భరించేస్థితిలో లేరని ఏంజెల్‌వన్ సీనియర్ ఫండమెంటల్ ఆర్థికవేత్త వకర్‌జావేద్‌ఖాన్ అన్నారు. భారతీయ ఉత్పత్తులపై అమెరికా 50శాతం సుంకాలు విధించడం సెంటిమెంట్‌పై ప్రభావం చూపిందనప్నారు. అమెరికా ట్రెజరీ రాబడులు మెరుగుపడటం విదేశీ ఇన్వెస్టర్లను ఆకర్షిస్తోందని ఖాన్ వెల్లడించారు. ఈపరిస్థితుల్లోనే భారత్‌పే పబ్లిక్ ఇష్యూను వాయిదావేసింది. 19న రెండు కంపెనీలు ఐపిఒలు జారీచేస్తున్నాయి. షిప్పింగ్, లాజిస్టిక్ సొల్యూషన్లు అందించే శ్రీజీ షిప్పింగ్ గ్లోబల్, సూపర్‌మార్కెట్ రిటైల్ ఈనెల 19న పబ్లిక్ ఇష్యూలు జారీచేయనున్నాయి. 21న రెండు ఇష్యూలు ముగుస్తాయి. ఇష్యూలో ధరల శ్రేణిని రెండుకంపెనీలు నిర్ణయించనున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps